ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 109 పేజీలు: 16 వెల: 6.50

గాజాలో మారణహోమం: 60 మంది పైగా మృతి

వక్ఫ్‌సవరణ చట్టంపై 3 అంశాలపైనే విచారణ!

5లో

# త్వరలో తెలుగు వర్సిటీ



మంగళవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం దృశ్యం

## హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీని ఎపికి తరలించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం

## స్టడీ సెంటర్ల ఏర్పాటుకు ఓపెన్ వర్సిటీకి అనుమతి

## న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

## రూ. 30వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ ఆమోదం

## రైతుకు గిట్టుబాటు ధరపై కేబినెట్ సబ్‌కమిటీ నిరంతర పర్యవేక్షణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి పర్చేదిశలో తీసుకునేనిర్ణయాన్ని అమలుచేసే దిశలో కార్యాచరణ ఉండాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించారు. సచివాలయంలో మొదటి బ్లాక్‌లో మంగళవారం జరిగినసమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చ జరిగింది. నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఎపిఐఐసికి ఉచితంగా 615 ఎకరాల భూ కేటాయింపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పారిశ్రామిక పార్కు ఏర్పాటుకోసం ఎపిఐఐసికి భూ కేటాయింపు చేసేప్రతిపాదనకు మంత్రివర్గం అమోదం తెలిపింది. సత్యసాయి జిల్లా తాడిమర్రిలో అదానీ పవర్‌కు 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రోపవర్ ప్రాజెక్టుకు, కడప జిల్లాలోని కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏర్పాటుకు భూ కేటాయింపునకు నిర్ణయం తీసుకున్నారు. ఎకరా 5 లక్షల రూపాయల చొప్పున భూ కేటాయింపునకు నిర్ణయించారు. 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామక నిర్ణయానికి ర్యాటిఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఎపికి తరలించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎపిలోని విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు స్టడీ సెంటర్ల ఏర్పాటుకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి అనుమతి ఇచ్చారు. అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపారు. ఎండీయూ వాహనాలను రద్దు చేసి రేషన్ దుకాణాల ద్వారా బియ్యం ఇతర సరుకులు ఇచ్చే ప్రతిపాదనకు కేబినెట్‌లో చర్చించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సిటీసైడ్ డెవలప్మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయించేలా జీఓఎం చేసిన సిఫార్సుకు కేబినెట్ అమోదం తెలిపింది. ఎపి లెదర్ >>2



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు పార్థసారథి, నాదెండ్ల మనోహర్

# విద్యాభివృద్ధికి పెద్దపీట

## రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీ, ఏలూరు వద్ద ఓపెన్ వర్సిటీ

## ప్రజా పంపిణీ వ్యవస్థలో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు మూసివేత

## కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు నాదెండ్ల, పార్థసారథి

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటవుతుందని రాష్ట్ర సమాచారశాఖా మంత్రి కొలుసుపార్థసారథి, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌లు తెలిపారు, ఎపి ప్రచార,ప్రసార మాధ్యమాల సమాచార సమావేశ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ చట్టం, 1985 లోని సెక్షన్ 3(2) ప్రకారం ఆంధ్రప్రదేశ్లోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికై నోటిఫికేషన్ జారీచేసేందుకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పిందని వివరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ చట్టం, 1985 (1985 చట్టంనం.27) లోని సెక్షన్ 3(2) ప్రకారం, ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడింది, తద్వారా ఈ విషయంలో గతంలో జారీ చేసిన ఆదేశాలను భర్తీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాని కార్యకలాపాలను ప్రారంభించడానికి వీలు కల్పిస్తుంది. ప్రధానంగా తెలుగు భాష మరియు సాహిత్యం మరియు ఇతర లక్ష్యాలను అభ్యసించడానికి విద్యార్థుల అవసరాలను తీర్చడానికి ఎపిలో ఉన్న 3 కేంద్రాలను నిర్వహించడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అనే పేరు, ఉప శీర్షికతో ఒక తెలుగు విశ్వవిద్యాలయం ఉండాలని రాష్ట్రం కోరుతోందన్నారు. తెలుగు భాషా సాహిత్యం మరియు సంస్కృతిలో ఉన్నత స్థాయి పరిశోధనా కేంద్రంగా పని చేస్తుంది. ఏలూరు సమీపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర >>2

# ఎపిఐసెట్‌లో 95.86% ఉత్తీర్ణత

## క్వాలిఫైయర్స్‌లో బాలికలదే హవా

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎపిఐసెట్2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఐసెట్ పరీక్ష 34,131 మంది విద్యార్థులు రాయగా 32,719 మంది క్వాలిఫై అయ్యారు. ఈ పరీక్షలో 95.86శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఐసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. విద్యార్థుల ఉజ్వల విద్య భవిష్యత్తుకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఐసెట్‌కు మొత్తంగా 37,572మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో 94 పరీక్ష కేంద్రాల్లో మే 7న ఐసెట్ నిర్వహించగా.. 34,131మంది పరీక్షకు హాజరయ్యారు. ఐసెట్‌లో 32,719మంది క్వాలిఫైఅయ్యారు. వీరిలో 15,176మంది అబ్బాయిలు, 17,543మంది అమ్మాయిలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ఫలితాలు సంబంధిత వెబ్‌సైట్.వాట్సప్ గవర్నెన్స్ నం. 9552300009లో అందుబాటులో ఉన్నాయి. మనోజ్ మేకా (విశాఖ) అత్యధిక మార్కులతో ఒకటో ర్యాంకు సాధించగా.. ఆ తర్వాత ర్యాంకుల్లో ద్వారకచర్ల సందీప్ రెడ్డి (వైఎస్‌ఆర్ కడప), ఎస్. కృష్ణసాయి (ఎన్‌టీఆర్ జిల్లా), వల్లూరి సాయిరాం సాత్విక్ (హైదరాబాద్), రేవూరి మాధుర్య (గుంటూరు), షేక్ బషీరున్నీషా (అనకాపల్లి), వి. అజయ్ కుమార్ (తిరుపతి), భీశెట్టి హరి వెంకటప్రసాద్ (తూర్పు గోదావరి), ఎస్. గణేశ్‌రెడ్డి (విశాఖ), మహేంద్ర సాయి చామా (తిరుపతి) సాధించారు.



మంగళవారం హోస్పేట్‌లో హక్కుదారులకు భూమి పట్టాలు వితరణ చేస్తున్న రాహుల్‌గాంధీ, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, డిసిఎం డి.కె.శివకుమార్‌లు

# 6వ గ్యారెంటీగా భూపట్టాల పంపిణీ

## హోస్పేట సమర్పణ సంకల్ప సమావేశంలో రాహుల్‌గాంధీ

**బళ్లారి, మే20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినసందర్భంగా విజయనగర జిల్లా హోస్పేటలో సమర్పణ సంకల్ప సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఐసిసి అధినేత రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిసిఎం డి.కె.శివకుమార్‌లుహాజరయ్యారు. బళ్లారి, విజయనగర, కొప్పళ, దావణగెరె జిల్లాల నుంచి లక్షలాది సంఖ్యలో ప్రజలు హాజరుకావడం విశేషం. ఈ సమావేశంలో మాట్లాడిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రాష్ట్రంలో పంచగ్యారంటీ యోజనలను సమర్థవంతంగా ఆచరణలోకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6వ గ్యారంటీ యోజనగా భూ హక్కును కల్పించే భూమిగ్యారంటీని జారీలోకి తెచ్చిందన్నారు. సుమారు లక్షమందికి భూహక్కుదారులకు ఈ సమావేశంలో వారి పేరిట పట్టాలుగా చేసి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే >>2

# అన్యమత ఉద్యోగులకు విఆర్‌ఎస్

## రూ.5లక్షలు అదనంగా చెల్లించేందుకు ఆమోదం

## ఆ 29మందిని సాగనంపేందుకు టిటిడి నిర్ణయం

## రూ. 10కోట్లతో అనంతవరం వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి



మంగళవారం అన్నమయ్యభవనంలో ధర్మకర్తలమండలి సమావేశం దృశ్యం

**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుమల,తిరుపతిలోని పలు కీలకవిభాగాల్లో పనిచేస్తున్న హిందూయేతర (అన్యమతస్తుల)ఉద్యోగులను స్వచ్ఛంద పదవీవిరమణ చేయించాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ప్రాథమికంగా గుర్తించిన ఉద్యోగులు గాక ప్రధానంగా పద్ధతి మార్చుకోని అన్యమతం ఆచరిస్తున్న 29మంది ఉద్యోగులను స్వచ్ఛంద పదవీవిరమణ చేయాలని, దీనికి అంగీకరించే వారికి అదనంగా 5లక్షలరూపాయలు చెల్లించడానికి నిర్ణయించారు. ఇందుకు అంగీకరించని వారిని అలా విఆర్‌ఎస్ ఇవ్వకుంటే రానున్న బోర్డు సమావేశంలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేందుకు అడుగేయనున్నారు.అంతేగాక ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునుండి అందే ఆదేశాల మేరకు తగిన నిర్ణయం ఉంటుందనేది టిటిడి అధికారుల వెల్లడించారు. మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, దేవాదాయశాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.తిరుమల,తిరుపతిలోనేగాక ఇతర ప్రాంతాల్లోని టిటిడికి చెందిన పలు విభాగాల్లో సుమారు 300మందివరకు అన్యమతస్తులు సేవలందిస్తున్నారనేది సమాచారం. గతంలో విజిలెన్స్ విభాగం అందించిన నివేదికలు. అయితే ఇందులో ప్రధానంగా 29మందిని గుర్తించిన టిటిడి అధికారులు ఆ దిశగా వారిని సాగనంపేందుకు తుదినిర్ణయం తీసుకున్నారు.ఆయా ఉద్యోగులను ఏకంగా ఇళ్లకే పంపించాలని బోర్డు సంచలన నిర్ణయం తీసుకుని ఆమోదించింది. ఇక భక్తుల సేవలో తిరుమలలో వ్యాపారాలు చేసుకుంటున్న హోటళ్లు,ఫాస్ట్‌పుడ్ కేంద్రాల నిర్వాహకులు ఆహారపదార్థాలు నాణ్యత లేకుండా తయారుచేస్తూ వడ్డిస్తున్నారనే భక్తులఫిర్యాదులపైకూడా టిటిడి బోర్డు స్పందించింది. లక్షమంది వరకు రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తులు చాలావరకు కొండపై హోటళ్లు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాల్లో తయారుచేసి వడ్డించే ఆహారపదార్థాలు స్వీకరిస్తున్నారు. ఏదో ఒకరోజు ఇలా వచ్చాంకదా అని యాత్రికులు కూడా ధరలతో సంబంధం లేకుండా ఇష్టమొచ్చిన, నచ్చిన ఆహారపదార్థాలు భోంచేస్తున్నారు. యాత్రికులు ఒకపూట భోంచేసి వెళ్లిన వాళ్లు మళ్లీ ఏడాదికో, రెండేళ్లకో తిరుమలకు వస్తారు. ఇక్కడ యాత్రికులకు రుచికరంగా, నాణ్యతతో ఆహార పదార్థాలు, తినుబండారాలు తయారుచేయాలనేది టిటిడిఅదనపు ఇఒ వెంకయ్యచౌదరి తీసుకున్న కీలక నిర్ణయం. ఆ దిశగా ఉత్తరభారతదేశ ఆహారపదార్థాలైన చైనీస్‌వంటకాలను కూడా నిషేధించారు. కొండపై హోటళ్లలో నూడిల్స్, గోబీ, చైనీస్ వంటకాలు లేకుండా ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు తిరుమలలో హోటళ్లు నాణ్యతగా ఉన్న ఆహారపదార్థాలు వడ్డించేలా, రుచిగా శుచిగా ఉండేలా చూడాలని సూచించారు. హోటళ్ళలో వండిన అల్పాహారం ఇడ్లీ,దోస,పూరీలు, పులిహోర, లెమన్‌రైస్, వడలు, సాంబారు తదితర >>2

# రోహింగ్యాల వలసలతో నిరుద్యోగం

## అంతర్గత భద్రతకు ప్రమాదం: డి.సిఎం పవన్



**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:**సరిహద్దుల్లో సైనికులు ఎంత భద్రంగా దేశాన్ని రక్షిస్తున్నారో, దేశం లోపల అంతర్గత భద్రతలో పోలీసుశాఖ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండటం కీలకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. దీనిపైనే రాష్ట్ర పోలీసులను, పరిపాలన సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తూ లేఖ రాశానన్నారు.దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదుల సున్నితమైన లక్ష్యం అని గతంలో జరిగిన కిరాతక దాడుల్లో తేలింది. కోయంబత్తూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడులు తల్చుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని చెప్పారు. సరిహద్దుల్లో భద్రతా సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉంటారో, రాష్ట్ర పోలీసులుకూడా అంతర్గత భద్రతపై అంతే సీరియస్‌గా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మంగళవారం ఉపముఖ్యమంత్రి పవన్ విజయవాడ విమానాశ్రయంలో జాతీయమీడియాతో మాట్లాడారు.



# త్వరలో విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ రైలు

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాణికులకు ఇండియన్ రైల్వే.. గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలో విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రతిపాదనలను సిద్ధం చేసింది. షెడ్యూల్‌తోపాటు ప్రయాణ సమయం తొమ్మిది గంటలుగా రైల్వే శాఖ నిర్ణయించింది. దీంతో ప్రయాణికులకు దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.. ఈ వందే భారత్ రైలు బెంగళూరు వెళ్లేవారితో పాటు తిరుపతి వెళ్లే ప్రజలకూ ఉపయోగపడనుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ ఉండనున్నాయి. విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (20711) మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు రాకపోకలు సాగించనుంది. ఈ రైలు విజయవాడలో ఉదయం 5.15 గంటలకు బయలుదేరి తెనాలి 5.39, ఒంగోలు 6.28, నెల్లూరు >>2

# రాష్ట్రంలో విలువల్లేని పాలన

## యధేచ్ఛగా సాగుతున్న కేసులు, అరెస్టుల పర్వం

## ప్రజా ప్రతినిధుల సమావేశంలో మాజీ సిఎం జగన్



**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిది:** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని మనం రాక్షస యుగంలో ఉన్నామని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు.చంద్రబాబు పాలనలో రాజకీయాల నైతికంగా పతనం అయ్యాయని స్పష్టం చేశారు. చంద్రబాబు పరిపాలనలో యథేచ్ఛగా కేసులు, అరెస్టుల పర్వం కొనసాగుతోందన్నారు. వాటికి భయపడాల్సిన అవసరం లేదని.. అలాంటి వారే ఇప్పుడు రాజకీయాలు చేయగలరని, రాజకీయాల్లో మనుగడ కొనసాగించగలరని ఆయన తెలిపారు. కోనసీమ జిల్లా రామచంద్రాపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి)కి చెందిన వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులతో వైయస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీ అందరితో ఈరోజు సమావేశంకావడం ఎంతో సంతోషకరం. ఎలాంటి పరిస్థితుల మధ్య మనం ప్రయాణం చేస్తున్నామో నాకంటే మీకే బాగా తెలుసు. మనం రాక్షసయుగంలోఉన్నాం. కలియుగంలో అంటే చంద్రబాబు యుగంలో రాజకీయాలు చేయాలంటే.. కేసులు వేసినా భయపడొద్దు. జైళ్లకు పంపినా, చంద్రబాబు నిన్ను ఎదుర్కొంటాం అని గట్టిగా అంటేనే, అలా ఉండగలిగినప్పుడే రాజకీయాల్లో ఉండగలం. రాజకీయాలు చేయగలం. అదే ఈ కలియుగంలో మనం నేర్చుకుంటున్న పాఠం. ఆ విధంగా ఈరోజు రాజకీయాలు తయారయ్యాయి. నాడు ఏనాడూ గతి తప్పలేదున్నారు.చంద్రబాబు ఈరోజు చేస్తున్న రాజకీయంలో కనీసం ఒక శాతం కూడా మనం చేయలేదు. ఏ ఒక్కరినీ ఇబ్బందిపెట్టే ప్రయత్నంచేయలేదు. నాడు స్థానిక ఎన్నికల్లో >>2



మంగళవారం షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులతో మంత్రి లోకేష్

# స్కూలు పరీక్షలా! అసెంబ్లీలో ప్రశ్నలా?

## ఏది కష్టం?: ప్రశ్నించిన విద్యార్థులు

## ఆసక్తికరమైన జవాబిచ్చిన మంత్రి లోకేష్

## చంద్రబాబు స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి

## ఉన్నత స్థానం చేరాలంటే కష్టపడి పనిచేయాలి

**విజయవాడ,మే20, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థులెప్పుడు చురుకుగా,చలాకీగా ఆలోచించాలని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో పదోతరగతి ఉత్తమ విద్యార్థులకు సత్కార కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సరదా ప్రశ్నలకు మంత్రి లోకేష్ ఉత్సాహంగా సమాధానాలిచ్చారు. మీకు స్కూలులోపరీక్షలు కష్టంగా ఉండేవా, అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలు కష్టమా అని చీరాలకు చెందిన సంతోష్ ప్రశ్నించగా, >>2

21-5pg2exHMNWJQE.qxd:21-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1



## తిరువూరు మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,మే20,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరువూరు మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అరగంటలో భద్రతా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. డిసిపి స్థాయి అధికారితో కౌన్సి లర్లకు భద్రత కల్పించాలని సూచించింది. తిరువూరు మున్సిపల్ ఎన్నికపై వైసిపి హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. వైసిపి కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని పేర్కొంది. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు అరగంటలో డిసిపి స్థాయి అధికారితో వైసిపి కౌన్సిలర్లకు భద్రత కల్పించడమే కాదు, తక్షణమే ప్రశాంత ఎన్నికలకు చర్యలు చేపట్టాలని ఆదేశించింది.



సరస్వతీ పుష్కరాల సందర్భంగా తెలంగాణాలోని కాళేశ్వరంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

# త్వరలో తెలుగు వర్సిటీ

>> ఫుట్ వేర్ పాలసీ 4.0కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదించిన 11 సంస్థలకు సంబంధించిన పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం లభించింది. 30 వేల కోట్ల వరకూ పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్‌లో రైతుల సమస్యలపై సుదీర్ఘ చర్చజరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడిందని మంత్రివర్గం అభిప్రాయపడింది. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు అధికారిక నివేదికను అనుసరించి వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఇందులో ప్రధానంగా పొగాకు ధర పతనం కావడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర వచ్చేలా చూసి, రైతుల్లో అధికారులు నమ్మకం నింపాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురాకుండా చూడాలని స్పష్టం చేశారు. పొగాకును నాణ్యత ఆధారంగా క్వింటాల్‌కు రూ.12,500కు కంపెనీలు కొనుగోలు చేయాలి. రైతుల ఇళ్లల్లోనూ, పొలాల్లోనూ ఎక్కడా పొగాకు నిల్వలు కొనుగోళ్లు జరగకుండా మిగిలిపోకూడదని.. తక్షణం కంపెనీలు కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేసి అవసరమైతే గోడౌన్లలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. కొనుగోళ్లు ఏస్థాయిలో జరుపుతున్నారు, ఎంతమేర ధర చెల్లిస్తున్నారు... అనే నివేదిక సోమవారం కల్లా ఇవ్వాలని ఆదేశించారు. అత్యధిక ధరలు ఆశ చూపించి రైతులు పొగాకు సాగు చేసేలా చేస్తున్న కంపెనీలు, తీరా పంట చేతికి వచ్చేసరికి అమాంతం ధరలు తగ్గించడం సరికాదన్నారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యను అధిగమించాలంటే బైబ్యాక్ పాలసీ ఉత్తమమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అలాగే క్రాప్ రీషెడ్యూల్ చేయాలని, దీనికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. కోకో పంట గిట్టుబాటు ధరపైనా మంత్రిమండలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. కోకో గింజలను కిలోకు రూ.500 ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని మాండలీజ్ సంస్థకు సూచించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షణ చేయనుంది. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇటీవల 6వ ఎస్ఐపిబి సమావేశంలో 19 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటికి సంబంధించి రూ. 33 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**లిక్కరు స్కామ్ ఎవ్వరు మాట్లాడ వద్దు**

మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులను సీఎం హెచ్చరించారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని.... వాళ్ల పని వాళ్లని చూసుకోనివ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సిఎం స్పష్టం చేశారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సిఎం ఆదేశించారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుంది అనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. విశాఖ డిప్యూటీ మేయర్‌తో పాటు పలు చోట్ల చైర్మన్, ఉప చైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంత్రి వర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. వికలాంగులు, వృద్ధులకు ఇళ్ళ వద్దనే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. వాహనాల ద్వారా రేషన్ సరఫరా వల్ల స్మగ్లింగ్‌కు అవకాశం ఇస్తూ పథకం దుర్వినియోగం జరుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దుకాణంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు.

# వందేభారత్ రైలు

>> 7.43, తిరుపతి 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు 14.15 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో అదే రోజు (20712) బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభమై కృష్ణరాజపురం 14.58, కాట్పాడి 17.23, చిత్తూరు 17.49, తిరుపతి 18.55, నెల్లూరు 20.18, ఒంగోలు 21.29, తెనాలి 22.42, విజయవాడ రాత్రి 23.45 గంటలకు చేరుకోనుంది.

# విలువల్లేని పాలన

>> అన్నీ మనం గెల్చాం. కేవలం రెండు మున్సిపాలిటీల్లో మనం ఓడిపోయాం. తాడిపత్రి మున్సిపాలిటీలో మనకు 16 మంది కౌన్సిలర్లు ఉంటే, టిడిపికి 18 మంది ఉన్నారు. ఇద్దరిని లాగుదామని, మన ఎమ్మెల్యే అంటే, నేను వద్దన్నాను. ఎమ్మెల్యేను హౌజ్ అరెస్టు చేయించి, ఛైర్మన్ ఎన్నిక నిర్వహించాను. అదీ మనం చేసిన విలువలతో కూడిన రాజకీయం. జగనన్నకు చెబుతాం అని కార్యక్రమం పేరుతో ఒక నెంబర్ ఇచ్చాను. దానికి ఎవరు ఫోన్ చేసినా, వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాం. అలాగే స్పందన అనే కార్యక్రమం వారం వారం నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాం. కలెక్టర్లు, మండల స్థాయిలో కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా, నేరుగా సిఎంఒ ఫాలోఅప్ చేసేది. అప్పుడు ఎక్కువ సమస్యలు టిడిపి వారివే పరిష్కారమయ్యాయి. పట్టపగలు ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. ఆరోజు కులం, మతం, రాజకీయం చూడకుండా మనం పాలించాం. అదే ఈరోజు పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. ఈరోజు తిరువూరు చూసినా, ఎక్కడైనా అదే రాజకీయం. తిరువూరులో 20 మంది కౌన్సిలర్లలో 17 మంది వైయస్సార్సీకి చెందిన వారు. టిడిపి నుంచి ముగ్గురే ఉన్నా, బలవంతంగా లాగే ప్రయత్నం చేస్తున్నారు. 5గురిని లాగారు. అయినా ఆ ఎన్నికలో మనమే గెలవాలి. ఎందుకంటే మన బలం 12. టిడిపికి కేవలం 8 మంది మాత్రమే ఉన్నారు. టిడిపికి బలం లేకపోయినా, పదవి కోసం దారుణంగా వ్యవహరిస్తున్నారు. అదికూడా జరగకుండా పోలీసుల సహాయంతో ఎన్నిక జరగకుండా చూస్తున్నారు. మన నాయకులను హౌజ్ అరెస్టు చేశారు. టిడిపి వారందరినీ రోడ్ల మీదకు వదిలారు. ఈరోజు కోర్టులో హౌజ్ మోషన్ మూవ్ చేశాం. పోలీసు బందోబస్తు కోరాం. ఎన్నికల జరగకుండా చూస్తున్నారు. నరసారావుపేటలో మొత్తం 17 గెల్చాం. కానీ వారిలో కొందరిని లాక్కున్నారు. దీంతో మనకు 13 మంది సభ్యులుఉండగా, టిడిపికి కేవలం ముగ్గురే ఉన్నారు. ఒకరు చనిపోయరు. కోరం లేకపోయినా గెల్చామని ప్రకటించుకున్నారు. కారంపూడిలో మొత్తం 14 వైయస్సార్సీ గెలిస్తే, ఆరుగురిని లాగారు. అయినా అక్కడ మన బలం 8 కాగా, టిడిపికి ఆరుగురు మాత్రమే ఉన్నారు. అయినా అక్కడా కోరం లేకపోయినా గెల్చినట్లు ప్రకటించారు. చివరకు కుప్పంలోనూ అదే పరిస్థితి. కుప్పం మున్సిపాలిటీ, రామకుప్పంలోనూ అదే పరిస్థితి. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరిలో వైయస్సార్సీ 9 గెలిస్తే, టిడిపి 1 మాత్రమే గెల్చింది. అయినా చైర్మన్ ఎన్నికలో అక్రమాలు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎందుకీ రాజకీయాలు? సిఎం స్థాయిలోనే అక్రమాలు చేస్తే ఎలా? ఒక పార్టీ మీద గెల్చినప్పుడు, వారిని లాక్కోవడం ఏమిటి? సిఎంగా ఉన్న వ్యక్తే ప్రజాస్వామ్యాన్ని కాపాడకపోవడం, పోలీసులను పెట్టి భయపెట్టడం ఏమిటి? మన పార్టీ నుంచి ముగ్గురిని లాక్కున్నారు. అయినా మనకు ఇంకా ఆరుగురు ఉన్నారు. మనదే మెజారిటీ. ఎన్నిక పెడితే మనమే గెలుస్తాం. అయినా దౌర్జన్యం చేసి, కోరం లేదని చెప్పి, ఎన్నిక గెల్చే ప్రయత్నం చేస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం, యలమంచిలి. అక్కడ వైయస్సార్సీ 14. టిడిపి 4గెల్చింది. ఒకరిని లాక్కున్నారు. మిగతావారు గట్టిగా నిలబడ డంతో, ఏంచేయలేక వదిలేశారు. మామూలుగా ప్రభుత్వ వ్యతిరేకత అనేది ఏడాది తర్వాత కొంత వస్తుంది. కానీ, చంద్రబాబు ప్రభుత్వానికి ఏడాదిలోనే ప్రజా వ్యతిరేకత చాలా తీవ్ర స్థాయిలో ఉంది. ప్రజలు ఆయన్ను తీవ్రంగా ద్వేషిస్తున్నారు. కారణం, ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చాడు. జగన్ ఇచ్చినవన్నీ ఇవ్వడమే కాకుండా, ఇంకా మూడు ఎక్కువ ఇస్తానన్నాడు. కానీ, ఏదీ నిలబెట్టుకోలేదు. ఇప్పటికీ సంవత్సరం అయిపోయింది. అందుకే ఆయన ప్రభుత్వంపై అంత వ్యతిరేకత వచ్చిందని జగన్ అన్నారు. ఎవరు మాట్లాడినా, గొంతు విప్పినా, వారి గొంతు నొక్కుతున్నారు. మ్యానుఫ్యాక్చర్ విట్నెస్ సృష్టిస్తున్నారు. అంటే నేరంతో ఒక మనిషికి సంబంధం ఉండదు. వారు ఏం చేస్తున్నారంటే.. వారికి సంబంధించిన ఒక వ్యక్తిని ఏర్పాటు చేస్తున్నారు. ఆయన్ను అప్రూవర్ అంటున్నారు. ఆయనతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిస్తున్నారు. ఒక మ్యానుఫ్యాక్చర్ ఎవిడెన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఆ మనిషితో, ఈ మనిషి పేరు చెప్పిస్తున్నారు. ఈ మనిషిని అరెస్టు చేస్తున్నారు. చరిత్రలో గతంలో ఏనాడూ ఇలాంటివి జరగలేదు. ఒక తప్పుడు సంప్రదాయానికి ఈ పెద్దమనిషి చంద్రబాబునాయుడు ఈరోజు బీజం వేస్తున్నారు. ప్రతి నియోజక వర్గంలో పాత కేసులు తిరగ తోడుతున్నారు. మన ఎమ్మెల్యే అభ్యర్థిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. చురుగ్గా పని చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులను ఇరికిస్తున్నారు. ఎవ్వరినీ వదిలి పెట్టకుండా తప్పుడు కేసులు పెడుతున్నారు. కచ్చితంగా ప్రజలు ఇందుకు తగిన గుణపాఠం చెబుతారన్నారు అన్నారు.

# స్కూలు పరీక్షలా! అసెంబ్లీలో ప్రశ్నలా?

>> పరీక్షలు రాయడం, అసెంబ్లీలో సమాధానాలు చెప్పడం రెండూ కష్టమైనవే. అయితే అసెంబ్లీ ప్రశ్నలను ఎదుర్కోవడం పూర్తిగా భిన్నమైనది. ప్రతిపక్షం సభలో లేకపోయినప్పటికీ అధికారపక్షం సభ్యులు ప్రతిపక్షం కంటే కష్టమైన ప్రశ్నలు అడుగుతున్నారని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిరోజూ తనకు మూడు ప్రశ్నలు వచ్చాయని, వాటికి సమాధానం చెప్పేందుకు ఎంతో ప్రిపేర్ కావాల్సి ఉంటుందని తెలిపారు. స్కూల్ డేస్‌లో నేను లాస్ట్ బెంచి అని, తమది అల్లరి బ్యాచ్ అని సరదాగా సమాధానమిచ్చారు. మీకు ఇష్టమైన కొటేషన్ ఏమిటని ఒక విద్యార్థి ప్రశ్నించగా చంద్రబాబుగారి "డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు ఎచీవ్" అనే కోట్ తమకు ఇష్టమైనదని చెప్పారు. రాజకీయాల్లో ఎవరి నుంచి స్ఫూర్తి పొందారని మరో విద్యార్థి అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ..."ఓటమి తర్వాత 2005లో చంద్రబాబుగారితో హైదరాబాద్‌లో ఓ ఫంక్షన్‌కి వెళ్లాను... బాబుగారిని చూడగానే ఆయన గౌరవార్థం అక్కడ ఉన్న 5వేలమంది లేచినిలబడ్డారు. రాజకీయాల్లో మంచిచేస్తే ప్రజల్లో గౌరవం ఎల్లప్పుడూ ఉంటుందని తెలుసుకున్నా. ఆనాడే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నా"నని చెప్పారు. మీరు అదృష్టాన్ని నమ్ముతారా, హార్డ్ వర్క్‌ను నమ్ముతారా అన్న ఓ విద్యార్థి ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ... జీవితంలో ఉన్నతస్థానాలకు చేరాలంటే కష్టపడి పనిచేయడం ఒక్కటే మార్గం, కష్టానికి ప్రత్యామ్నాయం లేదు, ఈ విషయంలో నేను చంద్రబాబునాయుడు, నరేంద్రమోడీ ద్వారా ప్రేరణ పొందాను. 226రోజుల యువగళం పాదయాత్రలో ఎంతో నేర్చుకున్నానని చెప్పారు. ప్యాసివ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్ కు! ఈ సందర్భంగా ప్రభుత్వ స్కూళ్లలో నెలకొన్న సమస్యలపై విద్యార్థుల నుంచి మంత్రి లోకేష్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. శ్రీకాకుళానికి చెందిన రౌతు హారిక మాట్లాడుతూ... వందరోజుల యాక్షన్ ప్లాన్ తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని తెలిపింది. కేవలం విద్యాభ్యాసం మాత్రమే కాకుండా లైబ్రరీకి, ప్రాక్టికల్ లెర్నింగ్ కు సమయం కేటాయించాలని కోరింది. దీనికి లోకేష్ సమాధానమిస్తూ... దీనిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించాం, ప్యాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్‌కు తేవాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.

పల్నాడు జిల్లా ఒప్పిచర్లకు చెందిన పావని మాట్లాడతూ... తమ గ్రామంలో రోడ్డు సరిగా లేదని, టీచర్లు, విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని చెప్పగా, వెంటనే రోడ్డు వేయించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. తమ స్కూలులో లైబ్రరీ, ల్యాబ్, ప్లేగ్రౌండ్ సౌకర్యం కల్పించాలని ఆమె కోరింది. సాత్విక అనే విద్యార్థినిమాట్లాడుతూ... తాము మంచి మార్కులు సాధించడానికి డిజిటల్ క్లాస్‌రూమ్స్ బాగా ఉపయోగపడ్డాయని తెలిపింది. ఒకేషనల్ విద్యార్థులకు ల్యాబ్‌ఫెసిలిటీస్ పెంచాలనికోరింది. అనంతపురం జిల్లా అమరాపురానికి చెందిన అక్షిత మాట్లాడుతూ... కెజిబివి స్కూళ్లలో అమలుచేస్తున్న పంచతంత్ర విధానం బాగుందని తెలిపింది. సౌకర్యాలు మెరుగుపర్చి గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తిచేసింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తోపాటు అందించే వెజిటబుల్ బిర్యానీతో పాటు రాగిజావ సరిగా ఉండటం లేదని పలువురు విద్యార్థులు మంత్రి దృష్టికి తెచ్చారు.

## నేటినుండి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వద్ద పిసిసి ఛీఫ్ షర్మిల ఆమరణ దీక్ష

**విజయవాడ, మే 20, ప్రభాతవార్త :** విశాఖ ఉక్కుఫ్యాక్టరీ వద్ద ఎపిసిసి ప్రెసిడెంట్ షర్మిలమ్మ నేడు చేపడుతున్న ఆమరణ దీక్షకు మద్దతు పలకాలని ఎపిసిసి పత్రికాముఖంగా పౌరసమాజం, వివిధ రంగాల ప్రజలను కోరింది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో ఇప్పటికే తొలగించిన 2వేల మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పర్మినెంట్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన 8నెలల జీతాలు చెల్లించాలని తాము పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రికి తీసుకొచ్చినా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో తాము ఈ దీక్ష చేపడుతున్నట్లు ఎపిసిసి ఉపాధ్యక్షుడు కొలనుకొండ శివాజి తెలిపారు.

## టిడిపి మహానాడుకు 19 కమిటీల ఏర్పాటు

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** మహానాడు నిర్వహణకు తెలుగుదేశం పార్టీ 19 కమిటీలను నియమించింది. పార్టీలోని ముఖ్య నేతలతో కమిటీని ఏర్పాటు చేసింది. పల్లా శ్రీనివాస్, బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ నారా లోకేశ్ నేతృత్వంలో సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు. యనమల ఆధ్వర్యంలో తీర్మానాలు, అచ్చెన్న నేతృత్వంలో వసతి ఏర్పాటు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సభ నిర్వహణ, బీసీ జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో భోజనాల కమిటీలను ఏర్పాటుచేశారు. ఒక్కో కమిటీలో 10నుంచి 20మందినేతలకు చోటు కల్పించారు. కడప వేదికగా ఈనెల 27,28, 29 తేదీల్లోమహానాడు నిర్వహించనున్నారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులకు సిఎం ఘన నివాళి

**విజయవాడ,మే20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర కేసరి, దివంగత సిఎం టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళి అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు సిఎం చంద్రబాబు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. నిరుపేద కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగావెలుగొంది ఆంధ్రకేసరిగా కీర్తిప్రతిష్ఠలు పొందిన ఆ మహనీయుడు మనందరికీ స్ఫూర్తి ప్రదాత. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొని బ్రిటీష్ తుపాకీకి గుండెను చూపిన ఆయన సాహసం ఎన్నటికీ మరువలేం. టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం ఆదర్శవంతం. ఆయనకుమరొక్కమారు ఘననివాళి ఘటిస్తున్నాను అని సిఎం చంద్రబాబు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 21-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
నవమి రా. 3.20
శతభిషం సా. 6.53
వర్జ్యం రా. 9.36-10.17
దు.ఉ.11.39-మ.12.31
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కొత్తపనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో మీమాటకు విలువ పెరుగుతుంది.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కుటుంబంలో వివాదాలు ఏర్పడిన పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం:** ముఖ్యమైన పనులలో జాప్యం పెరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. ఋణ బాధలు తప్పవు. అనారోగ్య సూచనలు.

**సింహం:** చిరకాల మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కన్య :**ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు. వాహనయోగం.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సన్నిహితులు నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మకరం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు.

**కుంభం:** ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుంది. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. దైవదర్శనాలు.

**మీనం :**కొత్త మిత్రుల పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన వస్తులాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో సిసిఐ వార్షికోత్సవాలలో పాల్గొన్న కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# విద్యాభివృద్ధికి పెద్దపీట

>> ఉన్నత విద్యా శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పిందని వివరించారు. ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం ద్వారా, ప్రభుత్వం ఉన్నత విద్య. జీవితాంతం నేర్చుకునే అవకాశాలను మరింత సమ్మిళితమైన మరియు జ్ఞానవంతమైన సమాజాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుంది. ఈ చొరవతో నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి రావడమే కాకుండా విభిన్న వర్గాల అవసరాలను తీరుస్తుంది మరియు రాష్ట్రంలోని రాష్ట్ర లేదా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో సులభంగా ప్రవేశం లేని విద్యార్థులను శక్తివంతం చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 70 అధ్యయన కేంద్రాలను నిర్వహించడానికి, తద్వారా ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థుల విస్తృత విద్యా ప్రయోజనాలకు సేవ చేయడానికి, ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటుచేస్తున్నది. హైకోర్టులో వివిధ కేటగిరీ లలో 245 పోస్టుల కల్పనకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ప్రస్తుతం అమల్లో ఉన్న మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని నిలిపివేస్తూన్నామని మంత్రి నాదెండ్ల సమావేశంలో వివరించారు. గతంలో మాదిరిగానే చౌక ధర దుకాణాల ద్వారా నేరుగా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని పునరుద్ధరించేందుకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రేషన్ కార్డుదారులు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ప్రకారం 25 మంది నిత్యావసర సరుకులు అందకపోవడం, 26 మంది ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు చేశారు. ఈ నిర్ణయం వలన ప్రభుత్వానికి రూ.353.81 కోట్లు ఆదా అవుతాయి. దీపం 2 పథకం క్రింద మొదటి ఫేజ్ లో దాదాపు 99,700 మంది లబ్దిపొందాయ ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం జరిగింది. దీపం2 ఫేజ్ టూ అమల్లో భాగంగా ఇప్పటికే దాదాపు 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ కోసమై బుక్ చేసుకోవడం జరిగింది. ఫేజ్3 లో ముందుగానే గ్యాస్ రాయితీ సొమ్మును లబ్ధిదారులు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ పాల్గొన్నారు.

# అన్యమత ఉద్యోగులకు వీఆర్ఎస్

>> వాటికి కనీసం మూతలు ఉండటం లేదనేది కూడా ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో మంగళవారం బోర్డు సమావేశంలో పెద్ద హోటళ్ళు, జనతాక్యాంటీన్లుకు టెండర్లు పిలిచి నాణ్యమైన, సరసమైన ధరలకే ఆహారం విక్రయించాలనే బ్రాండెడ్ హోటళ్లకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఇక తిరుమలలో విశ్రాంత భవనాల పేర్ల మార్పులో ఇద్దరు దాతలు మాత్రం స్పందించలేదని, దీంతో ఈ విశ్రాంతి గృహాల పేర్లను టిటిడి మార్పుచేయాలని కూడా చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్‌నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామాలయంలో భక్తులకు అన్నదానం సేవలను మరింత పెంచాలని నిర్ణయించారు. గుంటూరు జిల్లా తుళ్లూరుమండలం అనంతవరంలోని టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధిచేయాలని నిర్ణయించారు. ఇందుకోసం 10కోట్ల రూపాయలు కేటాయింపుకు ఆమోదించారు. తమిళనాడులో శ్రీవారి నామావళిని రీమిక్స్‌చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్స్ట్‌లెవల్ చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలకు గాను అదనంగా 71కోట్ల రూపాయలు అందించేందుకు ఆమోదం తెలిపారు. స్విమ్స్‌లో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియమాకం కోసం అనుమతి. ఈ బోర్డు సమావేశంలో బోర్డు సభ్యులు జి.భానుప్రకాష్‌రెడ్డి, సుచిత్ర ఎల్లా, ప్రశాంతిరెడ్డి, జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎన్.నర్సిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపి మద్యం కేసులో నిందితుల రిమాండ్ పొడిగింపు

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మద్యం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. జూన్ 3 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విధించిన రిమాండ్ గడువు ఇవాళ్టితో ముగియడంతో నిందితులను సీఐడీ అధికారులు కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసులో కీలక నిందితుల రాజ్ కెసిరెడ్డి, గోవిందప్ప బాలాజీ, చాణక్య, దిలీప్, సజ్జల శ్రీధర్‌రెడ్డి ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్ విజయవాడలోని జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ రోజు వారు బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు, వారి రిమాండ్‌ను పొడిగించింది.

## వల్లభనేని వంశీ పిటిషన్‌పై విచారణ వచ్చే వారానికి వాయిదా

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌కు నిరాశ ఎదురైంది. అక్రమ మైనింగ్ కేసులో తనపై పీటీ వారెంట్ దాఖల చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిగింది. అయితే దిగువ కోర్టు పిటీ వారెంట్ అనుమతించినా వచ్చే గురువారం వారెంట్‌కు అమలు చేయబోమని కోర్టుకి తెలిపింది రాష్ట్ర ప్రభుత్వం ఇక, వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ జరగగా వంశీ మోహన్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వచ్చేగురువారానికి వాయిదా వేసింది ఏపీ హైకోర్టు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని రెండు రోజులు కస్టడీ కోరుతూ హనుమాన్ జంక్షన్ పోలీసులు నూజివీడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## 22 నుంచి సిఎం మూడు రోజుల ఢిల్లీ పర్యటన

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి :** ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 22వ తేదీ ఢిల్లీ వెళుతున్నారు. 23న పలువురు కేంద్ర మంత్రులను సిఎం కలవనున్నారు. అదే విధంగా రాష్ట్రానికి పెట్టుబడులకు సంబంధించి పలువురు పారిశ్రామిక వేత్తలతో కూడా సిఎం భేటీ అవ్వనున్నారు. 24వ తేదీ ఉదయం 9.30 గంటలకు భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సిఎం పాల్గొంటారు. అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణమై అమరావతి చేరుకుంటారు.

# భూపట్టాల పంపిణి

>>తాండాలుగా ఉన్న గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని తెలిపిన ఆయన, ఎన్నికల సమయంలో ఐదు గ్యారంటీ యోజనల హామీ ఇచ్చి ప్రజలకు ఆచరణలోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పుడు భూహక్కును కల్పిస్తూ వారి పేరిట పట్టాలు చేసి 6వ గ్యారంటీని జారీలోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది సొంతంగా నివసిస్తున్న భూమితోపాటు సాగు చేస్తున్న భూమికి ఎటువంటి యాజమాన్య హక్కులు లేవు. దీనిని గమనించి తాను అటువంటి వారికి హక్కు పత్రాలు ఇవ్వాల్సిందిగా సూచించినట్లు, ఆ మేరకు నేడు 1 లక్ష మందికి పైగా లబ్ధిదారులకు భూ యాజమాన్య హక్కు పత్రాలు ఇస్తూ 2 వేల తాండాలు, హట్టి ప్రాంతాలను రెవెన్యూ గ్రామాలుగా అధికారికంగా ప్రకటించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో దేశంలో కర్ణాటకలో ఎవరూ కూడా భూహక్కు లేని వారు ఉండకూడని రాష్ట్రంగా కర్ణాటక ఉంటుందని, ప్రతిఒక్కరికీ వారు అనుభవిస్తున్న భూ యాజమాన్యహక్కు దక్కాలని చెప్పారు. రాష్ట్రంలో ఇంకా 500 రెవెన్యూ గ్రామాలను ప్రకటించాల్సి ఉన్నదని తెలిపిన ఆయన, 50 వేల మందికి భూహక్కు పత్రాలను ఇవ్వాల్సి ఉన్నదన్నారు. వచ్చే ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని తాను ప్రభుత్వానికి చెప్పినట్లు రాహుల్‌గాంధీ తెలిపారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ భూమి హక్కుల పత్రాలు లేకుండా ఉండకూడదన్నదే మా ఉద్దేశ్యం మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ ఆశయం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం భూ గ్యారంటీని 6వ గ్యారంటీగా జారీలోకి తెచ్చింద.

ఈ గ్యారంటీ జనపర, నిరుపేదలపరంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు తాము ఐదు గ్యారంటీలను ప్రకటించినప్పుడు ప్రధాని మోదీతోపాటు బీజేపీ నాయకులు ఈ గ్యారంటీలను జారీలోకి తీసుకురావడం కుదరదని ఎద్దేవా చేశారని, అయితే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఐదు గ్యారంటీలను విజయవంతంగా జారీ చేశామన్నారు. లక్షలాది కుటుంబాల మహిళలఖాతాలకు గృహలక్ష్మిద్వారా డబ్బు జమ చేస్తూ మాట నిలబెట్టుకున్నా మన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జనపర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, అందుకు ఉదాహరణ 5 గ్యారంటీ యోజనలు జారీ చేస్తుండడమేనని ప్రజల హర్షధ్వానాల మధ్య చెప్పారు. బిజెపి వారు పదేపదే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుండడం హాబీగా పెట్టుకున్నారని, ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి మాట్లాడాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, డీసీఎం డి.కె.శివకుమార్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# బందరు చరిత్ర తిరగరాసేలా మసులా బీచ్ ఫెస్టివల్

## ఏర్పాట్లపై చర్చించిన మంత్రులు కందుల దుర్గేష్, కొల్లురవీంద్ర


మసుల బీచ్ ఫెస్టివల్‌పై సమీక్షిస్తున్న మంత్రులు దుర్గేష్,రవీంద్ర

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** బందరు చరిత్ర తిరగరాసేలా మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించాలని మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ నిర్ణయించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ 2వ బ్లాక్ లోని మంత్రి కందుల దుర్గేష్ పేషీలో ఈ మేరకు ఇరువురు మంత్రులు భేటీ అయ్యారు. జూన్ 68 తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి మసూల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై చర్చించారు. మంగినపూడి బీచ్ అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా లక్షలాది సంఖ్యలో తరలివచ్చే సందర్శకులకు తెలిసేలా రాష్ట్ర పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పించాలని సూచించారు. అంతేగాక రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఇసుక తిన్నెలపై ఉత్సవాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఉత్సవాల్లో ఏర్పాటు చేసే స్వాగత తోరణాలు మొదలుకొని సాంస్కృతిక, కళా వైభవాన్ని స్ఫురించేలా, పర్యాటక ప్రాంతాల గొప్పతనం తెలిసేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. మసుల బీచ్ ఫెస్టివల్ కు తరలివచ్చే లక్షలాది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవాల రేఖా చిత్రపటాన్ని పరిశీలించిన మంత్రి దుర్గేష్ ఉత్సవాల్లో ఏర్పాటు చేసే బందోబస్తు, ప్రదర్శనశాలలు, ఫుడ్ కోర్టులు, పార్కింగ్, క్రీడల నిర్వహణ, పారిశుద్ధం, జనసమూహ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై తనదైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా మసుల ఫెస్టివల్ కు సంబంధించిన ప్రోమో వీడియోలను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ ఉత్సవాల్లో భాగంగా పర్యాటకుల వినోదం కోసం జాతీయ క్రీడలైన బీచ్ కబడ్డీ, కయాకింగ్ జల క్రీడలు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, నీటిలో గ్లైడింగ్, స్కూబా డైవింగ్, స్పీడ్ బోట్లు తదితర సాహస క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ సినీ కళకారులు, సంగీత దర్శకులతో సంగీత విభావరి నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి కందుల దుర్గేష్ సూచించనట్లుగా పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ఆలయాల అభివృద్ధికి సమగ్ర బృహత్ ప్రణాళిక

### -తిరుమల ఆలయ భద్రతకు యాంటీడ్రోన్‌టెక్నాలజీ - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మాన్ని విస్తృతంగా వ్యాప్తిచేసేందుకు, ప్రజల్లో ముఖ్యంగా యువతలో ఆధ్యాత్మిక భక్తిభావం పెంపొందించేలా రాష్ట్రంలోని పలు టిటిడి ఆలయాల అభివృద్ధికి సమగ్ర బృహత్ ప్రణాళిక తయారుచేస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు వెల్లడించారు. ఇందుకు నిపుణులైన ఆర్కిటెక్‌లనుండి సాంకేతిక,ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన ధర్మకర్తలమండలి సమావేశంలో చర్చించి ఆమోదించిన వివరాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి మీడియాకు వెల్లడించారు. టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, రాష్ట్రరాజధాని అమరావతిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుపతి జిల్లాలోని నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగలాపురం వేదనారాయణస్వామి ఆలయం, కడపజిల్లా ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాల అభివృద్ధికోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారుచేసేందుకు ప్రతిపాదనలు ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించనున్నారు. తిరుమల క్షేత్రంలో మరోప్రసిద్ధ ఆలయం బాల ఆంజనేయస్వామి, పాపవినాశనం పుణ్యతీర్థాల సందర్శనకు వస్తున్న భక్తుల సంఖ్య పెరగడంతో ఇక్కడ ఆధ్యాత్మిక,పర్యావరణ,మౌళిక సదుపాయాలు మరింత పెంచనున్నారు. ఇటీవల భారత్,పాక్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల నడుమ ప్రపంచ ప్రసిద్ధ హిందూ ఆలయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి మరింత భద్రత పెంచాలని నిర్ణయించారు.

## అంజనాద్రిలో 22న హనుమజ్జయంతి ఉత్సవాలు

### - ఆకాశగంగలోని బాలాంజనేయునికి ప్రత్యేక అభిషేకం



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమల ఆకాశగంగ ప్రాంతంలో మరో దివ్యపుణ్యక్షేత్రం బాలాంజనేయస్వామికి ఈనెల 22న హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. బాల ఆంజనేయస్వామి పుట్టుక ఆకాశగంగ ప్రాంతంలోనే అని చారిత్రక ఆధారాలతో ,పురాణాల్లో పేర్కొనబడింది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా బాల ఆంజనేయస్వామి జన్మస్థలం గుర్తించి ఐదు సంవత్సరాలుగా ఇక్కడే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది. 22వతేదీ గురువారం రోజు పలు రకాల విశేష ఉత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు జరిపించనున్నారు. అంజనాద్రిలోని ఆకాశగంగ ఆలయం, జపాలి తీర్థంలోని హనుమాన్ జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆకాశగంగలోని అంజనాద్రి ఆలయం, జపాలి ఆంజనేయాస్వామి ఆలయాలకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. వేదపండితులు ఆంజనేయసహస్రనామార్చన, మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహించనున్నారు. రేపు ఉదయం 11గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తిరుమల నుండి 7వమైలుకు ఉచిత రవాణా సౌకర్యం,తిరిగి తిరుమల చేరడానికి కూడా కల్పిస్తోంది. ఆరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంజనాద్రిని టిటిడి సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తోంది.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని తెలంగాణ ఎంఎల్‌సి దయానందగుప్త, సినీనటి,మిస్‌వరల్డ్ మానసవారణాసి, ఏపి జైళ్ళశాఖ డిజి అంనీకుమార్ దంపతులు మంగళావారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దేవుడ్ని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్వీగోశాలకు 10 జంబో ఎయిర్‌కూలర్లు



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని టిటిడి ఎస్వీగోశాలలో గోవుల సంరక్షణకు అవసరమైన జంబో ఎయిర్ కూలర్లను అందించారు. మంగళవారం ఉదయం టిటిడి బోర్డుసభ్యుడు రంగశ్రీ ,జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్,హేమకుమార్, మనోజ్‌తో కలసి ఈ ఎయిర్‌కూలర్లను అందించారు. అక్కడే ఉన్న అగరబత్తీల తయారీ కేంద్రాన్ని గోశాలను పరిశీలించారు. గోవులకు చల్లదనం కోసం వీటిని అందించడం జరిగిందన్నారు.

## వైఖానస ఆగమ సలహా కమిటీ నియామకం

**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆలయంలో నిత్యకైంకర్యాలు,సేవలు నిర్వహించేందుకు వీలుగా నూతన వైఖానస ఆగమ సలహాకమిటీని మంగళవారం టిటిడి బోర్డు నియమించింది. ఐదుగురు సభ్యులతో కూడిన కొత్త వైఖానస సలహా కమిటీలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు ఏఎస్ కృష్ణ శేషాచలందీక్షితులు, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం వైఖానసం ఆగమవిభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పరాశరం భవనారాయణాచార్యులు, చెన్నైకి చెందిన పికె వరదన్‌భట్టాచార్యార్, గోవిందరాజస్వామి ఆలయంలోని సంభావన అర్చకుడు ఏ.అనంతశయనదీక్షితులు, మాజీ అర్చకుడు ఏ.ఖద్రీనరసింహాచార్యులు నూతన ఆగమ సలహాకమిటీలో సభ్యులు.

## క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలి

### శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు కర్రసాము క్రీడాకారులకు అభినందన

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడల్లో ఏపీని అగ్రగామిగా నిలబెట్టి రాష్ట్ర దేశ కీర్తి ప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో సిలంబమ్ క్రీడాకారులు శాప్ ఛైర్మన్ ను సోమవరాం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిలంబమ్ క్రీడాకారులు మాట్లాడుతూ ఏలూరు జిల్లా కలిదిండిలో ఏప్రిల్ 30వ తేదీన జరిగిన స్టేట్ లెవల్ సిలంబమ్ ఛాంపియన్‌షిప్ -2025 పోటీల్లో వారు సాధించిన విజయాలు పతకాల గురించి శాప్ ఛైర్మన్ కు వివరించారు. ఎస్వీఆర్కే ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో 73 గోల్డ్ మెడల్స్ 16 సిల్వర్ మెడల్స్ 5 బ్రాంజ్ మెడల్‌స సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా వారిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తమకు కావాల్సిన క్రీడాసదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర దేశ గౌరవాన్ని పెంచాలని ప్రోత్సహించారు.

## ప్రజల జీవితాల్ని మెరుగుపరచాలనే మీ తపన స్ఫూర్తిదాయకం..

### సిఎం చంద్రబాబును ప్రశంసించిన బిల్‌గేట్స్


బిల్ గేట్స్, చంద్రబాబు

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక సాంకేతికత, నూతన ఆవిష్కరణలతో పాలనను బలోపేతం చేయడం, మరింత సులభతరంగా సేవల్ని అందించి ప్రజా జీవితాల్ని మెరుగుపరచాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు తపన, కృషి స్ఫూర్తిదాయకమని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, బిల్-మెలిందా గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ కొనియాడారు. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటికీలక రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి గేట్స్ ఫౌండేషన్ - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌కే కాక భారత్‌తో పాటు అల్ప, మధ్యాదాయ దేశాలకూ ఎంతో ఉపయోగపడనుందని తెలిపారు. కీలక రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తక్కువ ఖర్చుతో పరిష్కార మార్గాలు కనుగొనడం ప్రజలకు సులభతరంగా ఆయా సేవల్ని అందించే అంశాలపై ఈ ఏడాది మార్చిలో దిల్లీ వేదికగా చంద్రబాబు బిల్‌గేట్స్ చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇరువురి సమక్షంలో పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ నేపథ్యంలో సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని చంద్రబాబును అభినందిస్తూ ఇటీవల గేట్స్ లేఖ రాశారు. నేను భవిష్యత్తులో ఏపీలో పర్యటించే నాటికి ఈ ఒప్పందంలోని లక్ష్యాన్ని సాధించడం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాకారం కానున్నాయి. మెడ్‌టెక్ మ్యాను ఫ్యాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి మీరు చూపుతున్న శ్రద్ధతో పేదలకు అత్యంత నాణ్యత కలిగిన పరికరాలు తక్కువ ధరకు అందుబాటులోకి వస్తాయి అని లేఖలో బిల్ గేట్స్ పేర్కొన్నారు.

హెల్త్ రికార్డుల డిజిట లైజేషన్ ఏఐ అసిస్టెడ్ క్లినికల్ డెసిషన్ మేకింగ్ ద్వారా ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయాలనే మీ ప్రణాళికలు ఆసక్తికరంగా అనిపించాయి. గర్భిణులు, చిన్నపిల్లల ఆరోగ్య రక్షణకు మల్టి పుల్ మైక్రోన్యూట్రియంట్ సప్లిమెంట్లు తదితరాలు ఎలా ఉపయోగపడతాయో చర్చించినందుకు ఆనందంగా ఉంది.

## రాష్ట్రం మీదుగా తిరిగే భువనేశ్వర్- యశ్వంతపూర్ ప్రత్యేక రైళ్లు జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మే 20,ప్రభాతవార్త** రాష్ట్రం మీదుగా భువనేశ్వర్-యశ్వంత్‌పూర్-భువనేశ్వర్ మధ్య తిరుగుతున్న వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. భువనేశ్వర్ నుంచి యశ్వంత్‌పూర్‌కు ప్రతి శనివారం బయలుదేరే నెంబర్ 02811ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24నుంచి జూన్ 28వరకు, యశ్వంత్‌పూర్ నుంచి భువనేశ్వర్‌కు ప్రతి సోమవారం బయలుదేరే నెంబర్ 02812ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26నుంచి జూన్ 30వరకు పొడిగించామన్నారు. ఈ రైళ్ల మార్గమద్యలో ఖుర్ధారోడ్,బర్హంపూర్,పలస, శ్రీకాకుళం,విజయనగరం,కొత్తవలన, దువ్వాడ,సామర్లకోట,రాజమండ్రి,విజయవాడ,గంటూరు,నరసరావు పేట,మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల,డోన్,ధర్మవరం, సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి), హిందూపురం స్టేషన్లలో నిలుస్తాయి.

## మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడకూడదు

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్


కీరవాణిని సత్కరిస్తున్న పవన్ కల్యాణ్

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని డి.సీఎం,పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అన్నారు.ప్రతి ఒక్కరినీ తట్టిలేపే సలసల మరిగే నీలోని రక్తమే. అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు సంగీత దర్శకుడు కీరవాణి అంటూ ప్రశంసించారు. పవన్ కళ్యాణ్‌మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని ప్రతి ఒక్కరినీ తట్టిలేపే సలసల మరిగే నీలోని రక్తమే.., అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు సంగీత దర్శకుడుకీరవాణి. "హరిహర వీరమల్లు" చిత్రంలో ఈ గీతం వినిపిస్తుంది.ఈ చిత్రానికి సంగీతాన్ని అందించిన కీరవాణిని పవన్ కల్యాణ్ స్వయంగా అభినందించి,సత్కరించారు.ఈ సందర్భంగా పవన్ ఉద్వేగంగా మాట్లాడుతూ నేటి పరిస్థితులలో మనందరిలో వీరత్వం చేవజారిపోకూడదని పాటలో చర్నాకోలతో చెప్పినట్లు అనిపించింది. ఈ పాటను 21వ తేదీన అందరికీ విన్పించబోతున్నామన్నారు. హరిహర వీరమల్లు చిత్రానికి కీరవాణి అందించిన నేపథ్య సంగీతం ఆ చిత్ర కథలోని భావోద్వేగాలను శిఖర స్థాయికి తీసుకువెళ్తాయి. ఈ సినిమా కోసం ఎంత తపన చెంది స్వరాలు అందించారో స్వయంగా చూశాను. "వీరమల్లుకి ప్రాణం పోశారు అంటే అతిశయోక్తి కాదు."మొదటిసారి మీతో చేస్తున్నాను అంటే... అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకు తగ్గట్టు ఉండాలి కద్దా అనడం కీరవాణి లో అంకిత భావాన్ని తెలియచేస్తోంది. ఈ రోజు ఉదయం ఆస్కార్ గ్రహీత కీరవాణి గారిని కలిసి సాగించిన సంభాషణ ఎంతో సంతోషాన్ని కలిగించింది. సంగీత దర్శకులు చక్రవర్తి గారి దగ్గర శిష్యరికం నుంచి సరస్వతి పుత్రులైన వేటూరి సుందర రామమూర్తి సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి వరకూ తనకున్న అనుబంధాన్ని, సంగీత సాహిత్యాల గురించి చెబుతుంటే సమయం తెలియలేదు. కీరవాణి దగ్గర ఉన్న వయొలిన్లు చూసి వాటి గురించి మాట్లాడుకొంటున్నప్పుడు నేను వయొలిన్ నేర్చుకోవడం, జంట స్వరాల వరకూ నేర్చుకొని వదిలేయడం గుర్తు చేసుకున్నాను. చిదంబరనాథన్ గారు ఇచ్చిన వయొలిన్ ను ఎంత భద్రంగా దాచుకున్నారో చూపించారు కీరవాణి గారు. తెలుగు కథలను ప్రేమించే కీరవాణి గారు తనకు అమితంగా నచ్చిన 32 కథలను ఒక సంకలనంలా చేసుకొన్నారు. వాటిని నాకు బహూకరించడం ఎంతో ఆనందాన్నిచ్చింది. అందులో కీరవాణి రాసిన రెండు కథలు కూడా ఉన్నాయి. ఆయన సరిగమలతో బాణీలు కూర్చే కూర్పరి మాత్రమే కాదు... చక్కటి తెలుగు పదాలతో గీతాలు అల్లగల నేర్పరి కూడా. తన పదాలతో గీత రచయితలకు మార్గం వేస్తారు.

## గ్రామాల్లో అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు సహకరించాలి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


గిరిజన కాలనీలో ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సుధీర్‌రెడ్డి

**తొట్టంబేడు,మే 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చెందిందని గ్రామాల అభివృద్ధికి ప్రతి పారిశ్రామిక వెత్త సహకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ గిరిజన కాలనీలో గ్రీన్‌ప్యానెల్ సిఎస్ఆర్ ఫండ్స్‌లో ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసారు. దీనిని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏర్పాట్లను కన్నలి ప్రతాప్‌రెడ్డి పర్యవేక్షించారు. సభలో ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి,ఏర్పేడు,తొట్టంబేడు మండలాల్లో భారీ పరిశ్రమలు ఏర్పడ్డాయన్నారు. తొట్టంబేడు మండలం చెన్నై-విశాఖ కారిడార్‌లో ఉండటంతో పరిశ్రమలు వెలుస్తున్నాయన్నారు. పరిశ్రామిక వెత్తలు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సహాకరించాలన్నారు.అలాగే ఆయా పరిశ్రమల పరిసరాల్లో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పరిశ్రమలు వస్తునాయంటే గ్రామాల్లోని ప్రజలు తమ పిల్లలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తా యనే ఆశతో ఉంటా రన్నారు. కాబట్టి పారిశ్రామిక వెత్తలు సాధ్యమైనంత వరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చి దిద్దుటకు 2014-2019 అప్పటి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రణాళిక రూపొందించి భారీ పరిశ్రమలను సాధించారన్నారు. ఏర్పేడు మండలంలోని విమానాశ్రయం సమీపంలోనూ,తొట్టంబేడు మండలంలోని కన్నలి,లింగమనాడుపల్లి పరిసరాల్లో భారీ పరిశ్రమలు వెలిసాయన్నారు. పరిశ్రమలకు అవసరమైన నీరు,విద్యుత్ సరఫరాతోపాటు పారిశ్రామి వెత్తలకు చేయూత ఇవ్వటంలో డిక్సన్,టిసిఎల్,గ్రీన్ ప్యానల్, విద్యాపరంగా ఏర్పేడులో కేంద్ర విద్యాసంస్థలు ఐఐటి,ఐసర్‌లను సాధించి నియోజకవర్గ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసారన్నారు. గ్రీన్ ప్యానెల్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి పారిశ్రామిక వేత్త గ్రామాల అభివృద్ధికి సహాకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.1994లో ఇక్కడ మొట్టమొదటి భారీ పరిశ్రమను గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద 'లాంకో పరిశ్రమ'తో శ్రీకారం చుట్టారన్నారు.

## నాజిల్ మొరాయించడంతోనే రాకెట్ ఫెయిలైందా?

### రాకెట్ విఫలమవడానికి కారణాలను అన్వేషిస్తున్న ఇస్రో

**శ్రీహరికోట (తడ), మే 20 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి ఈ నెల 18న ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ విఫలమవడానికి కారణాలను అన్వేషిస్తూనే ఉన్నారు. ప్రత్యేకించి మూడవ దశలో నాజిల్ పనితీరుపై కొందరిలో అనుమానాలున్నాయి. రెండు దశలు సక్రమంగా జరిగిన తర్వాత మూడవ దశలో తలెత్తిన సాంకేతిక అవరోధం వల్ల రాకెట్ ఫెయిలైందని ఇస్రో గుర్తించింది. అయితే ఈ మూడవ దశలోని నాజిల్ పనితీరు మీద కొన్ని సందేహాలున్నాయి. రెండవ దశ నుంచి మూడవ దశకు ఘన ఇంధన మోటారు అంటుకునే సమయంలో కొంత ఆలస్యమైనా రాకెట్ వడివడిగా దూసుకెళ్లలేదు. ఘన ఇంధన కర్మాగారం (స్ప్రాబ్) శ్రీహరికోటలోనే నిర్మించి ఉన్నారు. ఇప్పటికి ఎన్నో ఘన ఇందన మోటార్లను తయారు చేసి విజయవంతంగా పిఎస్ఎల్‌వి రాకెట్లను ప్రయోగించి ఉన్నారు. ఘన ఇంధన దశ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉండటమే కాకుండా శ్రీహరికోటలోని స్ప్రాబ్‌లో పనిచేసే వారు ఎక్కువగానే ఉంటారు. అత్యంత క్లిష్టమైన ఈ దశలో ఇంధనం సమకూర్చడానికి శాస్త్రవేత్తలు అలవాటుగా మార్చుకున్నారు. షార్‌లోని ఘన ఇంధన కర్మాగారం వలన ఆ మోటార్లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. ఇటువంటి అత్యంత కీలకమైన స్ప్రాబ్‌లో ప్రస్తుతం పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్‌లోని ఘన ఇంధన దశను కూడా ఏర్పాటు చేశారు. ఈ దశ సక్రమంగా పనిచేయకపోవడమే రాకెల్ ఫెయిలవడానికి ఒక కారణం కాగా, ఆ దశలోని నాజిల్ సరిగ్గా అంటుకోకపోవడం ఇందుకు ప్రధాన కారణంగా విశ్లేషిస్తున్నారు. అయితే ఇస్రో శాస్త్రవేత్తలు దీన్ని ఇప్పటికీ ధ్రువీకరించలేదు.

## తిరువూరులో నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక వాయిదా

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** తిరువూరులో పట్టణంలో నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో ఉద్రిక్తతతో కూడిన వాతావరణం నెలకొంది.ఈ క్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక మరో సారి వాయిదా పడింది. టీడీపీ నాయకులను, కార్యకర్తల మధ్య నగర పంచాయతీ ఎన్ని వ్యవహారంలో వివాదం చోటు చేసుకుంది. వైకాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ .ఎంఎల్‌సీ అరుణ్‌కుమార్‌లు తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నికను అడ్డుకునేందుకు అనుచరగణంతో విజయవాడ నుంచి తిరువూరు వచ్చారంటూ టీడీపీ కార్యకర్తలు ఆరోపిస్తూ వారిని అడ్డుకునే ప్రయత్నం చేసారు. వారిని వైకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రెండు పక్షాల నాయకులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం, తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. రేపూడి వద్ద దేవినేని అవినాష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మైలవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే పోలీస్‌స్టేషన్‌కు తరలించే క్రమంలో అవినాష్‌పై టీడీపీ కార్యకర్తలు దాడికి యత్నించారనే అభియోగం.ఈ క్రమంలో పోలీసులు దేవినేని అవినాష్, మొండితోక అరుణ్‌కుమార్‌లను పోలీసుస్టేషన్ తీసుకుని వెళ్ళారు.తరువాత వారిని విజయవాడకు పంపించేసారు.ఈ క్రమలోతిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడం అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో కే.మాధురి ప్రకటించారు.

## పిడుగుపాటుకు ఆవులు మృతి



**శ్రీరంగరాజపురం, మే 20 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలం కొత్తపల్లి పంచాయతీ 49 కొత్తపల్లిమిట్ట గ్రామ పరిసరాల్లో మంగళవారం పిడుగు పడటంతో రెండు ఆవులు మృతి చెందాయి. కృష్ణమూర్తి అనే రైతుకు చెందిన ఆవులపై పిడుగు పడటంతో రెండు ఆవులు ఒకేసారి మృతి చెందాయి. శ్రీరంగరాజపురం మండలంలో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. పొలంకు సమీపంలోని చింతచెట్టుకు ఆవును కట్టి రైతు కృష్ణమూర్తి ప్రక్కనే వున్న షెడ్డులోకి వెళ్ళాడు. కొంత సేపటికి పెద్ద శబ్దంతో ఆ స్థలంలో పిడుగు పడటంతో రెండు ఆవులు ఒకేసారి మృత్యువాత పడ్డాయి. కృష్ణమూర్తి సైతం అక్కడిక్కడే సృహ తప్పి పడిపోయాడు. కొద్దిసేపు అనంతరం పరిసరాల్లో వున్న ప్రజల అరుపులతో మెలకువలోకి వచ్చిన కృష్ణమూర్తి తన పాడి ఆవులు మృతి చెందడం చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఆవులతో పాలు పోసి జీవనాధారం చేస్తున్న తమకు అన్యాయం జరిగిందని రైతు భార్య తులసీ ఆవేదన వ్యక్తం చేసింది. కృష్ణమూర్తిని చికిత్స నిమిత్తం ఆరిమాకులపల్లి పిహెచ్‌సికి తీసుకెళ్ళి చికిత్స అందించారు.

21-5Pg6exHMNWJQE.qxdo/p:21-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1



# తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధులలోకి తీసుకోవాలి

## - సమ్మెకు దిగిన ఉక్కు కాంట్రాక్టు కార్మికులు

**గాజువాక,మే 20,ప్రభాతవార్త:** ఉక్కులో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధులలోకి తీసుకోవాలని,ఉక్కు ప్రైవేటీకరణ ను ఆపాలంటూ విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం 6 గంటల షిఫ్టు కార్మికులు హాజరు కాలేదు. తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ హెచ్ఓడి డిపార్ట్మెంట్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో అఖిల పక్ష కార్మిక సంఘాల పిలుపుమేరకు జరిగిన సమ్మెలో సమ్మెతో చావో రేవో తేల్చు కోవాలని తెగబడిన కార్మిక సంఘాల నేతలను అదుపు చేసేందుకు పోలీసులు భారీగా మోహరించారు. ఉక్కు లోకి అడ్డదారిలో హాజరవుతున్న కార్మికులను అడ్డు కుంటున్నారన్న సాకుతో నలుగురు కాంట్రాక్టర్ కార్మిక సంఘాల నేతలను స్టీల్ ప్లాంట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జోరు వానలో సైతం కార్మికులు లెక్క చేయకుండా సమ్మెలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ ముఖద్వారం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 1559వ రోజుకు చేరాయి. సమ్మె కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గాజువాక సౌత్ సబ్ డివిజన్ పోలీసులు భారీగా మోహరించారు. స్టీల్ ప్లాంట్ బి.సి గేటు, మెయిన్ గేటుల వద్ద భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా అ ఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ యాజమాన్య నిరంకుశ వైఖరి పై మండి పడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం, షాకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా దుయ్యపట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీ కరణ నుంచి కాపాడుకోవడం కార్మికుల జీవన్మరణ సమస్యగా మారిం దన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ దేశానికి ఆదాయాన్నిస్తూ లాభాలు అందిస్తుందని అందుకే ఈ ప్లాంట్ ను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని కేంద్రం చూస్తుందని మండిపడ్డారు. దేశంలోని అన్నికార్మికసంఘాల ఐక్యతతో ఉద్యమాన్నిఉధృతం చేస్తామని, పాలకుల నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మిక పోరాటం సాగుతుందన్నారు. జీవనోపాధిని మింగేస్తూ ఆర్థిక ఇబ్బందులను సృష్టించి కార్మికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే చర్యలకు ప్రభుత్వ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయన్నారు.



మినీనాడు సభలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన నెట్టెం రఘురామ్‌ను ఘనంగా సన్మానిస్తున్న ఎంపి కేశినేని చిన్ని, ఎంఎల్ఏ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

# జగ్గయ్యపేట-నందిగామ ఇండస్ట్రియల్ క్లస్టర్ కాబోతోంది -మినీ మహానాడులో నేతల జోష్

## - అభివృద్ధిపై ఎలుగెత్తిన ఎంపి చిన్ని, ఎమ్మెల్యే రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు నియోజకవర్గాలు జగ్గయ్యపేట-నందిగామ ఇండస్ట్రియల్ క్లస్టర్ కాబోతోందని, వైకుంఠాపురం-అమరవతి మధ్య కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణంతో రాజధానికి రోడ్డుమార్గంలో నందిగామ, జగ్గయ్యపేట దగ్గరవుతాయని పలువురు అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు ఉద్ఘాటించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విజయవాడ రోడ్‌లోగల శుభమస్తు వేడుకల మందిర ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాదు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన నెట్టెం రఘురామ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పార్టీ పరిశీలకులు దొంతు చిన్నా, స్థానిక నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కన్నెబోయిన రామలక్ష్మి, ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాజ్యలక్ష్మి, కళావతి, అన్వర్, రాణి, జి సుధీర్‌బాబు, జి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన మాజీమంత్రి నెట్టెం రఘురామ్ పుట్టిన రోజు సందర్భంగా మినీమహానాడు సభలో భారీ కేక్‌కట్‌చేసి నేతలు, కార్యకర్తలు పంచిపెట్టారు. రఘురామ్ సమర్థత, నాయకత్వ పటిమ గురించి పలువురు నాయకులు శ్లాఘించారు. మినీమహానడు, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశాల్లో పాల్గొన్న ఎంపి చిన్ని మాట్లాడుతూ పోలంపల్లి ఎత్తిపోతల పథకం, కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకం అభివృద్ధికి అడ్డువున్న సమస్యలు తొలగి రెండు నెలల్లో బడ్జెట్ విడుదల అవుతుందని, త్వరలో జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు అవుతుం దని ఇందుకు సంబం ధించి డిపిఆర్ కూడా సిద్ధమైందని శుభ వార్త తెలిపారు. పలు పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి కల్పనలు చేసేందుకు నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో రెండు వేల ఎకరాలకు సర్వే చేయటం జరిగిందని త్వరలో పెద్ద ఇండస్ట్రియల్ పార్కు రాబోతోందని అన్నారు. కొత్తగా పార్టీ కమిటీలకు ఎన్నికైన కార్యవర్గ నాయకులను, ఆయా కమిటీలను ఎంపి అభినందించారు. కాగా రఘురామ్ జన్మదినం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం అన్నక్యాంటీన్‌లో పేదలు, కార్మికులకు వితరణగా భోజనాలు వడ్డించారు. నేతలు స్థానిక జెడ్‌పి హైస్కూలులోని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ విక్షణా శిబిరాన్ని సందర్శించి క్రీడాకారులకు అవసరమైన కనీస సదుపాయాలు, వసతులు లేవని గ్రహించి వాటిని త్వరలోనే కల్పిస్తామని ఎంపి చిన్ని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి పద్మావతి నగర్‌లోని చెత్తడంపింగ్ యార్డును ఎంపి, ఎమ్మెల్యే సందర్శించారు. సిఎస్ఆర్ నిధులతో రెండు నెలల్లో డంపింగ్ యార్డును ఆధునాతనంగాతీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని ఎంపి హామీ ఇచ్చారు. విజయవాడ రోడ్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు జరుగుతన్న పనులను పరిశీలించారు.

# పిడుగుపాటుకు తండ్రి మృతి, కుమారుడికి తీవ్ర గాయాలు

**శ్రీకాకుళం, మే 20 (ప్రభాతవార్త ప్రతినిధి ) :** జిల్లా కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది. బలగ బుచ్చిపేట గ్రామానికి చెందిన గేదెల రాజారావు, ఆయన కుమారుడు నాగావళి నది తీరాన ఉండగా పిడుగుపాటుకు గురయ్యారు. ఈ దుర్ఘటనలో తండ్రి రాజారావు అక్కడికక్కడే మృతి చెందగా, కుమారుడు నాగర్జునకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి నాగార్జునను మెరుగైన చికిత్స కోసం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# కరెంటు స్తంభం కూలడంతో వ్యక్తి మృతి



**కావలి (నెల్లూరు), మే 20, ప్రభాతవార్త :** కావలి పట్టణ ఉదయగిరి రోడ్డులో కరెంటుస్తంభం కూలడంతో మద్దెల వెంకటేష్(32) మంగళవారం మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయగిరి రోడ్డులో సుబ్బారావు చికెన్‌పకోడి బండికి నీడ కల్పించేందుకు ఆయన స్నేహితుడు మద్దెల వెంకటేష్ అక్కడికి వెళ్లాడు. అక్కడ ఉన్న కరెంటు స్తంభానికి పట్ట కడుతుండగా సపోర్ట్‌గా ఉన్న మరోస్తంభం వెంకటేష్‌పై కూలిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కావలి బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన బైక్ మెకానిక్ మద్దెల వెంకటేష్‌కు భార్య మౌనిక, కూతురు, కొడుకు ఉన్నారు. దీంతో ఈ పేద కుటుంబం రోడ్డున పడింది. ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంఘటన ప్రదేశాన్ని టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబు, పోలీసులు సందర్శించారు. టిడిపి నేతలు కూడా పాల్గొన్నారు.

# శ్రీశైలం జలాశయంను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం



డ్యాం ప్లంజుపుల్‌ను పరిశీలిస్తున్న బృందం

**శ్రీశైలంప్రాజెక్టు,మే20,ప్రభాతవార్త** శ్రీశైలం జలాశయంను పరిశీలించేందుకు మంగళవారం నాడు పూణే నుండి సి.డబ్ల్యూ.పి. ఆర్.ఎస్.కు చెందిన హనుమాన్‌రఫాయ్, సన్‌జయ్ అబురిల్,మహేశ్వర్‌సింగ్ బిస్తా,జి.డి.నాయుడు, సునీల్ జైపాల్ అను 6 మంది శాస్త్రవేత్తల బృందం డ్యాం వద్దకు చేరుకున్నారు.వీరికి శ్రీశైలం డ్యాం ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి స్వాగతం పలికారు.తదుపరి బృందం సభ్యులు డ్యాం వ్యూపాయింటు వద్ద పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా వివరాలను అడిగి తెలుసున్నారు. తదుపరి డ్యాం ప్లంజుపూల్‌కు సమీపంలోకి చేరుకోని క్షేత్రస్థాయిలో ఆధ్యయనం చేసారు.శ్రీశైలం డ్యాంకు పడిన ప్లంజుపుల్ గుంతపై గత మాసంలో డ్యాం సేఫ్టి బృందం ఎన్.డి.ఎస్.ఏ చైర్మన్ అనిల్‌జైన్(న్యూడిల్లి)వారు శ్రీశైలం డ్యాం సిఈ కబిర్‌బాషా నేతృత్వంలో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.ఈ క్రమంలోనే శ్రీశైలం డ్యాంకు పొంచిఉన్నా ప్రమాదం,ఏర్పడిన ప్లంజుపుల్ గుంతపై ఆధ్యయనం చేస్తున్న అధికారులు పలు నివేదికలను ప్రభుత్వంకు అందజేయడం జరిగింది.డ్యాంకు నిపుణులు సూచించిన మేరకు మరమత్తు పనులను చేపట్టేందుకు ఇప్పటికే ఏపి ప్రభుత్వం జాతీయ డ్యాం సేఫ్టి అధారిటీ హెచ్చరికలతో శ్రీశైలం రక్షణ పనులకు టెండర్ల ఉత్తరు వ్యులు జారి చేస్తూ రూ.25.65 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారి చేయడం జరిగింది.

# ప్రముఖ పారిశ్రామికవేత్త పర్వతనేని రత్నకుమార్ హఠాన్మరణం



**జగ్గయ్యపేట, మే 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన పర్వతనేని రత్నకుమార్ (65) మంగళవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ బస్సుల నిర్వహణలో నాలుగు దశాబ్దాలకు పైగా వ్యాపారంలో పేరు పొందిన రత్నకుమార్ జల్లాలోని పలు ప్రాంతాల వారికి సుపరిచితులు. ఆయన సోదరి హనుమంతు రత్నకుమారి జగ్గయ్యపేట నగర పంచాయితీ తొలి చైర్‌పర్సన్‌గా రెండు దశాబ్దాల క్రితం పట్టణాన్ని పరిపాలించారు. కాగా రత్నకుమార్ మరణం పట్ల జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పలువురు ప్రముఖులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియపర్చారు.

# బేబీ కిట్ల పంపిణీ పునరుద్ధరణ - రూ.51 కోట్లు మంజూరు





**విజయవాడ,మే 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ బేబీ కిట్ల పంపిణీ పథకాన్ని పునరుద్ధరిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వంలో అర్థంతరంగా నిలిపివేసిన ఈ పథకం కోసం రూ.51.14 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు పేర్కొన్నారు. ఒక్కో కిట్‌కు రూ.1,410 వరకు ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఈ పథకం పునరుద్ధరణ ద్వారా సుమారు 4 లక్షల మంది తల్లులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కిట్‌లో 11 వస్తువులు...దోమతెర,బేబీ బెడ్,డ్రెస్,టవల్స్,వాషబుల్ న్యాప్‌కిన్స్,200 గ్రాముల పౌడర్(జాన్సన్),100 గ్రాముల షాంపు (జాన్సన్) ఉన్నాయి. ప్రభుత్వాసుపత్రిలో జన్మించే ప్రతి శిశువుకూ ఉపయోగపడే వస్తువులతో ఉండే ఈ కిట్లను తల్లులకు పంపిణీ చేయడాన్ని 2016 జులై 1న టిడిపి ప్రభుత్వం ప్రారంభించింది. దీనిని వైకాపా ప్రభుత్వం 2021లో నిలిపేసింది.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పురుడు పోసుకున్న గర్భిణులకు ఈ ఎన్టీఆర్ బేబీ కిట్లను అందించనున్నారు. ఈ బేబీ కిట్‌లో మొత్తం 11 రకాల వస్తువులు ఉంటాయి. దోమల నుంచి రక్షణకు ఒక దోమ తెరతో కూడిన బెడ్, దోమతెర, రెండేసి టవల్స్, డ్రెస్సులు, ఉతుక్కోవడానికి వీలుగా ఉండే న్యాప్‌కిన్లు, జాన్సన్ కంపెనీకి చెందిన 200 గ్రాముల బేబీ పౌడర్ ఒకటి, 100 ఎంఎల్ ఒక షాంపూ (జాన్సన్), 200 ఎంఎల్ నూనె, 2 సబ్బులు, సబ్బు బాక్సు, గిలకను ఈ కిట్‌తో పాటు ఇస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి వచ్చి డిశ్చార్జి అయ్యే సమయంలో తల్లులకు ఫ్రీగా ఈ కిట్లను అందించనున్నారు. ఈ కిట్లను పంపిణీ చేయడాన్ని తొలుత 2016 జులై 1వ తేదీన నాటి టీడీపీ ప్రభుత్వం ప్రారంభించింది. తరువాత వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2021లో నిలిపేసింది. ఆగిన పథకాన్ని తాజాగా కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిధులు సైతం విడుదల చేశారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి

**బిట్రగుంట (నెల్లూరు), మే 20, ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కొడవలూరు పడుగుపాడు రైల్వే స్టేషన్ ల మధ్య దిగువ లైన్ లో కె ఎమ్.నెం 184/28 -30 పోస్టుల మధ్య గుర్తు తెలియని సుమారు 40-45 సంవత్సరాల వయస్సు కలిగిన మగ వ్యక్తి రైలు కింద పడి మరణించడం జరిగిందని రైల్వే పోలీస్ లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి కాషాయం రంగు నిండు చేతుల చొక్కా, పసుపు, మెరూన్ రంగుల లుంగీ ధరించి ఉన్నాడని, సదరు వ్యక్తి పొట్టపై నిలువుగా గతంలో చేయబడిన ఆపరేషన్ మార్కు ఉందన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తరలించి కేసును కావలి జిఆర్‌పి ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు కావలి జిఆర్‌పి పోలీసులను సంప్రదించాలని కోరారు..



మాడపాటి అతిథి గృహం రికార్డులు పరిశీలిస్తున్న ఇఓ

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెకు,మే20,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను మంగళవారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ వారు కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద ఈఓ ఎం.శ్రీనివాసరావు,ఆలయ ఆదికారులు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్ధప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ అధికారులు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి,లడ్డు ప్రసాదములను అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.

# 22నహనుమజ్జయంతి ప్రత్యేక పూజలు

**ఇంద్రకీలాద్రి, మే 20, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 22న హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజాదికాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. మెట్లమార్గంలోని క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ ఆంజేయస్వామివారికి అభిషేకాదులు, నాగవల్లీ దళార్చన తదితర కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పాల్గొన్నారన్నారు. దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే భక్తులు విడిది చేయడానికి వీలుగా మాడపాటి అతిథి గృహంలో సౌకర్యాలు పెంచాలని ఇఓ వికె శీనా నాయక్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. మంగళవారం ఆయన మాడపాటి అతిథి గృహం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్న పాటి రిపేర్లు వెంటనే చేయాలన్నారు. రిజర్వేషన్ విధానం పరిశీలించారు. అనంతరం గుణదలలోని దేవస్థానం స్టాఫ్ క్వార్టర్స్‌ను పరిశీలించారు. అక్కడ ఎన్ని నివాసాలున్నాయి, సిబ్బంది ఎంతమంది నివాసముంటున్నారని తెలుసుకున్నారు. ఖరీదైన ఈ ఆలయభూమి రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# విజయవాడ - కర్నూలు నూతన విమాన సర్వీసులకు శ్రీకారం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం , మే 20 ( ప్రభాతవార్త ప్రతినిధి ) :** జూలై 2వ తేదీ నుంచి విజయవాడ కర్నూలు విజయవాడ మధ్య నూతన ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభించనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు . ప్రతి సోమవారం, బుధవారం , శుక్రవారం ఈ విమానాలు నడుపబోతున్నట్టు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అమరావతిని రాయలసీమ ముఖ ద్వారమైన కర్నూలును అనుసంధానం చేస్తూ ఈ కొత్త మార్గం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ ప్రయాణ అవసరాలను తీర్చడమే కాకుండా, అంతర్ రాష్ట్ర విమాన కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రూపొందించామని, రాష్ట్ర ప్రజలకు విమాన ప్రయాణాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. విద్య, వ్యాపారం, ప్రభుత్వ అవసరాల నిమిత్తం ప్రాంతీయంగా ప్రయాణించే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు.

# విశాఖ నగర డిప్యూటీ మేయరుగా దల్లి గోవిందరాజు

## - విశాఖ జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్‌అశోక్

**విశాఖపట్నం మే 20, ప్రభాతవార్త** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా కార్పోరేటర్ దల్లి గోవిందరాజు ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నిక మంగళవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి డిప్యూటీ మేయర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ మే 19వ తేదీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం జివిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సభ్యులు సమావేశం అయినప్పటికీ క్వారమ్ లేకపోవడం వలన డిప్యూటీ మేయర్ ఎన్నిక మే 20వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు వాయిదా వేసామని తెలిపారు. 20వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశ మందిరం లో ప్రత్యేక సమావేశం నిర్వహించి డిప్యూటీ మేయర్ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరాజు ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జీవీఎంసీ మేయర్ ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థిగా బిఫారమ్ టికెట్ 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరాజు సమర్పించారని, దల్లి గోవిందరాజు ను డిప్యూటీ మేయరు అభ్యర్థిగా విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) ప్రతిపాదించగా, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు బలపరిచారని, ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు మొత్తం 59 మంది హాజరు కాగా డిప్యూటీ మేయర్ ఎన్నికకు సరిపోయిన క్వారమ్ ఉన్నందున మరో అభ్యర్థి పోటీలో లేనందున డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరాజు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతరం డిప్యూటీ మేయరు గా దల్లి గోవిందరాజు చే ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి ప్రమాణా స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కూటమి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, కొణతాల రామక్రిష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, పి.గణబాబు, గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కార్పొరేటర్లు, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, అధికారులు, సిబ్బంది నూతన డిప్యూటీ మేయర్ కు పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కళ్యాణదుర్గం సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తా

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, మే 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కార్యకర్తలు ప్రజలు తనపై ఎంతో నమ్మకం ఉంచి కళ్యాణదుర్గం అభివృద్ధి కోరుతూ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి రుణం తీర్చుకునేలా కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని, పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త తలెత్తుకొని తిరిగేలా పాటుపడతానని, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ప్రజా వేదికలో నిర్వహించిన మినీ మహానాడుకు కళ్యాణ్ దుర్గం రూరల్ మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం నియోజకవర్గం అయిన కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే పథకాన్ని హామీ ఇచ్చిన మేరకు రెండు వందల శాతం పూర్తి చేస్తానని హర్షద్వనాల మధ్య ప్రకటించారు. ప్రతిపక్షాల విమర్శలకు తాను వెనుకడుగు వేసేది లేదని ఇచ్చిన మాట నేలివేచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా తిమ్మసముద్రం వద్ద 1110 ఎకరాల ఏపీఐఐసీ ప్రభుత్వ భూమిలో పరిశ్రమల స్థాపనకు ఇటీవల శంకుస్థాపన చేశానని 35 కోట్లతో టమోటా మామిడి ప్రాసెసింగ్ యూనిట్లతో అభివృద్ధికి బాటలో వేయనున్నట్లు తెలిపారు. మిల్టీ ఇండస్ట్రీ కూడా రాబోతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా చిన్నచిన్న కుటీర పరిశ్రమలతో మొదలుకొని మధ్యతరగతి పరీక్షల దాకా గ్రామీణ యువతరం విద్యావంతులు యువ పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించేందుకు కూడా ఆహ్వానిస్తున్నామని, ఇలాంటి వారికి అవసరమైన ప్రోత్సాహ సహాయం అందజేస్తామని తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రహదారులు అద్వాన్నంగా ఉన్నాయని ఇప్పటికే గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పలు రోడ్లను జిల్లా కలెక్టర్ ద్వారా మంజూరు చేయించి పనులు పరమయ్యాయని మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రతి రోడ్డును అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు. కంబదూరు పేరూరు రోడ్డు నిర్మాణంలో జాప్యం జరగడంతో టెండర్లు రద్దు అయ్యే సందర్భంలో కాంట్రాక్టర్ సుమారు ఐదు కోట్ల నష్టం వస్తుందని పనులు చేయడానికి ముందుకు రాకపోవడంతో కాంట్రాక్టర్లు ఒప్పించి నష్టాల్లో తాను కూడా పాలు పంచుకుంటానని భరోసా ఇచ్చి రోడ్డు పనిని ప్రారంభించిన విషయాన్ని హర్షద్వనాల మధ్య వివరించారు. కరువు జిల్లా అనంతపురంలో స్వచ్ఛంద సంస్థ ఆర్డిటి పేదలకు వరమని ఆ సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎస్ సి ఆర్ ఏ నిధుల మంజూరును నిలిపివేసిన సంఘటనకు గత సంవత్సరమే స్పందించి కేంద్ర హోం మంత్రి అమిస్తా దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చేసిన కృషిని వివరించారు.

# బంగారం గొలుసు దొంగలను పట్టుకొన్న పోలీసులు

## - మత్తు పదార్థాల విక్రేతలపై ఉక్కుపాదం

**చౌడేపల్లి (చిత్తూరు జిల్లా), మే 20 ప్రభాతవార్త** మహిళల మెడలో బంగారం గొలుసులు అపహరించే గరుడుకట్టిన నేరస్తులను పోలీసులు పన్నాగం పన్ని మరీ పట్టుకొన్నారు. దీంతో పలమనేరు డీఎస్పీ దేగల ప్రభాకర్ వారికి రివార్డులందించారు. నిందితులను కోర్టుకు తరలించారు. డిఎస్పీ దేగల ప్రభాకర్ కథనం మేరకు...అంతర్ జిల్లాల్లోని బంగారం గొలుసులు ధరించిన మహిళలను లక్ష్యాలుగా చేసుకొన్న ఇద్దరు వ్యక్తులు వారి మెడలోంచి గొలుసులను అపహరిస్తూ వున్నారు. అన్నమయ్య జిల్లాలోని గాలివీడు, పెద్దమండెం, చిన్నమండెం, నిమ్మనపల్లి, చిత్తూరు జిల్లాలోని సోమల, గంగవరం మండలాల్లో గత 3నెలలుగా మహిళల మెడల్లోంచి బంగారం గొలుసులు అపహరణకు గురవుతున్నాయి. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాలతో పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో పుంగనూరు రూరల్(చౌడేపల్లి) సిఐ రాంభూపాల్ పర్యవేక్షణలో సోమల ఎస్ఐ శివశంకర్, పలమనేరు ఐడి పార్టీ ఎఎస్ఐ శ్రీనివాసులు, యల్లప్ప, అల్లావుద్దీన్, శశిధర్‌లు రంగంలో దిగారు. అనతి కాలంలోనే కేసు ఛేధించారు.

# అనంతపురం అర్బన్ మినీ మహానాడులో గందరగోళం

## టిడిపి ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వెంకటేశులు ఆత్మహత్యాయత్నం

**అనంతపురం, మే 20, (ప్రభాత వార్త బ్యూరో)** అనంతపురం అర్బన్ నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. స్థానిక ఎం వై ఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గం మినీ మహానాడు కార్యక్రమంలో అనంతపురం నగర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఇతర నాయకులు సమావేశానికి హాజరయ్యారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నోసార్లు ఎమ్మెల్యేలు కలిసినా ఎమ్మెల్యే తనను పట్టించుకోలేదని కారణంతో వెంకటేశులు సమావేశం మధ్యలోనే పురుగుమందు సేవించడం నాయకులు కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. వెంకటేశులు ను వెంటనే టిడిపి కార్యకర్తలు ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స నిర్వహించారు.అనంతపురం నగరంలోని కమ్మ భవన్ లో జరిగిన అర్బన్ నియోజకవర్గ మినీ మహానాడులో ఆత్మహత్యాయత్నం చేసిన టిడిపి కార్యకర్త వెంకటేష్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పరామర్శించారు. ఎస్సీ సెల్ విభాగానికి చెందిన వెంకటేష్ క్షణికావేశంలో విష ద్రావకం తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు,అక్కడ ప్రాథమిక చికిత్సలు అనంతరం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు టిడిపి వర్గాలు చెబుతున్నా యి .అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మినీ మహానాడు కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ప్రభుత్వాసుపత్రికి, అలాగే సవేరా ఆసుపత్రికి వెళ్లి వెంకటేష్ ను పరామర్శించారు. ఎందుకు ఈ సంఘటన జరిగిందన్న వివరాలు ఆరా తీశారు. అలాగే వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి గురించి కూడా వైద్యులనడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

## - హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత అధికారులను ఆదేశించారు. దక్షిణ కోస్తా,సీమ మీదుగా నైరుతి,బంగాళాఖాతం, ఆగ్నేయ బంగాళాఖాతం లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్ర,రాయలసీమ మీదూ ఆవరించి ఉంది.

దీని ప్రభావంతో రెండు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది,. దక్షిణకోస్తా,రాయలసీమ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు,కోస్తాంధ్ర జిల్లాల్లో గంటకు 50 నుండి 60 కి.మీల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. మరోవైపు కొన్ని ప్రాంతాలలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

21-5Pg5.qxd:21-5Pg5.qxd 1/1/02 5:49 AM Page 1



# వక్ఫ్ సవరణచట్టంపై 3 అంశాలపైనే విచారణ!

## అభ్యంతరం తెలిపిన కపిల్‌సిబాల్, అభిషేక్ మనుసింఘ్వి



**న్యూఢిల్లీ, మే 20:** వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సిజెఐ బిఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సిజెఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సిజెఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. వాటిలో వక్ఫ్ బై యూజర్, వక్ఫ్ కౌన్సిల్, స్టేట్ వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరుల నామినేషన్, వక్ఫ్ కింద ప్రభుత్వ భూముల గుర్తింపు వంటివి ఉన్నాయి. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

కాగా, మంగళవారం విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధానం దాఖలు చేశామన్నారు.

అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఇందుకు పిటిషనర్ల తరఫునహాజరైన సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి అభ్యంతరం తెలిపారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సిజెఐ (సంజీవ్ ఖాన్నా) చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్‌భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు. వక్ఫ్‌ను క్రియేట్ చేయాలంటూ ఒక వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాంలో ఉండాలనే షరతును సిబాల్ ప్రస్తావించారు. నేను మరణశయ్యపై ఉండి వక్ఫ్ ఏర్పాటు చేయాలనుకుంటుంటే ముస్లింగా ఉన్నట్టు ప్రూవ్ చేసుకోవాలి. ఇది రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. ఇది ఖచ్చితంగా వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునే చట్టమేనని వాదించారు. సీజేఐ ఇందుకు స్పందిస్తూ, పార్లమెంటులో ఆమోదించిన చట్టానికి రాజ్యాంగబద్ధత ఉంటుందని, స్పష్టమైన సందర్భం వెల్లడికానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోలేవని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితిలో ఇంతకంటే తాము ఏమీ చెప్పాలనుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బైయూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీనోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీఇచ్చింది.

అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీం కోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా మూడు అంశాల విషయానికి వస్తే వక్ఫ్ బై యూజర్ లేదంటే వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై ముస్లిం సంఘాల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.



# గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం

## తాజా దాడుల్లో 60మంది పైగా మృతి

**గాజాసిటీ, మే 20:** గాజాలో ఇజ్రాయెల్ మారణ హోమాన్నిసృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్‌కు వెళ్లకుండానే మధ్యప్రాచ్య పర్యటనను ముగించిన తర్వాత ఐడీఎఫ్ తమ దాడులకు మరింత తీవ్రతరం చేసింది. గాజాలోని నివాస ప్రాంతాలు, ఆసుపత్రులపై విరుచుకుపడుతోంది. సోమవారం రాత్రి కూడా ఉత్తర గాజా, డీర్ ఆల్ బలా, ఖాన్ యూనిస్ ఇజ్రాయెల్ దళాలు తమ దాడులను కొనసాగించాయి. ఈ దాడుల్లో దాదాపు 60 మందికిపైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. ఉత్తర గాజాలో జరిపిన వైమానిక దాడుల్లో 22 మంది, డీర్‌ఆల్ బలాపై జరిపిన దాడిలో 13 మంది, సమీపంలోని నుసెయిరాత్ శరణార్థి శిబిరంపై జరిగిన మరో దాడిలో 15 మంది, దక్షిణ నగరమైన ఖాన్ యూనిస్‌లో జరిగిన రెండు దాడుల్లో 10 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. హమాస్‌ను అంతమొందించి ఆ ఉగ్రసంస్థ చెరలో ఉన్న బందీలను విడుదల చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ సేనలుతెలిపాయి.

మరోవైపు గాజాపోరు మొదలైనప్పటి నుంచి ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియుల సంఖ్య 55 వేలు దాటినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. మార్చి 18న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురైనప్పటి నుంచి గాజాలో 3వేల మందికిపైగా మరణించారు. ఇజ్రాయెల్ ప్రధాని గాజాస్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ప్రకటించారు.



మాలూరు రామస్వామి శ్రీనివాసన్ (ఫైల్)

# అణుఇంధన కమిషన్ మాజీ చైర్మన్ కన్నుమూత

**ఉదగమండలం, మే, 20:** మాజీ అణు శాస్త్రవేత్త, అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ చైర్మన్ మాలూరు రామస్వామి శ్రీనివాసన్ మంగళవారం కన్నుమూశారు. ఆయన వయసు 95 ఏళ్లు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. స్వదేశీ అణ్వాయుధ కార్యక్రమ రూపకల్పనలో డాక్టర్ హోమీ బాబాతో కలిసి శ్రీనివాసన్ పనిచేశారు. ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్ పౌర పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. శ్రీనివాసన్ మృతి పట్ల ప్రభుత్వం నివాళి అర్పించింది. శ్రీనివాసన్ బెంగుళూరులో జనవరి5, 1930లో జన్మించారు. సైన్స్ సబ్జెక్టుల్లో మైసూరు నుంచి ఇంటర్ చదివారు. 1950లో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పొందారు. 1952లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. కెనడాలోని మాంట్రియల్‌లో ఉన్న మెక్‌గిల్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పూర్తిచేశారు. 1955లో ఆయనడిఎఇలో చేరాడు. తొలి అటామిక్ పవర్ స్టేషన్ నిర్మాణానికి 1959 ఆగస్టులో డాక్టర్ శ్రీనివాస్‌ను ప్రిన్సిపల్ ప్రాజెక్టు ఇంజినీర్‌గా నియమించారు. దేశ అణ్వాయుధ కార్యక్రమాల రూపకల్పన అతని నాయకత్వంలో సాగింది. దేశవ్యాప్తంగా నెలకొల్పిన న్యూక్లియర్ పవంట్ ప్రాజెక్టుల ప్లానింగ్, ఆపరేషన్స్ అన్నీ చూసుకున్నారు. 1987లో అటామిక్ ఎనర్జీకమిషన్‌చైర్మెన్‌గా, అణు ఇంధన శాఖకార్యదర్శిగానియమితుడయ్యారు. ఆయనకు 1984లో పద్మశ్రీ, 1990లో పద్మ భూషణ్, 2015లో పద్మవిభూషణ్ అందుకున్నారు.

# ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త జయంత్ నార్లికర్ కన్నుమూత

**పూణె, మే 20:** ప్రముఖ ఖగోళ, శాస్త్ర సాంకేతిక శాస్త్రవేత్త, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ జయంత్ విష్ణు నార్లికర్ మంగళవారం పూణేలో కన్నుమూశారు. ఆయన వయసు 87 సంవత్సరాలు. డాక్టర్ జయంత్ విష్ణు నార్లికర్ ప్రఖ్యాత ఖగోళ, సైన్స్ కమ్యూనికేషన్ శాస్త్రవేత్తగా ప్రసిద్ధి గాంచారు. ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారం కూడా లభించింది. కుటుంబ వర్గాల సమాచారం ప్రకారం, డాక్టర్ నార్లికర్ మంగళవారం ఉదయం నిద్రలోనే మరణించారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. జూలై 19, 1938న జన్మించిన డాక్టర్ నార్లికర్ తన ప్రాథమిక విద్యను బనారస్ హిందూ విశ్వవిద్యాలయర్‌లో పూర్తి చేశారు. తర్వాత ఉన్నత విద్యను కేంబ్రిడ్జ్‌లో పూర్తి చేశారు. ఆ తర్వాత టాటా ఇన్నిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (1972–1989)లో చేరడానికి భారతదేశానికి తిరిగి వచ్చాడు. విష్ణు నార్లికర్ నాయకత్వంలో సైద్ధాంతిక ఖగోళ భౌతిక శాస్త్ర సమూహాన్ని విస్తరించారు. ఇది క్రమంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. 1988లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ డాక్టర్ నార్లికర్‌ను ప్రతిపాదిత ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్‌ని స్థాపించడానికి వ్యవస్థాపక డైరెక్టర్‌గా ఆహ్వానించింది.

2003లో పదవీవిరమణ చేసేవరకు ఆయన డైరెక్టర్ పదవిలో కొనసాగారు. డాక్టర్ నార్లికర్‌కు 1965లో 26 ఏళ్లకు చిన్న వయసులోనే పద్మభూషణ్ లభించడం విశేషం. 2004లో ఆయనకు పద్మవిభూషణ్ లభించింది. 2011లో మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు రాష్ట్ర అత్యున్నత పౌర పురస్కారమైన మహారాష్ట్ర భూషణ్‌ను ప్రదానం చేసింది. 2014లో భారతదేశపు ప్రముఖ సాహిత్య సంస్థ సాహిత్య అకాడమీ, ప్రాంతీయ భాష (మరాఠీ) రచనలో అత్యున్నత పురస్కారానికి ఆయన ఆత్మకథను ఎంపిక చేసింది.

### వివాహేతరబంధంతో విడాకులు తీసుకున్న మహిళ

# భరణం పొందేందుకు అర్హతలేదు

## చత్తీస్‌గఢ్ హైకోర్టు సంచలన తీర్పు

**రాయ్‌పూర్, మే 20:** విడాకులు తీసుకున్న మహిళకు భరణానికి సంబంధించిన కేసులో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఓ సంచలన తీర్పును ఇచ్చింది. వివాహేతర సంబంధం కారణంగా తన మాజీ భర్త నుంచి విడాకులు తీసుకున్న మహిళ భరణం పొందటానికి అనర్హురాలని తీర్పునిచ్చింది. ఆమెకు నెలకు రూ.4,000 ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు కొట్టివేసింది. 2021లో తన భర్త ఇంటిని విడిచిపెట్టి 2019లో రాయ్‌పుర్‌లో హిందూ ఆచారాలతో వారిద్దరికీ వివాహం జరిగింది. అయితే భర్త తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారంటూ మార్చి 2021లో ఇంటిని విడిచిపెట్టి ఆమె వెళ్లిపోయారు. అనంతరం ఆమె భర్త తనతో క్రూరంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ రాయ్‌పుర్ ఫ్యామిలీ కోర్టులో భరణం కేసు దాఖలు చేశారు. అయితే, దీనిపై స్పందించిన భర్త, తన తమ్ముడితో వివాహేతర సంబంధం పెట్టుకుందని ఆరోపిస్తూ భార్యతో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రశ్నించగా, తనను తప్పుడు కేసులో ఇరికిస్తానంటూ ఆమె బెదిరించిందని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే దీనిపై విచారించిన ఫ్యామిలీ కోర్టు 2023 సెప్టెంబర్ 8న భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందని పేర్కొంటూ విడాకులు ఇవ్వాలని ఆదేశించింది. అనంతరం నవంబర్ 6న భార్యకు నెలవారీ భరణం రూ.4,000 చెల్లించాలని కోర్టు తీర్పునిచ్చింది. అయితే దీనిపై ఆమె సంతృప్తి చెందకుండా దానిని రూ.20,000కి పెంచాలని డిమాండ్ చేశారు. చివరికి ఫ్యామిలీ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఛత్తీస్‌గఢ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, భర్త తరఫున వాదించిన న్యాయవాదులు, ఆమెకు భరణం లభించదని హైకోర్టుకు తెలిపారు. తన క్లయింట్ భార్య, తన భర్త తమ్ముడితో వివాహేతర సంబంధం పెట్టుకున్నందున భరణానికి అనర్హురాలని కోర్టు ముందు చట్టబద్ధంగా నిరూపించారు. ఈక్రమంలోనే తీర్పునిచ్చిన కోర్టు, భర్తకు అనుకూలంగా విడాకులూ మంజూరు చేసింది. సెక్షన్ 125(4)లోని నిబంధనను పరిగణనలోకి తీసుకోకుండా భరణం ఉత్తర్వు జారీ చేశారంటూ భర్త తరపున న్యాయవాది తెలిపారు. భర్త తరఫు న్యాయవాది వాదనతో హైకోర్టు అంగీకరించింది. భార్య వివాహేతర సంబంధం కారణంగా ఫ్యామిలీ కోర్టు విడాకులిచ్చిన నేపథ్యంలో ఆమె భరణం పొందడానికి అనర్హురాలు అనడానికి తగిన సాక్ష్యమవుతుందని హైకోర్టు పేర్కొంది. సివిల్ కోర్టు జారీ చేసిన ఆదేశానికి విరుద్ధంగా హైకోర్టు వేరే అభిప్రాయాన్ని తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొంది. కాబట్టి ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు భార్య వివాహేతర సంబంధంలో జీవిస్తున్నట్లు స్పష్టంగా నిరూపిస్తుందని చెప్పింది. అందువల్ల ఆమె భర్త నుంచి భరణం పొందేందుకు అనర్హురాలని హైకోర్టు అభిప్రాయపడింది.

# పంజాబ్ మూడు చెక్‌పోస్టులవద్ద బిఎస్‌ఎఫ్ బీటింగ్ రిట్రీట్ వేడుకలు




**ఛండీఘర్, మే 20:** భారత్‌పాకిస్థాన్‌లమధ్య నెలకొన్న ఉద్రిక్తతలకారణంగా నిలిపివేసిన బీటింగ్ రిట్రీట్ వేడుకలు మళ్లీ ప్రారంభం అయ్యాయి. మూడు జాయింట్ చెక్‌పోస్టులవద్ద కూడా కొనసాగినట్లు భారత్ ఆర్మీ తెలిపింది. పంజాబ్ ఫ్రాంటియర్‌లోని అమృత్‌సర్‌వద్ద అట్టారి, ఫిరోజ్‌పూర్‌లోని హుస్సేనీవాలా, ఫజిల్లాలోని సాద్‌కీ వద్ద ఈబీటింగ్ రిట్రీట్ వేడుకలు కేవలం మీడియా సిబ్బందికోసం నిర్వహించారు. ఇక సాధారణ ప్రజానీకం కూడా సందర్శించేందుకు ఈనెల 21వతేదీనుంచి అనుమతిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కారణంగా బిఎస్‌ఎఫ్ అట్టారి సరిహద్దువద్ద ఈ బీటింగ్ వేడుకను నిలిపివేసింది. పహల్గాంవ్ ఉగ్రదాడి తర్వాత రెండుదేశాలమధ్య అత్యంత తీవ్రస్థాయి ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఈ వేడుకలో బిఎస్‌ఎఫ్‌దళాలు పాకిస్తాన్ రేంజర్స్‌తో కరచాలనంచేయడం కానీ, ఇరువైపులా గేట్లు తెరవడం కానీ, పతాకాలను అవనతం చేయడం కానీ ఉండవని బిఎస్‌ఎఫ్ తెలిపింది. ప్రజాబాహుళ్యం లేకుండానే జెండాలను అవనతంచేస్తారు. ఈనెల 8వ తేదీనుంచి బిఎస్‌ఎఫ్ ఈ మూడు జాయింట్ చెక్‌పోస్టులవద్ద ప్రజల సందర్శనను రద్దుచేసింది. పంజాబ్ కేబినెట్‌మంత్రి కులదీనప్‌సింగ్ ధలివాల్ షాపూర్ సరిహద్దుపోస్టును సందర్శించి అజ్నాలావద్ద బిఎస్‌ఎఫ్ అధికారులు, సిబ్బందిని కలిసి చర్చలుజరిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా వారిపొలాల్లో పనులుచేసుకునేందుకు అనుమతించాలని కోరారు.



# గోల్డ్ స్మగ్లింగ్‌కేసులో నటి రన్యారావుకు బెయిల్

**బెంగళూరు, మే 20:** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతో పాటు తరుణ్ రాజ్ కొండూరుకు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరుచేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేకకోర్టు ఇద్దరికి షరతులతోకూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ.2లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్‌ని ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించొద్దని, దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని, ఇదేతరహాలో నేరాల్లో పాల్గొనొద్దని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది.

# బైడెన్‌కు కేన్సర్ సోకితే ఎందుకు రహస్యం?: ట్రంప్

**వాషింగ్టన్, మే 20:** అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు కేన్సర్ నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు కేన్సర్ సోకిందనే విషయాన్ని ఆలస్యంగా బయటపెట్టడాన్ని ఆయన ప్రశ్నించారు. విలేకరులతోమాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలుచేశారు. బైడెన్‌కు ప్రొస్టేట్ కేన్సర్ నిర్ధారణ అయినట్లు ఆయన కార్యాలయం ఆదివారం ప్రకటించింది. ఈ కేన్సర్‌ను గ్లీసన్ స్కోరింగ్ సిస్టమ్‌ను ఉపయోగించి అంచనా వేస్తారు. ఇందులో బైడెన్ స్కోరు 9 ఉన్నట్లు కార్యాలయం తెలిపింది.

దీనిపైనే తాజాగా ట్రంప్ మాట్లాడుతూ.. 'కేన్సర్ సోకిందన్న విషయం చాలా రోజుల తర్వాత తెలియడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. స్కోరు 9కు చేరుకోవడానికి చాలా సమయం పడుతోంది. బైడెన్ మానసికంగా ఆరోగ్యంగానే ఉన్నారని గతంలో అదే వైద్యుడు చెప్పారు. ఇది రాజకీయమైన అంశం కాదు.. ఇది మన దేశానికి ప్రమాదం. కేన్సర్ విషయం ఇప్పటివరకు ఎందుకు బయటకు చెప్పలేదు. ప్రజలకు దీని గురించి వాస్తవాలు తెలియాలి. కొందరు వాస్తవాలు చెప్పడంలేదు. ఇది మరో పెద్ద సమస్య' అని ట్రంప్ పేర్కొన్నారు.

# సాయం అందకపోతే గాజాలో 14వేల మంది చిన్నారులు మృత్యువాత

## ఐక్యరాజ్యసమితి మానవతాసాయం విభాగం హెచ్చరిక

**గాజాసిటీ, మే 20:** ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో పరిస్థితులు పూర్తి అధ్వాన్నస్థితికి చేరుకున్నాయి. ప్రజలజీవనంఅస్తవ్యస్థంగా మారింది. ఇప్పటికే గాజాను అన్నివైపులా నిర్బంధించిన ఇజ్రాయెల్‌పరిమిత స్థాయిలో మాత్రమే మానవతా సాయానికిఅనుమతిస్తోంది. ఆ ప్రాంతంలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయి. ఈపరిస్థితిపై స్పందించిన ఐక్యరాజ్యసమితి మానవతాసాయం విభాగం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. సాయం ఇలాగే కొనసాగితే మరో రెండురోజుల్లో 14 వేల మంది చిన్నారులు మరణించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. 11 వారాలక్రితం పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్‌నిర్బందించింది. అమెరికా, కెనడా, ఫ్రాన్స్, యుకె ఒత్తిడిచేయడంతో పరిమితస్థాయిలో గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ అనుమతిస్తోంది. చిన్నారులతో సహా గాజావాసులకు ఇటీవల ఐదు ట్రక్కుల మానవతా సాయం మాత్రమే అందింది. వారికి మరింత సాయం అవసరమని లేదంటే 48 గంటల్లో 14 వేలమంది చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉందని తెలిపింది. అక్కడున్న చిన్నపిల్లలు, తల్లులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని సమితిప్రతినిది టామ్ ఫ్లెచర్ హెచ్చరించారు.

మానవతాసాయం విషయంలో ఇజ్రాయెల్ తీరును బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు తీవ్రంగా ఖండించాయి. గాజాకు మానవతా సాయంపై ఆంక్షలు వెనక్కితీసుకోకపోతే తామంతా ఉమ్మడి కార్యాచరణ తీసుకుంటామని హెచ్చరించాయి. తాజాగా ఇజ్రాయెల్ తీరుపై ఐక్యరాజ్య సమితికూడా స్పందించింది. పోషకాహారంతో కూడిన 100 ట్రక్కులసాయాన్ని గాజాలోకి అనుమతించాలని, చిన్నారుల ప్రాణాలు రక్షించాలని సూచించింది.

# ఇంటెలిజెన్స్ డైరెక్టర్ పదవీకాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, మే 20:** ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్‌కుమార్ డేకా పదవీకాలం మరో ఏడాది పాటు పొడిగించారు. జూన్ 2026 వరకూ ఆయన డైరెక్టర్‌గా కొనసాగుతారని వ్యక్తిత్వ వికాసం, నియామకాల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీచేసింది. 1988 బ్యాచ్ హిమాచల్ ప్రదేశ్‌కేడర్ ఐపిఎస్ అధికారి అయిన డేకా రెండేళ్ల కాలం పాటు పనిచేసేందుకు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2022 జూన్‌నుంచి ఆయన ఈ పదవిలో ఉన్నారు. అంతకుముందు కూడా ఆయన ఏడాది కాలం పాటు అంటే2024 జూన్‌వరకూ పదవీకాలం పొడిగించారు. కేబినెట్ నియామకాల కమిటీ తపన్‌కుమార్ పదవీకాలం పొడిగించేందుకు ఆమోదం తెలిపింది. 2025 జూన్ 30 నుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన పదవీకాలం ఉంటుందని నియామకాలకమిటీ ఆమోదం తెలిపింది. ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రకార్యకలాపాలు తీవ్రస్తాయిలో కొనసాగిస్తున్న కాలంలోఆయన జాయింట్ డైరెక్టర్‌గా కొనసాగారు. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్ దాడి, 2019 పుల్వామా దాడిలపైనా ఆయన నిఘా కార్యకలాపాలు కొనసాగించి సమగ్ర నివేదికలు ఇచ్చారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదం, లోయలో జరుపుతున్న హత్యలపైనా ఆయనసమగ్ర నివేదికలు రూపొందించి కేంద్రాన్ని అప్రమత్తంచేసారు.

# అధికారులూ.. దుబారాకు చెక్ పెట్టండి..

## మద్యం, సిగరెట్ కట్ : చైనా ఆదేశం



**బీజింగ్, మే 20:** మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్‌ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈ మేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వం ్యలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటుచర్యగా ప్రభుత్వం అభివర్ణించింది. ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.

# ఆపరేషన్ సిందూర్‌పై అఖిలపక్షం

## టిఎంసి ఎంపి యూసఫ్ పఠాన్ స్థానంలో అభిషేక్ బెనర్జీ



**కోల్‌కతా, మే 20:** ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు ఉద్దేశించిన ఏడు బృందాలు విదేశాలకు వెళ్తున్న సంగతి తెలిసిందే. అందులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి బహంపుర్‌కు ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న యూసఫ్ పఠాన్‌ను కేంద్రం ఎంపిక చేయడాన్ని ఆ పార్టీ తప్పుబట్టడంతో ఆయన ఈ బృందం నుంచి తప్పుకొన్నారు. ఈ నేపథ్యంలో యూసఫ్ స్థానంలో పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీని ఆ పార్టీ ఎంపిక చేసింది. దీనిపై టిఎంసి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో తమ పార్టీ తరఫున అభిషేక్‌ను ఎంపిక చేయడం గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా బెంగాల్ దృఢ వైఖరిని ఆయన ప్రతిబింబించడమే కాకుండా.. ప్రపంచ దేశాల్లో భారత ప్రజల సమష్టి స్వరాన్ని వినిపిస్తారని తెలిపింది.

ప్రతినిధి బృందంలో యూసఫ్ పేరును చేర్చడంపై అభిషేక్ బెనర్జీ మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, దేశాన్ని రక్షించడం వంటి జాతీయ భద్రత విషయాలపై తమ పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తుందని.. కానీ, తమను సంప్రదించకుండా పఠాన్‌ను దౌత్యబృందంలో చేర్చడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఒక పార్టీ ఎంపిని ఎంపిక చేసేటప్పుడు ఆ పార్టీతో సంప్రదింపులు జరపాలని కేంద్రానికి సూచించారు. ఈ వ్యాఖ్యలు చేసిన మరునాడే ఆయన పేరును పార్టీ తరఫున బృందంలో చేర్చడం గమనార్హం. పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచ దేశాలకు వివరించడానికి భారత్ దౌత్య యుద్ధం ప్రారంభించింది.

ఇందులో భాగంగా 51 మంది నేతలు 7 బృందాలుగా విదేశాల్లో పర్యటించనున్నారు. ఈ బృందాల్లో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, మాజీ ఎంపిలు, మంత్రులు దౌత్యవేత్తలు ఉన్నారు. ఒక్కో బృందంలో ఒక ముస్లిం నేతగాని, అధికారిగానీ ఉండేలా చర్యలు తీసుకున్నారు. 51 మందిలో 31 మంది ఎన్డీయే నేతలు, 20 మంది ఎన్డీయేతర పార్టీల నేతలున్నారు. 'ఒకే లక్ష్యం..ఒకే సందేశం.. ఒకే భారత్' పేరుతో ఈ పర్యటనలు సాగనున్నాయి.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు..

## ఆ మార్గంలో చిక్కుకుపోయిన యాత్రికులు!

**డెహ్రాడూన్, మే 20:** ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్–మానసరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగిపడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితోపాటు స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని సూచించారు. అయిదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్ మానస సరోవర్ యాత్రను ఈ యేడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. 50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ నుంచి 10 బృందాలు సిక్కిం నాథులాపాస్ నుంచి ఈయాత్రకు తరలి వెళ్తాయి అని వెల్లడించింది.

యాత్ర కోసం దరఖాస్తులను కంప్యూటర్ జనరేటెడ్‌విధానంఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది. కొవిడ్ కారణంగా కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు యాత్ర 2020లో ఆగిపోయింది. గతేడాది రష్యాలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే చర్యలు మొదలయ్యాయి. ఈక్రమంలోనే కైలాస్ మానస సరోవర్ యాత్రను తిరిగి ప్రారంభిస్తున్నారు.




## అమ్మవారిని దర్శించుకున్న అగనంపూడి శ్రీ బొర్ర మాంబ పారాయణ సేవా సమితి





పాడేరు,మే20, ప్రభాతవార్త: ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాద్య దేవత మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మాదకొండమ్మ అమ్మవారిని అగనంపూడి శ్రీ బొర్ర మాంబ పారాయణ సేవా సమితి ఆర్గనైజర్ చిత్త రామారావు ఆద్వర్యంలో మహిళా సభ్యులు అమ్మవారిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిపేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అల్ ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు. అనంతరం అలయ కమిటీ సభ్యులు సల్లా రామకృష్ణ,రాము, సూర్యప్రకాశ్, సత్యనారాయణ పారాయణ సేవా సమితి మహిళలకు,ఆర్గనైజర్ చిత్త రామారావు లకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి అమ్మవారి కండువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆనతరం లలిత మరియు విష్ణు సహస్రనామ భక్తి శ్రద్ధలతో పటించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బొర్ర మాంబ పారాయణ సమితి ప్రెసిడెంట్ చిత్తా జానకీదేవి, వైస్ ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మి,సెక్రటరీ శోభారాణి,అసిస్టెంట్ సెక్రటరీ కారణం రమాదేవి,కోశాధికారి లలిత కుమారి,45 మంది పారాయణ సేవా సమితి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## జి.మాడుగులలో ఆపరేషన్ సిందూర్ తిరంగా భారీ ర్యాలీ



పాడేరు,మే20,ప్రభాతవార్త: జి.మాడుగుల మండలంలో ఆపరేషన్ సిందూర్ తిరంగా భారీ ర్యాలీ జి. మాడుగుల మండల ఎంపీపీ లొంబోరి అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అదితులుగా బీజేపీ పాడేరు అసెంబ్లీ ఇంచార్జి రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృషరావు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు,బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు పాల్గొని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మండల స్థాయిలో జి. మాడుగుల మండలంలో కూటమి పార్టీలైన బీజేపీ టీడీపీ జనసేన కార్యకర్తలు ఎంపీడీఓ ఆఫీస్ నుండి సాయిబాబా గుడి వరకు అమరులైన వీర జవనులకు ఆత్మ శాంతి చేకూరాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీడీపి ఎస్టీ సెల్ కార్యదర్శి సొమెలి చిట్టిబాబు,టీడీపి మండల అధ్యక్షులు వి.కొండలరావు, బీజేపీ మండల అధ్యక్షులు రిమలి కళ్యాణం, జనసేన నాయకులు వెంకటరమణ బీజేపీ నాయకులు అప్పలస్వామి ,టీడీపి సర్పంచ్ లు సింహాచలం, కృష్ణమూర్తి,ఎంపీటీసీ లు అప్పారావు,టీడీపి సీనియర్ నాయకులు కే.పిన్నయ్య. భీంబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడీ టీచర్లను, అంగన్వాడీ టీచర్లుగా మార్చాలి

చింతపల్లి/గూడెం కొత్త వీధి. మే 20 ప్రభాతవార్త.



అంగన్వాడి మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా మార్చాలని నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని జీకే వీధి మండలం రింతాడ పంచాయితీ సచివాలయం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా మారుస్తానని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సోమలి అప్పల నరస జి దయ వెంకటి బి మీనాక్షి కుమారి సుభద్ర కసులమ్మ తదితరులు పాల్గొన్నారు

## మ్యూజికల్ చైర్ పోటీలు



డుంబ్రిగుడ,రూరల్ మే20ప్రభాత వార్త :వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శాఖ గ్రంథాలయంలో చిన్నారులకు మ్యూజికల్ చైర్ పోటీ జరిగింది. గ్రంథాలయ అధికారిణి సునీత ఆధ్వర్యాన మ్యూజికల్ చైర్ పోటీలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటలు ఆరోగ్యకరంగా ఉండడానికి దోహదపడుతుందని ఆమె అన్నారు. విజ్ఞాన శిబిరంతో చిన్నారుల్లో ఉత్తేజం వస్తుందన్నారు.











































## డుంబ్రిగుడలో నిరసన చేస్తున్న ఆశా కార్యకర్తలు .. సమ్మెను జయప్రదం చేయండి



**డుంబ్రిగుడ,రూరల్ మే 20ప్రభాత వార్త :**
కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూలై 9న చేపట్టనున్న సమ్మెను జయప్రదంచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రం గుంటసీమ రహదారిలో ఆశా కార్యకర్తలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## మారుజాతి కలపతో ఆటో స్వాధీనం.. ఇద్దరుపై కేసు నమోదు

**రాజవొమ్మంగి, మే 20, ప్రభాతవార్త**
రాజవొమ్మంగి శివారున మారుజాతి ( సిందుగ) కలపను ఆటోలో తరలిస్తుండగా కలప, ఆటోతో బాటు ఇద్దరును తమ సిబ్బంది పట్టుకొని అటవీ క్షేత్రాదికారి కార్యాలయం కు ఈనెల 18 తేదీన తరలించడం జరిగిందని అటవీ క్షేత్రాదికారి ఉషారాణి తెలిపారు. పట్టుబడిన కలప ఏడు దుంగలు అర సి. యం. టి రూ. 11 వేలు కలప విలువగా నిర్ధారించామని అన్నారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ రాము, బీట్ ఆఫీసర్ సూర్య ప్రసాద్ విధులను నిర్వహించారు.



### ఆదివాసీ జేఏసీ రిలేదీక్షలకు
## ఉద్యోగ, ప్రజాసంఘాల మద్దతు



**పాడేరు,మే20, ప్రభాతవార్త:**
పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ జేఏసీ రిలేదీక్షలకు ఉద్యోగ, ప్రజాసంఘాల మద్దతు లభిస్తున్నాయి. మంగళవారం తో 7వ రోజు దీక్షకు జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, గిరిజన ఉద్యోగుల సంఘంజిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం,జేఏసీ నాయకులు మాసాడా ఈశ్వరావు, నోగెలి అప్పన్న, పల్లల ప్రసాద్, బోయపల్లి నాగేశ్వరావు, మహిళా ఉద్యోగ ప్రతినిధులు జర్సింగి కృష్ణవేణి ఉల్లి కొండమ్మ, దూసురు లలిత కుమారి,జి ఎస్ యూ విద్యార్ధి సంఘ నాయకులు కిరసాని కిషోర్, బూడిదే మాధవరావు, బోయిని అనిల్ కుమార్,జర్సింగి కృష్ణారావు పాల్గొన్నారు.




## పాఠశాల భవన నిర్మాణం వేగవంతం చేయాలి

### పాఠశాల యాజమాన్య కమిటీకి ఎంఈఓ నాగభూషణం సూచన



**కొయ్యూరు మే 20 ప్రభాతవార్త**
మండలంలోని నూక రాయి తోట ఎంపీపీఎస్ పాఠశాల భవన అదనపు తరగతి గది నిర్మాణానికి రూ. 13 లక్షల ఎస్ ఎస్ ఏ నిధులు మంజూరైనందున పాఠశాల భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని యాజమాన్య కమిటీకి ఎంఈఓ నాగభూషణం సూచించారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులతో కలిసి ఆయన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– పాఠశాల భవన నిర్మాణాన్ని, వేగవంతంగా, నాణ్యతగా పూర్తిచేయాలని ఆయన కోరారు. దీనికి సకాలంలో నాణ్యతగా పూర్తి చేస్తామని కమిటీ అంగీకరించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ వంతల రమణ, వైస్ చైర్మన్ పాండు జ్యోతి, సిఆర్పి పరమేష్ పలువురు కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.







### రాష్ట్ర కేబినెట్ సమావేశం లో ఆదివాసుల వంద శాతం రిజర్వేషన్‌పై
## ప్రస్తావించకపోవడం అన్యాయం

### ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి - పొద్దు బాలదేవ్




**అరకులోయ, మే 20, ప్రభాత వార్త :-**
ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్ నియామకాలు, మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహాయించి ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ ఇవ్వాలని ఆదివాసులు ఆందోళ చేస్తున్నా, రాష్ట్ర కేబినెట్ సమావేశంలో వీటిపై చర్చించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, మండల కార్యదర్శి గతుం బుజ్జిబాబు అన్నారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమ శాఖ సమీక్ష సందర్భంగా మూడు అప్షన్లు పరిశీలిస్తున్నట్లు ప్రకటించారని, ఆ దిశగా చర్యలు లేకపోవడం ఆదివాసులకు అన్యాయం చేయడమేనని అన్నారు. ఆదివాసులకు న్యాయం జరగాలంటే ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, 100 శాతం రిజర్వేషన్ ఉద్యోగ ఉపాధ్యాయ చట్టం చేస్తేనే జరుగుతుందన్నారు. మిగతా అప్షన్లు అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చంద్ర బాబు ఎన్నికల హామీ ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహించాలని ఆదివాసులు డిమాండ్ చేస్తున్నా క్యాబినెట్ సమావేశంలో ఎటు వంటి చర్యలు తీసుకోక పోవడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. డీఎస్సీ దరఖాస్తు గడువు ముగిసిన ప్రభుత్వం జోక్యం చేసుకోలేదని మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహించి ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.










## మన్య ప్రాంతంలో సిపిఐ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయండి.

### బౌర్తిశాఖ కార్యదర్శిల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ మండల కార్యదర్శి పోతురాజు.



**చింతపల్లి మే 20 ప్రభాతవార్త.**
మన్య ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో శాఖ కార్యదర్శులు కృషి చేయాలని ఆ పార్టీ చింతపల్లి మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అన్నారు. మండలం లోని లోతుగెడ్డ పంచాయతీ బౌర్తి గ్రామంలో మంగళవారం శాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు. ముందుగా బౌర్తి శాఖా కార్యదర్శిగా పోత్తూరు చిన్నారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే క్రమంలో శాఖ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శాఖ కార్యదర్శులతో పాటు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు గెమ్మెల కుజ్జన్న, సుబ్బారావు, కామేశ్వరరావు, మల్లేశ్వరరావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ కార్మికులు సమ్మె విజయవంతం




**పాడేరు,మే20, ప్రభాతవార్త:**
తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేస్తున్న కెప్టెన్ డ్రైవర్స్ సమస్యలు పరిష్కరించాలని ఏపీ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఒక్కరోజు సమ్మె అల్లూరు జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు.యూనియన్ జిల్లా అధ్యక్షులు కె వాసు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 500 మంది కార్మికులు గత తొమ్మిది సంవత్సరాలుగా అరబిందో సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖకు సేవలు అందిస్తున్నామని తెలిపారు ధరల పెరుగుతున్న వేతనాలు పెంచడం లేదని నెలకు కేవలం ఎనిమిది వేల ఎనిమిది వందలు వేతనం మాత్రమే యాజమాన్యం చెల్లిస్తుందని ఇది కూడా గత నాలుగు నెలలుగా వేతనాలు బకాయిలు ఉన్నాయని తెలిపారు చట్ట ప్రకారం యాజమాన్యం అవుట్సోర్సింగ్ డ్రైవర్లకు 18,500 చెల్లించాలని డిమాండ్ చేశారు గతంలో అనేక సందర్భాల్లో ఉన్నత అధికారులకు ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని అందుకే ఆందోళన బాట పట్టమని తెలిపారు. చట్ట ప్రకారం సెలవులు ఇవ్వాల్సి ఉన్న ఎవడో లేదని పని ఒత్తిడి తీవ్రంగా ఉందని తెలిపారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ కార్మికులను ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.తక్షణం సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎల్ .సుందర్రావు మద్దతు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన తెలియజేసి కలెక్టర్ దినేష్ కుమార్ కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పి దామోదర్, జిల్లా కార్యదర్శి పి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.




### 22న చింతూరు ఐటిడిఏలో
## పోలవరం ముంపు గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ

### చింతూరు ఐ టీ డి ఏ పి ఓ అపూర్వ భరత్.



**చింతూరు మే 20 ప్రభాతవార్త.**
చింతూరు డివిజన్ లో ఆర్ %ు% ఆర్ గ్రామ సభలు పూర్తి కా వటంతో 22న ప్రజాభిప్రాయ సేకర చెపడుతున్నాట్టు చింతూరు ఐ టీ డి ఏ పి ఓ అపూర్వ భరత్ ప్రకటించారు. ప్రాజెక్ట్ అర్ %ు% ఆర్ కాలనీల కోసం మరియు గిరిజనులకు కి భూమికి భూమి, హౌస్ స్ట్రక్చరల్ వాల్యుయేషన్ మరియు నాన్ గిరిజనేతరుల కోసం హౌస్ ఆప్షన్స్ వంటి అంశాల మీద 30 గ్రామాల యొక్క ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు %ూజుూూ% కమిటీ సభ్యులతో ఐటిడిఏ చింతూరు మీటింగ్ హాల్ లో గ్రామాల వారిగా ది. 22.05.2025 %ఖు% రెండవ దశ ప్రజా అభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. అర్ %ు%ఆర్ కి సంబంధించి గ్రామ సభలో దరఖాస్తు ఇవ్వలేని నిర్వాసితులు ఇంకా ఎవరు అయిన ఉంటే వారు కూడా దరఖాస్తు సమర్పించుకోవచ్చు అని అర్ %ు% ఆర్ ప్యాకేజీ సంబంధించి ఇది ఆఖరి అవకాశం అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు పేర్కొన్నారు. ఇంతకు ముందు గ్రామసభలో దరఖాస్తులు సమర్పించిన వారూ మరల రావాల్సిన అవసరం లేదు అని తెలిపారు. గ్రామ సభలో స్వీకరించిన దరఖాస్తులను సమీక్షించి అర్హులకు గుర్తిస్తామని, మరో పది రోజులలో అన్ని గ్రామసభల దరఖాస్తులు తనిఖీ పూర్తి చేయటం జరుగుతుంది అని తెలిపారు.ఈ సమావేశంలో అందరూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు మరియు తహశీల్దార్లు పాల్గొంటారు అని ప్రాజెక్ట్ అధికారి సూచించారు.గ్రామాల వారీగా సమాచారాన్ని సోషల్ మీడియా లో ఇప్పటికే వివరాలను పోస్ట్ చేశారు.30 ముంపు గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మరియు PESA కమిటీ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు ప్రతి గ్రామం నుండి 20 మంది రావాలని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు కోరితున్నారు. అదీ విధంగా ఎటువంటి అవాంతరాలు కలిగించకుండా ఈ సమావేశంలో పాల్గొని వారి యొక్క గ్రామ శ్రేయస్సు కోసం వారి గ్రామం తరుపున వారి యొక్క అభిప్రాయలు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారికి మరియు సదరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి తెలుపవచ్చు అని చెప్పినారు.
గమనిక : అందరూ సమయ పాలన పాటించలని కోరారు.









# ఘనంగా టిడిపి మినీ మహానాడు..

**- నియోజవర్గంలో ఉన్న సమస్యలపై తీర్మానాలు అధిష్టానం దృష్టికి: ప్రగడ..**

**ఎలమంచిలి, మే 20, ప్రభాతవార్త:**
పట్టణంలోని గుర్రప్ప కళ్యాణమండపంలో ఎలమంచిలి నియోజక వర్గ మినీ మహానాడు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, రాష్ట్ర కార్యదర్శి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగ నాయకులు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తేవడానికి నాతోపాటు సీనియర్ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఎంతో కృషి చేశారని





దీనికి కార్యకర్తలు అండగా ఉన్నారని అప్పుడు ఉన్న సమీకరణాల ప్రకారం జనసేనకు టికెట్ కేటాయించడంతో భారీ స్థాయిలో మెజారిటీ సాధించారని అన్నారు. అధినాయకత్వం నిర్ణయం శిరసా వహించాలని కూటమి ప్రభుత్వంలో ఎవరిమీద విమర్శలు చేయరాదని అన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. నియోజక వర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు గాని కార్యకర్తలు కానీ సరైన గుర్తింపు ఉండడం లేదని అధికారులు సైతం నాయకులు పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని దీనిపై అధిష్టానం దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు తెలుగుదేశం పార్టీని విచ్ఛిన్నం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటామని మినీ మహానాడు సందర్భంగా నేతలందరూ ముక్తకంఠంతో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్యాసినాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, మనోభాక మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, అచ్చుతా పురం మండల అధ్యక్షుడు తులసీరామ్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బిమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, రాష్ట్ర, జిల్లా, నాయకులు, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కరణం రవికుమార్, ఆడారి రమణబాబు, పేయల రామకృష్ణ, దుర్గారావు, బొద్దపు రమణ, ఆదిమూర్తి, నియోజవర్గం నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత్ సైనికులకు మద్దతుగా టిడిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**ఎలమంచిలి, మే 20, ప్రభాతవార్త**
పట్టణంలోని భారత దేశ సైనికులకు మద్దతుగా ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థిరంగా ర్యాలీ నిర్వహించారు. సైనికులకు మద్దతుగా నినాదాలతో పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర కార్యనిర్వయక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు రాజన్న రమేష్ కుమార్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు




## కార్మిక సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ

**ఎలమంచిలి, మే 20, ప్రభాతవార్త:**
మున్సిపల్ కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఏఐటియుసి పిలుపుమేరకు ఎలమంచిలి పారిశుద్ధ్య కార్మికులు గ్యారేజీ వద్ద మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేసుదాసు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని ,కార్మిక చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు, సిహెచ్ వెంకటరమణ, జె వెంకటరమణ, వై దుర్గారావు, వై నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి: సిఐటియు

**ఎలమంచిలి ,మే 20 ,ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం చేయాలనుకుంటున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ నగర్ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు ఎలమంచిలి మండల కార్యదర్శి చింతకాయల శివాజీ మాట్లాడుతూ కార్మికులు ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం వాటి లో పారిశ్రామిక సంబంధాల కోడ్, వేతనాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య పని పరిస్థితిలో కోడ్ అనే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని ఈ కోడ్ లు కార్మికులకు వ్యతిరేకంగా మేనేజ్మెంట్లకు అనుకూలంగా ఉన్నాయని వీటికి ఉదాహరణ ఉత్తర్ ప్రదేశ్ లోని ఫరీదాబాద్ గ్యాస్ బ్యాంగిల్స్ వర్క్స్ యూనియన్ (సిఐటియు) చార్టెడ్ ఆఫ్ డిమాండ్స్ ఇచ్చినందుకు బిఎన్ఎస్ సెక్షన్ 111 కింద అరెస్టు చేసిన 24 రోజులు బయలు లేకుండా సెంట్రల్ జైల్లో ఉంచారని, ఈ కోడ్ లో గాని అమలు అయితే ఇంతకంటే దారుణమైన సంఘటనలతో కార్మికులు ఎదుర్కోవాల్సి వస్తుందని కావున ఈ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జానకి, వరలక్ష్మి, కొండయ్య, జ్యోతి, మనీ పాల్గొన్నారు.




## గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ మేరకు ఆటలతో చిన్నారుల్లో మానసికంగా ఎదుగుదల ఉంటుందని గ్రంథాలయాధికారి కే .జనార్ధన్ అన్నారు. నక్కపల్లి మండలం చిన్న దొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో మంగళవారము వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు పురస్కరించుకొని చిన్నారులతో చదరంగం పై ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చదరంగం ఆటలుతో పాల్గొనగా వారిలో విజేతలను ఎంపిక చేశారు. కట్టా హేమ, సర్వసిద్ధి సుష్మ, పి .లహరి ,ఉప్పల కావ్య గెలుపొందారు. విజేతలకు జూన్ 6వ తేదీన బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వి. రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



## వెలగా సురేష్ ని సత్కరించిన "తోట"

**నక్కపల్లి, ప్రభాతవార్త**
విజయవాడ సూపర్ బజార్ కి చైర్మన్ గా ఎన్నికైన వెలగా సురేష్ ను మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ,జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ మంగళవారం విజయవాడలో జరిగిన ప్రమా ణ స్వీకార కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. అనంతరం నగేష్‌ను చైర్మన్ వెలగ సురేష్,కమిటీ సభ్యులు సత్కరించారు.





## కాలువ వెంబడి చిన్నారులు వెళ్ళకుండా చూడండి..

## - ఎస్.ఐ చిన్నబాబు

**రాజవొమ్మంగి, మే 20, ప్రభాతవార్త**
చిన్నారులు కాలువలు వెంబడి వెళ్లకుండా ప్రతీ ఒక్కరూ చూడాలని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు అన్నారు. మంగళవారం వాతంగి గ్రామంలో పోలీసు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ చిన్నబాబు మాట్లాడుతూ వేసవి సెలవులు నేపథ్యంలో చిన్నారులు కాలువలు, చెరువులు వద్దకు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న రీత్యా తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు పరిశీలించు కోవాలని అన్నారు. ఆన్ లైన్ అప్పులు చేసి ఎవరూ మోసపోవద్దని అన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# 130 కిలోల గంజాయి పట్టివేత

**- ఒకరు అరెస్టు, 6.5 లక్షల విలువైన గంజాయి, కారు స్వాధీనం**

**చీడికాడ (అనకాపల్లి), మే 20, ప్రభాతవార్త**
విశ్వసనీయ సమాచారం ఆధారంగా చీడికాడ ఎస్ఐ సతీష్ మరియు అతని బృందం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో 130 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, ఒక నిందితుడిని అరెస్టు చేయడంలో విజయం సాధించారు. స్వాధీనమైన గంజాయికి మార్కెట్‌విలువ సుమారు రూ.6,50,000/ గా అంచనా. కేసు వివరాల్లోకి వెళితే... అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలోని నుండి అక్రమంగా గంజాయి తరలింపు జరగబోతున్నదన్న సమాచారం పై కె.కోటపాడు ఇన్స్పెక్టర్ గాపైడుపు నాయుడు ద్వారా సమాచారం అందగా, చీడికాడ ఎస్ఐ సతీష్ తన బృందంతో కలిసి చర్యలు చేపట్టారు. నిందితుడు కాశీ తేజ (26), బయలుపూడి గ్రామానికి చెందినవాడు, తన కారు లో గంజాయిని ఖండివరం గ్రామ శివారులో దాచి, వర్షం వలన పోలీసుల నిఘాతక్కువగా ఉంటుందన్న నమ్మకంతో తరలించేందుకు యత్నించాడు. ఈ సమయంలో పోలీసులు అతని కారును అడ్డగించి డిక్కీ లో ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌గా ఉన్న కాశీ తేజ 26 సం., లను అరెస్టు చేశారు. అయితే అతనితో పాటు పైలట్‌గా ఉన్న ముగ్గురు నిందితులు తప్పించుకొని పారిపోయారు. పోలీసులు వారి కోసం గాలింపు కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో ముందుకు వెళ్తున్న పోలీసులు ఫార్వర్డ్ లింక్స్ మరియు బ్యాక్ వర్డ్ లింకులన్నీ గుర్తించి, త్వరలో మిగిలిన నిందితుల్ని కూడా అరెస్టు చేయనున్నారని కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.పైడపు నాయుడు తెలిపారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో పాలు పంచుకున్న ఎస్సై బి.సతీష్ మరియు వారి సిబ్బందిని జిల్లా పోలీసు అధికారులు అభినందించారు.



## అనకాపల్లి మండల టిడిపి అధ్యక్షునిగా కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి)

## ఏకగ్రీవ ఎన్నిక

**అనకాపల్లి, మే 20, ప్రభాతవార్త**



మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా టీడీపీ సీనియర్ లీడర్ కర్రి వెంకట సన్యాసి నాయుడు (బాబీ)ను ఏకగ్రీవంగా మండల టీడీపీ శ్రేణులు ఎన్నుకున్నాయి.ఆయన రాజకీయ ప్రస్థానం అంచలంచెలుగా ఎదిగింది. తుమ్మపాల సర్పంచ్‌గా, అన్నపూర్ణ బ్యాంకు చైర్మన్‌తో పాటు పార్టీలో పలు పదవులు ఆయన గతంలో చేపట్టారు. మినీ మహానాడు సభలో అనకాపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేశారు. కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి) తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చేరి అంకిత భావంతో పనిచేశారు. తెలుగుదేశం అధినాయకత్వం వద్ద క్రమశిక్షణ గల నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. దీంతో ఆయనకు పలుపదవులు వరించాయి. 1990లో డిఆర్‌సిసి( రైల్వే) మెంబర్‌గా, 1992లో జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా, నియమితులయ్యారు. అలాగే 1995 నుంచి 2000 వరకు తుమ్మపాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం( అన్నపూర్ణ బ్యాంకు) అధ్యక్షునిగా పనిచేశారు. 2006 నుంచి 2011 వరకు తుమ్మపాల గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై అందరి మన్ననలు చూరగొన్నారు. అలాగే పార్టీలో పలు పదవులు నిర్వహించిన బాబి టిడిపి మండల పార్టీ అధ్యక్షునిగా నియమితులు కావడం పట్ల టిడిపిశ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అలాగే మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అంకిత భావంతో పనిచేస్తున్న వారికి తప్పకుండా పార్టీ గుర్తిస్తుందని, పదవులు వరించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ మరియు మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఆయనతో పాటు మండల ఉపాధ్యాక్షులుగా దాడి పెంటారావు, మండల ప్రధానకార్యదర్శిగా నంబారి శ్రీనులను టీడీపీ శ్రేణులు ఎన్నుకున్నారు. వీరితో పాటు మండల టీడీపీ కార్యవర్గం కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

# ప్రశాంతంగా గ్రామసభలు..

**- ఆర్అండ్ఆర్ ప్యాకేజీ జాబితా ప్రచురణ..**

**- అందరికీ న్యాయం చేస్తాం: ఆర్డీవో "వివి రమణ"**





**నక్కపల్లి, ప్రభాతవార్త**
ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా నిర్వాసితులకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంపై ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితా వివరాలపై మంగళవారం ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి. తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఆర్డీవో వివి రమణ భూసేకరణ జరిగిన మండలంలోని వేంపాడు, రాజయ్యపేట, చందనాడ, బుచ్చిరాజుపేట, డిఎల్ పురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన 735 మంది జాబితాను ప్రచురించారు. ఈ విషయంపై ఆర్డీవో వివి రమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపు చేయడం జరుగుతుందని, ఏ ఒక్కరకు అన్యాయం జరగదని, అందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే పలుసార్లు గ్రామ సభ ద్వారా తెలియజేయడం జరిగిందని చెప్పారు. ఈ గ్రామ సభల్లో లబ్ధిదారుల వివరాలను గ్రామాలవారీగా తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి వివరించారు. గ్రామ సభల్లో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు రైతులు ఉన్నారు.

# 24 గంటలలో ఉగ్గినపాలెం హత్యకేసు ముద్దాయిలు అరెస్టు

**అనకాపల్లి, మే 20, ప్రభాతవార్త :**
కశింకోట మండలం, ఉగ్గినపాలెం గ్రామంలో జరిగిన హత్యకేసులో 24 గంటలలో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు అనకాపల్లి ఇన్చార్జి డీఎస్పీ బి. మోహనరావు తెలిపారు. ఈనెల18 న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో ఉగ్గినపాలెం గ్రామానికి చెందిన పక్కుర్తి అప్పలనాయుడు (వయసు సుమారు 60) అనే వ్యక్తిని ఓమ్మి నూకరాజు మరియు అతని కొడుకు ఓమ్మి శ్రీను కలిసి కర్రలతో హింసాత్మకంగా దాడి చేసి హత్య చేశారు. ఇరు కుటుంబాలు కలిపి పెంచుతున్న సుమారు 300 గొర్రెల పెంపకంపై గతంలో నుంచే వివాదాలు కొనసాగుతుండగా, 18 న యలమంచిలి ప్రాంతం నుండి ఊరికి వస్తూ గొర్రెలను వేరు చేయడం గురించి గొడవ జరుగగా, ఓమ్మి శ్రీను పక్కుర్తి అప్పారావు తలపై కర్రతో దాడి చేసి, పక్కుర్తి రాజు కుడి బొటనవేలు గాయపరిచాడు. అదే రోజు సాయంత్రం అప్పలనాయుడు ఆయన ఇంటి వైపు వచ్చిన ఓమ్మి నూకరాజు మరియు శ్రీను ను, వారి కుమారులపైన జరిగిన దాడి విషయమై ప్రశ్నించగా ఇద్దరూ కర్రలతో తలపై, శరీరంపై విచక్షణలేకుండా దాడి చేసి, కాళ్లతో తొక్కి తీవ్రంగా గాయపరిచి అప్పలనాయుడుని చంపారు. తీవ్రంగా గాయపడిన అప్పలనాయుడుని ఏరియా హాస్పిటల్ అనకాపల్లికి తరలించగా, డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. విచారణలో ఓమ్మి శ్రీను, తన తండ్రితో కలిసి ఉద్దేశపూర్వకంగా దాడి చేసిన విషయాన్ని ఒప్పుకున్నాడు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడమైనది అని తెలిపారు. కేసు కట్టిన 24 గంటలలో ముద్దాయిలును అరెస్టు చెయ్యడంలో కీలక పాత్ర వహించిన దర్యాప్తు అధికారి అయిన సీఐ అల్లు స్వామి నాయుడుని, ఎస్ఐలు బి. లక్ష్మణరావు, పి. మనోజ్ కుమార్ లను మరియు కశింకోట పోలీసు సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.



## దాడికి పాల్పడిన సంఘటనలో నలుగురుపై కేసు నమోదు

**నక్కపల్లి, ప్రభాతవార్త**
దొంగిలించిన సెల్ ఫోను అడిగిన కారణంగా తండ్రి కొడుకుల పైన నలుగురు వ్యక్తులు దాడికి పాల్పడిన సంఘటనపై తండ్రి జీని సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. కుమార స్వామి కేసు నమోదు చేసినట్లు మంగళవారం సాయంత్రం స్థానిక విలేకరులకు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని దొంకాడ గ్రామంలో జీని సత్యనారాయణ తన కుమారులు లచ్చబాబు పెళ్లి సందర్భంగా రిసెప్షన్ ను ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్ కు లైటింగ్ ఏర్పాటు చేయడానికి వచ్చిన అదే గ్రామానికి చెందిన గుమ్మడి పోతురాజు, అయినవల్లి పొన్నరాజు, దయాసాగర్,ఈదు కిషోర్ లు కలిసి పెళ్లి కుమారుడు తండ్రి సత్యనారాయణ కుమార్తె సెల్ ఫోను పోయిందని, మీరే తీసి ఉంటారని ప్రశ్నించగా నలుగురు వ్యక్తులు ఎదురు తిరిగి దాడికి పాల్పడ్డారని, ఆ సమయంలో మధ్యలో ఉన్న తన కుమారుడు పెళ్ళికొడుకు లచ్చబాబు పైన కూడా దాడి చేశారని ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నట్లు తెలిపారు. ఆ మేరకు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.



## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి, మే 20, ప్రభాతవార్త**
అనకాపల్లి ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు అనకాపల్లి రింగురోడ్ జంక్షన్ వద్ద అంగరంగ వైభవంగా జరిపారు. ఉదయం అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో జూనియర్ ఎన్టీఆర్ పేరు మీద గోత్రనామములతో అభిషేకం జరిపించారు. తరువాత రింగురోడ్ జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కటింగ్ చేసి సుమారు 2000 మందికి భారీ అన్న సమారాధన అభిమానులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పొలిమేర నాయుడు, ఎన్టీఆర్ సేవా సమితి సభ్యులు సూరిశెట్టి రమణ కుమార్, బుద్ధ జగదీష్ గాంధీ, అల్లు సురేష్, కరణం సర్వేశ్వరరావు, సరగడం శంకర్ (కటక్), కోయిలాడ ఈశ్వర్, బొడ్డెర గిరీష్, దాడి అప్పారావు, ఉలింగల సంతోష్, సతీష్, సురేష్ మరియు విశాఖపట్నంజూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఆదిత్య, వెంకటేశ్వర్లు, మద్దాల భీమేష్, మరియు అనకాపల్లి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





## వైసీపీ నుండి జనసేనలో కి భారీగా చేరికలు..

వివరాలు 10లో..



## ప్రపంచరికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే

విశాఖలో లక్షల మందితో కలసి ప్రధాని యోగాసనాలు

జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్

వివరాలు 10లో..

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 21 మే 2025 9



## విశాఖ నగర డిప్యూటీ మేయర్‌గా

# దల్లి గోవిందరాజు

### విశాఖ జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్‌అశోక్

**విశాఖపట్నం మే 20 ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ గా కార్పొరేటర్ దల్లి గోవిందరాజు ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నిక మంగళవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి డిప్యూటీ మేయర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ మే 19వ తేదీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం జివిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సభ్యులు సమావేశం అయినప్పటికీ క్వారమ్ లేకపోవడం వలన డిప్యూటీ మేయర్ ఎన్నిక మే 20వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు వాయిదా వేసామని తెలిపారు. 20వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశ మందిరం లో ప్రత్యేక సమావేశం నిర్వహించి డిప్యూటీ మేయర్ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరాజు ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జీవీఎంసీ మేయర్

వివరాలు 10లో..

## చివరి శ్వాస వరకు దేశం పార్టీలోనే..

# మహానాడులో విజయ్ ఉద్వేగం

**నర్సీపట్నం (అనకాపల్లి), మే 20, ప్రభాత వార్త :**

తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నామని, తమ కుటుంబం చివరి శ్వాస వరకూ పార్టీతో ఉంటామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ స్పష్టం చేశారు. మంగళవారం నర్సీపట్నం లో జరిగిన మినీ మహానాడు లో ఆయన ఉద్వేగభరితంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి వచ్చిన సుమారు 4,000 మందికి పైగా కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు కీలక అంశాలపై తీర్మానాలు తీసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలని తీర్మానించామని తెలిపారు. కార్యకర్తల అంకితభావమే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీలోనే నిలకడగా కొనసాగుతున్నారని, తమ కుటుంబానికి అవినీతి రాజకీయాలకు సంబంధం లేదన్నదే ఆయన ధైర్యంగా మాట్లాడటానికి కారణమని వివరించారు. చిన్నతనం నుంచి తెదేపా జెండాను చూసే పెరిగిన తాము, చివరి శ్వాస వరకు కూడా అదే పార్టీలో ఉంటామని విజయ్ వెల్లడించారు. నర్సీపట్నం

వివరాలు 10లో..







# విశాఖలో భారీ రికవరి మేళా

- గత నెలలో నమోదైన 123 కేసుల్లో 98 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు
- 81 మంది నేరస్తులు అరెస్ట్
- రూ.1,00,53,580 లు చోరి సొత్తును స్వాధీనం
- చాట్బాట్ / సీఈఆర్ ల ద్వారా 365 సెల్ ఫోన్లను రికవరి
- పలు ప్రాంతాల్లో 482 సీసీ కెమెరాల ఏర్పాటు
- 156 అవగాహన సమావేశాల నిర్వహణ
- మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి





**(విశాఖ క్రైమ్ -ప్రభాత వార్త):**

విశాఖ నగరంలో గత ఏప్రిల్ నెలలో నమోదైన డెకాయిటీ, దోపిడీ ఇళ్ల చోరీలు, స్నాచింగ్స్, వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.. మంగళవారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.. ఈ ఏప్రిల్ నెలలో నగరంలో మొత్తం 123 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 81 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ. కోటి 53 వేల 580 లు విలువైన చోరి సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 98 కేసుల్లో 1 రోబరీ, 5 పగటిపూట ఇళ్ల చోరీలు,5 రాత్రి ఇళ్ల చోరీలు,

తరువాయి 10లో..

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దును

# స్వాగతించిన డాక్టర్ రమేష్



**విశాఖపట్నం, మే 20, ప్రభాత వార్త :**

లోప భూయిష్టమైన రైతుల పాలిట యమపాసంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను నూతన రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయటం పట్ల రిటైర్డ్ ఐఎయస్ అధికారి, పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరి డా!! పి.వి. రమేష్ హర్షాన్ని వ్యక్తం చేశారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ ఆదివారం ఉదయం విశాఖపట్నంలోని హెూటల్ దస్ పల్లా లో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి - తక్షణ కర్తవ్యాలపై జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన డా!! పి.వి. రమేష్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వం తీసుకొని వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతులలో గందరగోళ పరిస్థితి కల్పించిందని, భూ కబ్జాలు, అక్రమణకు అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వనరులను కోల్పోయిందని అన్నారు. 58 శాతం జనాభా తో 46 శాతం మాత్రమే ఆదాయాన్ని పొందినామన్నారు. 42 శాతం జనాభా గల తెలంగాణ 54 శాతం ఆదాయాన్ని పొందిందని

తరువాయి 10లో..

## ఏ వి ఎన్ కళాశాలలో మెరుగైన సదుపాయాలు కల్పనకు కృషి ఎమ్మెల్యే వంశీకృష్ణ




**విశాఖపట్నం, మే 20, ప్రభాత వార్త :**

ఏ వి ఎన్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కళాశాలలో ఎమ్మెల్యే పర్యటించారు. పేద విద్యార్థులుకు విద్య అందించే కాలేజీ ఎ వి ఎన్ కాలేజీ అని, కళాశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించుటకు, అదేవిధంగా విద్యా ప్రమాణాలు పెంపొందించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళాశాలలో కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ తో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ కళాశాల అభివృద్ధికి కావలసిన వివరాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంపొందించడంతో పాటు, కళాశాలలో సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ సింహాద్రి నాయుడు, కరస్పాండెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ భానుజీరావు ఎమ్మెల్యే దృష్టికి పలు అంశాలను వివరించారు. రానున్న రోజుల్లో కళాశాల అభివృద్ధికి కృషి

తరువాయి 10లో..

## పెంటకోట సముద్రంలో

# గల్లంతైన మృతదేహాలు గుర్తింపు.!



**(పాయకరావుపేట /నక్కపల్లి, ప్రభాతవార్త )**

పాయకరావుపేట మండలం పెంటకోట సముద్రంలో గల్లంతైన ఇద్దరు యువకులు మృతదేహాలను మంగళవారం మెరైన్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులు గుర్తించారు. సోమవారం పెంటకోట సముద్రంలో స్నానం కోసం దిగిన పాయకరావుపేట పాత హరిజనవాడకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న గంపల తరీష్ (17) పాయకరావుపేట కి చెందిన దగ్గర బంధువు బావమరిది అయినటువంటి పిల్లి అభిలాష్ (19) వీళ్లిద్దరూ సముద్రంలో స్నానానికి దిగి గల్లంతైన విషయం తెలిసినదే.! సముద్రంలో

వివరాలు 10లో..

## అధిష్టాన నిర్ణయమే శిరోధార్యము

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖపట్నం, మే 20, ప్రభాత వార్త :**

జనసేన పార్టీ శ్రేణులు పార్టీ నాయకత్వం ఆదేశాలు పాటిస్తూ ఎల్లప్పుడూ ఏకతాటి పై ఉంటుందని, అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. విశాఖ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరెడ్డి ని ప్రకటించిన నేపధ్యంలో మంగళవారం విశాఖ జనసేన పార్టీ నగర కార్యాలయం లో విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశబాబు, సుందరపు విజయకుమార్, జనసేన కార్పొరేటర్లు నగర కార్యాలయంలో సమావేశమయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నలుగురితో కూడిన సభ్యులను డిప్యూటీ మేయర్ గా పరిశీలినలో తీసుకొని, వారిలో ఫైనల్ గా ఇద్దరిలో ఒకరిని అధిష్టానం షీల్డ్ కవర్ లో పంపించారని

వివరాలు 10లో..

# నేను చంద్రబాబు ప్రొడక్ట్..

## అలా చెప్పుకోవడానికి గర్వపడతా..

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**మధురవాడ, మే 20, ప్రభాత వార్త :**

చంద్రబాబు నాయుడి ప్రోత్సాహంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన నేను ఆయన ప్రొడక్ట్ అని చెప్పుకోవడానికి గర్వపడతాను" అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. పాలనా సంస్కరణలు, అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచిన చంద్రబాబు విజన్ కు దేశమంతా హారతులు పడుతున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, చెన్నై ఎక్కడకు వెళ్లినా.. చంద్రబాబు లాంటి విజనరీ లీడర్ ఉండడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అదృష్టమని అక్కడి మిత్రులు చెబుతుంటారని అన్నారు. మధురవాడ వి కన్వెన్షన్ లో మంగళవారం జరిగిన భీమిలి నియోజకవర్గం మినీ మహానాడులో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను ఎంతగానో ఇష్టపడతానని, పేద ప్రజలకు సంక్షేమాన్ని.. మహిళలకు ఆస్తి హక్కు, సమాన అవకాశాలు కల్పించిన యుగపురుషుడని కీర్తించారు. ప్రపంచంలోనే కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన

వివరాలు 10లో..



# ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల




**విశాఖపట్నం, మే 19 ప్రభాతవార్త**

ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు ఆంధ్ర యూనివర్సిటీలో విడుదల చేశారు.

ఆంధ్ర రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశాలు నిర్వహించిన ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్ ఉన్నతాధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ పరీక్షకు 34, 131 మంది విద్యార్థులు హాజరుకాగా 32, 719 మంది విద్యార్థులు అర్హత సాధించారు. మొదటి 10 ర్యాంకులలో మొదటి ర్యాంకు విశాఖకు చెందిన ఎం మనోజ్ , అత్యధిక మార్కులు సాధించారు. తర్వాత కడపకు చెందిన సందీప్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా ఎస్ కృష్ణ సాయి, హైదరాబాద్ వల్లూరి సాయిరాం, రేవూరి మాధుర్య, షేక్ బహిరునిషా, వి అజయ్ కుమార్, బీశెట్టి హరి వెంకట ప్రసాద్, ఎస్ గణేష్ రెడ్డి, మహేంద్ర సాయి చామ సాధించారు.

## కార్మికులను 24 గంటలలో విధుల్లో తీసుకోకుంటే ఆమరణదీక్ష చేపడతా

### పీసీసీ అధ్యక్షురాలు షర్మిల




**విశాఖపట్నం, మే 20, ప్రభాత వార్త**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో విధుల నుంచి తొలగించిన 2,000 మంది కాంట్రాక్టు కార్మికులను 24 గంటల్లోగా విధుల్లోకి తీసుకోవాలని, లేకుంటే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా 21 నుంచి ఆమరణ దీక్షకు దిగుతా’ అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అల్టిమేటమ్ ఇచ్చారు. ‘ఇప్పటికే రెండు వేల మంది కాంట్రాక్టు కార్మికుల పొట్టగొట్టిన యాజమాన్యం... మరో 3,000 మందిని రోడ్డున పడేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గమని, అన్యాయాన్ని ప్రశ్నించిన కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణమన్నారు. తొలగించిన కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, రెగ్యులర్ ఉద్యోగులకు 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణం చెల్లించాలని. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించాలి. లేకుంటే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా 21 నుంచి స్టీల్ ప్లాంట్ బయటే ‘ఆమరణ దీక్ష’కు దిగుతాం’ అని తెలిపారు.

## వైసీపీ నుండి జనసేనలోకి భారీగా చేరికలు..



**ఎలమంచిలి, మే 20, ప్రభాతవార్త:**

నియోజవర్గం అచ్చుతాపురం ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం వైసీపీ నుండి జనసేన పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అచ్చుతాపురం ఆవరాజ్యం పంచాయితీ జేపీ అగ్రహారం గ్రామానికి చెందిన 80 మంది వైకాపా నాయకులు కార్యకర్తలకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు గత ఎన్నికల్లో వైకాపాకు జగన్ కు బుద్ధి చెప్పిన వైకాపా నాయకులు మాటతీరు మారలేదన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైకాపా నుండి భారీగా జనసేనలోకి చేరుతున్నారని అన్నారు. త్వరలో నియోజవర్గంలో వైకాపా ఖాళీ కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దును స్వాగతించిన డాక్టర్ రమేష్

(7వ పేజీ నుంచి తరువాయి)

తెలిపారు. అభివృద్ధి కి కేంద్రమైన హైదరాబాద్ ను కోల్పోయినామన్నారు. వీటి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణాది రాష్ట్రాలలో కల్లా అతి తక్కువ తలసరి ఆదాయం గల రాష్ట్రంగా మారిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో అతి తక్కువ పట్టణీకరణ జరిగిన రాష్ట్రంగా వుందన్నారు. భారత దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో వ్యవసాయ రంగ వాటా 20శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్ లో 38 శాతం వుందన్నారు. నూతన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అప్పులు దాదాపు 10 లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయని ప్రకటించిందని తెలిపారు. ఇవి గాక మరో రెండు లక్షల కోట్లు రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటి ఇచ్చిందని, ప్రభుత్వ రాబడిని , ఆస్తుల ను సహితం తాకట్టు పెట్టి ఋణాలు పొందారని తెలిపారు. సామాజిక, సాంస్కృతిక రంగాలు అభివృద్ధి చెందితేనే ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందన్నారు. 1990లో ఇండియా, చైనా దేశాల తలసరి ఆదాయం సమానంగా ఉంటే నేడు చైనా మన కన్నా ఐదు రెట్లు అధికంగా తలసరి ఆదాయం కల్గి వుందన్నారు. భారత జనాభాలో 35 సంవత్సరాల లోపు వారు 65 శాతం ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 33 శాతం బాలికలు పౌష్టిక ఆహార లేమితో బాధపడుతున్నారని, 12 శాతం నిరుద్యోగిత కొనసాగుతుందని తెలిపారు. చిన్న పరిశ్రమలలో ఉత్పాదకతను పెంచడానికి, వ్యవసాయ రంగంలో ఉత్పాతకతను పెంచడానికి కృషి జరగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని ధనవంతులు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు పెడుతున్నారని, వారందరూ ఆంధ్రప్రదేశ్ లో కూడా పెట్టుబడులు పెట్టే వాతావరణాన్ని కల్పించాలన్నారు. మంచి విద్య, వైద్య సదుపాయాలు కల్పనకు ప్రయత్నాలు ముమ్మరంగా జరగాలన్నారు. పరిపాలన, అధికార వికేంద్రీకరణ జరగాలన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు రాష్ట్రానికి రప్పించుకోవాలని, ఆయా ప్రాజెక్టులకు కావలసిన భూమి, నగదు వాటాను చెల్లించి ప్రాజెక్టులను, స్కీంలను రాష్ట్రానికి తెప్పించుకోవాలన్నారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టిసిపేషన్ భావన మంచిదని, దీని అమలు కోసం ఐక్యంగా కృషి జరగాలన్నారు, ఎన్ ఆర్ ఐ, సి ఎస్ ఆర్ ఫండ్స్ ల ను వినియోగించుకొని సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసుకోవాలని, స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక్క శాతం ధనవంతుల చేతిలో 40 శాతం ఆస్తులు ఉన్నాయని కింద ఉన్న 50 శాతం ప్రజల చేతుల్లో 14శాతం ఆస్తులు మాత్రమే ఉన్నాయన్నారు. ఇలాంటి అసమానతలను తగ్గించడానికి ఆస్తులపై, సంపదలపై పన్నులు విధించి, సంక్షేమ కార్యక్రమాలను పేదలకు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దూర విద్యా కేంద్రం పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ పి హరి ప్రకాష్, పూర్వ వైస్ ఛాన్సలర్స్ ఆర్. సుదర్శన్ రావు, ఎస్. రామ క్రిష్ణారావు, ప్రొఫెసర్ అవధాని, ప్రొఫెసర్ మురళీకృష్ణ, ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు, డా. గంగా రామ్, మారుపల్లి పైడ రాజు, రామారావు, హౌనాక్, ప్రగడ వాసు తదితరులు ప్రసంగించారు.

## అధిష్టాన నిర్ణయమే శిరోధార్యము

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

(7వ పేజీ నుంచి తరువాయి)

తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పార్టీ అధిష్టానం ఆదేశాలను గౌరవిస్తూ, పార్టీ నిర్ణయం శిరోధార్యంగా , పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం అక్కడ నుండి జీవీఎంసీ కి బయలుదేరారు, ఈ రోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విశాఖనగర జనసేనపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రమేష్ బాబు, విజయకుమార్ సమక్షంలో కేక్ ను కట్ చేశారు, శివప్రసాద్ కి, ఎమ్మెల్యే లు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు, అలాగే 39 వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షులు మైలపల్లి చిన్న కి అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా జనసేన పార్టీ నగర కార్యాలయం లో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ దూస్సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేసారు,

## తెలుగు ప్రజల ఆశా జ్యోతి ఎన్ టి అర్.రంపచోడవరం

# మినీ మహానాడు విజయవంతం

**11 మండలాల నుంచి తరలివచ్చిన నాయకులు- కార్యకర్తలు.**
**నియోజకవర్గ సమస్య లపై తీర్మానం.ప్రజలకు నిత్యం అండగా ఉంటా.యం యల్ ఏ శిరీష**





**చింతూరు/రంపచోడవరం మే 20 ప్రభాతవార్త.**

రంపచోడవరం కేంద్రం గా మంగళవారం నిర్వహించిన టీ డి పి మిని మహానాడు విజయవంతం అయింది.యం ఎల్ ఏ మిరియాల శిరీష, తెలుగు యువత అధ్యక్షులు మఠం భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 11మండల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చారు. తెలుగు ప్రజల ఆశా జ్యోతి నందమూరి ఎన్ టి అర్ విగ్రహానికి యం ఎల్ ఏ దంపతులు పూలమాల వేసి నివాళి అర్పించారు. రంపచోడవరం నుండి వేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.సభ వేదిక వద్ద యం ఎల్ ఏ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. యం ఎల్ ఏ భర్త మఠం భాస్కర్ రక్త దానం చేశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు మినీ మహానాడులో తీర్మానం చేసి కడపలో జరిగే మహానాడులో అందజేస్తామని వేదికపై ప్రకటించారు.ముఖ్యంగా అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రం దూరం, భారంగా మరిందని, పోలవరం ముంపు ప్రాంతాలను కలిపి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలనీ తీర్మానించారు. పోలవరం చివరి గ్రామసభ జరిగిన తేది 29.04.2025 నాటికీ



18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడికి అర్ అండ్ అర్ చెల్లించాలని తీర్మానించారు.పోలవరం ముంపు గ్రామాలన్నింటిని ముంపు గ్రామాల జాభితాలో చేర్చాలని నాయకులు కోరారు.మహానాడు ను ఉద్దేసించి యం ఎల్ ఏ మాట్లాడుతూ మహానాడు తరువాత పల్లె నిద్ర చెపడుతామని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామాని, ప్రజా సమస్యలు అన్ని పరిష్కారం చేస్తామని, తీర్మానం చేసిన అన్ని సమస్యలు ముఖ్య మంత్రి దృష్టిలో పెడతామని, పోలవరం నిర్వసితులకు అండగా ఉంటామని అన్నారు. స్థానిక సంస్థ ల ఎన్నికల్లో గేలుపుపే లక్ష్యంగా అందరూ పని చేయాలనీ ఆమె పిలుపు నిచ్చారు. గిరిజన ప్రాంతల్లో అభివృద్ధికి బాటలు వేసింది టీ డి పి అని, గిరిజన ప్రాంతల్లో విద్య, వైద్యం టీ డి పి ప్రభుత్వం వచ్చిన తరువాతే గిరిజనులకు అందుబాటులోకి వచ్చిందాని, గత ఎన్ టి అర్ పాలను నాయకులు గుర్తు చేశారు.గత ప్రభుత్వ పాపల నుంచి ఇంకా బయట పడాల్సి ఉందని, అన్ని సమస్యలు పరిష్కరం అవుతాయని, పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి ఒక్కడిని గుర్తిస్తామని, ప్రతి ఒక్కరిలో పసుపు రక్తం ప్రవహిస్తుందని, కార్యకర్తలే పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు.ఈ కార్యక్రమములో జి సి సి డైరెక్ట్ గొర్ల సునీత,మాజీ యం యం ఏ బాబు రమేష్, సీతంసెట్టి శ్రీనివాస్, సీనియర్ టీ డి పి నాయకులు దుంతులూరి శివాజిరాజు, అడబాల బాపిరాజు, నియోజకవర్గం పరిశీలకుడు చెల్లు బోయిన శ్రీనివాస్,ప్రముఖ ఆయుర్వేదిక్ వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్,కరక రమణ,11మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## చివరి శ్వాస వరకు దేశం పార్టీలోనే..

# మహానాడులో విజయ్ ఉద్వేగం

(7వ పేజీ నుంచి తరువాయి)




అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. పది నెలల వ్యవధిలో 117 కోట్ల రూపాయలు నిధులను నియోజకవర్గానికి తీసుకురాగలిగారని, అంటే నెలకు సగటున 9 కోట్ల రూపాయలు తీసుకొచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. విద్య, వైద్య, మౌలిక వసతుల కల్పనలో నర్సీపట్నాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే కార్యకర్తలపై దాడులు చేస్తారన్న అర్థంలేని ప్రచారం జరుగుతోందని, అది పూర్తిగా అసత్యమని విమర్శించారు. గత పాలనలో లిక్కర్ రంగంలో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. పార్టీకి నిస్వార్థంగా సేవ చేసే కార్యకర్తలకు గుర్తింపు లభించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఫోటోలు ప్రతి కార్యక్రమంలో ఉండాలన్నారు. అనకాపల్లి జిల్లా తెదేపా అధ్యక్షుడు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన కార్యకర్తలు ఉన్న నియోజకవర్గం నర్సీపట్నమేనని పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 50,000కు పైగా సభ్యత్వాలను నమోదు చేశామని చెప్పారు. కార్యకర్తల త్యాగంతో పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియంత పాలనలో మాట్లాడే అవకాశం లేకపోయిన సమయంలో, తెదేపా పార్టీకి పునర్వైభవం తీసుకువచ్చిన ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడుదేనని కొనియాడారు. మూసివేసిన అన్న క్యాంటీన్లను మళ్లీ ప్రారంభించామని, సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో బూత్ స్థాయిలో మెజారిటీ సాధించిన ఇంచార్జులకు, పార్టీ కోసం పాటుపడిన సీనియర్ కార్యకర్తలకు ఘన సత్కారం అందజేశారు. 80 సంవత్సరాలు దాటి కూడా చురుకుగా పనిచేస్తున్న వారికి గౌరవ సన్మానాలు చేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుంచుకుంటుందని చరిత్రలో ఇది మొదటిసారి కష్టపడ్డ కార్యకర్తని సన్మానించుకోవడం అని విజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డ్ కౌన్సిలర్ రాజేష్, పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, కాశీనాయుడు, మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, ఎర్రపాత్రుడు, అడిగర్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేను చంద్రబాబు ప్రొడక్ట్.. అలా చెప్పుకోవడానికి గర్వపడతా..

(7వ పేజీ నుంచి తరువాయి)

మొట్టమొదటి రాజకీయ పార్టీ టీడీపీ అన్నారు. యువ నాయకుడు లోకేష్ ఇచ్చిన స్ఫూర్తితో కోటి సభ్యత్వాల మార్కును సాధించడం రాజకీయ చరిత్రలో అరుదైన అంశమని తెలిపారు. లక్ష సభ్యత్వాలతో రాష్ట్రంలో టాప్ 10 లో భీమిలి కూడా ఉండడం వెనుక గంటా రవితేజ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. అత్యధిక మెజారిటీ ఇచ్చిన భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. అనంత పద్మనాభస్వామి ఆలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణం.. సింహాచలం దేవస్థానం నిర్మాణాల క్రమబద్ధీకరణ.. వంటి దీర్ఘకాలిక అంశాలను పరిష్కరిస్తానని తెలిపారు. అప్పులతో రాష్ట్రాన్ని అప్పజెప్పినప్పటికీ.. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ప్రాధాన్య క్రమంలో నెరవేరుస్తూ వస్తున్నామని గంటా చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల భర్తీలో న్యాయం చేస్తామన్నారు. ఒక కార్యకర్తకు ఒక పదవి.. వంటి నిబంధనలను అనుసరించి ఎంపిక చేసిన కొత్త కమిటీలను తొందర్లోనే ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. రూ. 2 వేల పెన్షన్ ను రూ. 3 వేలు చేయడానికి వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ల సుదీర్ఘ సమయాన్ని తీసుకుందని, కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 3 వేల పెన్షన్ ను రూ. 4 వేలు చేసిందన్న విషయాన్ని గుర్తు పెట్టుకుని మాట్లాడాలని ఆ పార్టీ నాయకులకు సలహా ఇచ్చారు. యువ నాయకుడు గంటా రవితేజ మాట్లాడుతూ టీసీఎస్, గూగుల్, అదానీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ సంస్థలను భీమిలి నియోజకవర్గానికి తీసుకు వస్తున్న ఐటీ శాఖ మంత్రి లోకేష్.. ఆ సంస్థల ఉద్యోగాల్లో స్థానిక యువతకు ప్రాధాన్యమిచ్చేలా చూడాలని కోరారు. యువత భవిష్యత్ కోసం నిరంతరం ఆలోచించే లోకేష్ నాయకత్వంలో పని చేయడం అదృష్టమన్నారు. పార్టీ పరిశీలకుడైన డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశానికి భీమిలి కంచుకోటని, లక్షకు పైగా సభ్యత్వాలు నమోదు చేయడమనేది సామాన్యమైన విషయం కాదన్నారు. 6 వ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పి.వి.నరసింహం, మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, గంటా అప్పలకొండ, లొడగల అప్పారావు, జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, డి.ఎ.ఎన్.రాజు, కోరాడ రమణ, బి.ఆర్.బి. నాయుడు, జీవన్ కుమార్, గాడు అప్పలనాయుడు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచరికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే

## విశాఖలో లక్షల మందితో కలసి ప్రధాని యోగాసనాలు

### జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్

**విశాఖపట్నం, మే 20, ప్రభాత వార్త :**

ప్రపంచ రికార్డు సృష్టించేలా విశాఖ లో అంతర్జాతీయ యోగా డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విశాఖ లో లక్షలాదిమంది తో ప్రధాని మోడీ యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ గా గుర్తించి కార్యక్రమాల రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులలో కార్యక్రమాల నిర్వహణ, ప్రజలు, అధికారుల భాగస్వామ్యంతో ఈ నెల 21న %=ఖ% బీచ్ వద్ద ప్రాథమిక వేడుకలు జరుపుతున్నట్లు తెలిపారు. ఆర్‌కె బీచ్ నుంచి భీమిలి వరకు సముద్ర తీరం పొడవునా యోగా డే నిర్వహణ కార్యక్రమాలు చేపడుతున్న తెలిపారు. జూన్ 21 విశాఖలో ప్రధాని పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు “యోగా మంత్” పాటించాలని, ఈ నెల రోజులు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలన్నారు. ఇందుకోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. “‘యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్’ ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా ప్రభుత్వం తీసుకున్నదని, అందువల్ల జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆర్ కె బీచ్‌లో దేశప్రధాని కార్యక్రమం, ప్రజల పాల్గొనే ప్రాంతాల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి పార్క్ హెటల్ వరకు, అదే విధంగా పార్క్ హెటల్ నుండి భీమిలి బీచ్ రోడ్ వరకు సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆర్కే బీచ్, రుషికొండ, స్కూల్స్, క్రికెట్, పోలీస్, స్పోర్ట్స్, నావీ ప్రాంగణాలతో పాటు పలు ఖాళీ ప్రదేశాలను యోగా నిర్వహణకు గుర్తించడం జరిగిందన్నారు. యోగా దినోత్సవాన్ని ప్రకటించి 10 ఏళ్లు పూర్తియిన సందర్భంగా, ప్రధాని పాల్గొనే 11వ అంతర్జాతీయ యోగ డే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని సూచించారు. 2023లో సూరత్‌లో 1.53 లక్షల మందితో ఒకే చోట అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపి వరల్డ్ రికార్డ్‌ను సాధించింది. సూరత్ తరహాలో విశాఖలోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించి... ఈసారి ఆ రికార్డును తిరగరాయాలని, అందుకు అధికారులు ప్రతిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో 2.50 లక్షల మందిని భాగస్వామ్యం చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్ల సమన్వయంతో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు అక్కడ నుంచి విజయనగరం జిల్లా మీదుగా శ్రీకాకుళం వరకు సుమారు 5 లక్షల మందిని భాగస్వామ్యం చేస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిసిపి లు మేరీ ప్రశాంతి, అజిత, రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో పాటు జిల్లా అధికారులు, యోగా టీచర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశాఖ నగర డిప్యూటీ మేయర్‌గా దల్లి గోవిందరాజు

(7వ పేజీ నుంచి తరువాయి)

ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థిగా బి-ఫారమ్ టికెట్ 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరాజు సమర్పించారని, దల్లి గోవిందరాజు ను డిప్యూటీ మేయరు అభ్యర్థిగా విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) ప్రతిపాదించగా, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు బలపరిచారని, ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు మొత్తం 59 మంది హాజరు కాగా డిప్యూటీ మేయర్ ఎన్నికకు సరిపోయిన క్వారమ్ ఉన్నందున మరో అభ్యర్థి పోటీలో లేనందున డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరాజు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతరం డిప్యూటీ మేయరు గా దల్లి గోవిందరాజు చే ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి ప్రమాణా స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కూటమి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, కొణతాల రామక్రిష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, పి.గణబాబు, గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కార్పొరేటర్లు, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, అధికారులు, సిబ్బంది నూతన డిప్యూటీ మేయర్ కు పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## విశాఖలో భారీ రికవరి మేళా

(7వ పేజీ నుంచి తరువాయి)

10 స్నాచింగ్లు, 54 మోటార్ సైకిల్ దొంగతనాలు 23 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్లు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా ఏప్రిల్ నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 482 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 156 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు.. అలాగే చాట్బాట్ / సీఈఆర్ ల ద్వారా దొంగిలించబడిన కోల్పోయిన మొబైల్స్ ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.54.75 లక్షలు విలువజేసే 320 సెల్ ఫోన్లను రికవరి చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరి రూ.8.63 కోట్లు విలువజేసే 5754 మొబైల్ ఫోన్లను రికవరి చేసినట్టు తెలిపారు..

## పెంటకోట సముద్రంలో

### గల్లంతైన మృతదేహాలు గుర్తింపు.!

(7వ పేజీ నుంచి తరువాయి)

స్నానం చేస్తుండగా పిల్లీ అభిలాష్ అనే వ్యక్తి స్నానం చేస్తూ ఒక్కసారిగా కెరటాల ఉధృతికి సముద్రంలోకి జారి పడిపోవడంతో,అతన్ని రక్షించడానికి గంపల తరీష్ అనే వ్యక్తి లోపలికి వెళ్లి రక్షిద్దాం అనుకొని ప్రయత్నించగా అతను కూడా సముద్రంలోకి వెళ్లి ఇద్దరు కెరటాలు దాటికి కొట్టుకుపోయారు. ఈ విషయం తెలుసుకున్న మెరైన్ సిఐ మురళి, మెరైన్ పోలీసులతో పాటు సిఐ అప్పన్న లు కలిసి స్విమ్మర్స్ సహాయంతో గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టారు. ఎట్టకేలకు మంగళవారం గల్లంతైన ఇద్దరు యువకుల మృతదేహాలను గుర్తించారు. గుర్తించిన మృతదేహాలను నక్కపల్లి 50 పడకల ఆస్పత్రికి తరలించారు. బిడ్డల మృతదేహాలు చూసిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరును విలపించారు. వారిని ఓదార్చడం ఎవరి తరము కాలేదు. పాయకరావుపేట సీఐ అప్పన్న బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ గాలింపు చర్యలో ముమ్మరంగా శ్రమించిన మెరైన్ పోలీసులు, స్థానిక పోలీసులు గజ ఈతగాళ్లను అభినందించారు.

## ఏ వి ఎన్ కళాశాలలో మెరుగైన సదుపాయాలు కల్పనకు కృషి

### ఎమ్మెల్యే వంశీకృష్ణ

(7వ పేజీ నుంచి తరువాయి)

చేస్తానని, ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో టిడిపి, జనసేన, బిజెపి ,శ్రేణులు స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం శ్రీ సైదన్న తాత మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు కొత్త జాలరి పేట లో జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు . కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**

లాసన్స్ బే కాలనీ బ్రాంచ్, డి.నెం.4-46-11(2), క్రింద అంతస్తు, జికె మాన్షన్ మెయిన్ రోడ్డు, పెదవాల్తేరు జంక్షన్, విశాఖపట్నం-530017. ఫోన్: 0891-27269417/2727088

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత'లు:** శ్రీ ఎల్లుమహంతి కిరణ్ కుమార్ పాత్రో (ఋణగ్రహీత), తండ్రి : వైఎస్ఎన్ పాత్రో, ఇ.నెం.40-245, రాఘవేంద్ర నగర్, హనుమాన్ గుడి దగ్గర, హెచ్‌బి కాలనీ, మౌలాలి, మల్కాజ్‌గిరి మండలం, మేడ్చల్ జిల్లా, తెలంగాణ - 500040. **వేరొక చిరునామా:** శ్రీ ఎల్లుమహంతి కిరణ్ కుమార్ పాత్రో (ఋణగ్రహీత), తండ్రి : వైఎస్ఎన్ పాత్రో, ఫ్లాట్ నెం.201, మొదటి అంతస్తు, "హనీ గ్రూప్ - శ్రీనివాసం" అపార్ట్‌మెంట్, ప్లాట్ నెం.లు 117 & 118, దుప్పిటూరు గ్రామం & పంచాయితీ, అచ్యుతాపురం మండలం, విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 531011.

**విషయము:** బ్యాంక్ ఆఫ్ బరోడా, లాసన్స్ బే కాలనీ బ్రాంచి, విశాఖపట్నం వారు మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - బ్యాంక్ ఆఫ్ బరోడా హోమ్‌లోన్ ప్రకారం టెర్మ్ లోన్ - 55860600000618 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా **తేది.06-05-2025న** మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.30-04-2025** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.06.05.2025** నాటికి **రూ.25,01,122/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఒక వేయి నూట ఇరవై రెండు రూపాయలు మాత్రమే) + **వర్తించని వడ్డీ రూ.4,461.80 పై** (అక్షరాల నాలుగు వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయల ఎనభై పైసలు మాత్రమే) + **అన్ సర్వీస్డ్ వడ్డీ రూ.69,757.19 పై** (అక్షరాల అరవై తొమ్మిది వేల ఏడు వందల యాభై ఏడు రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) + **కాంపౌండింగ్ వడ్డీ రూ.178/-** (అక్షరాల నూట డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) + **తేది.07.05.2025 నుండి వర్తించని వడ్డీ** మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, యలమంచిలి రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, అచ్యుతాపురం మండలం, దుప్పిటూరు గ్రామం & పంచాయితీ, సర్వే నెం.61/2, 67, 68/1, 68/2 లోని ఎల్.పి.నెం.03/2014, తేది.03-04-2014 ప్రకారం వుడా ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ ప్లాట్ నెం.లు 117 & 118లలో 754.66 చ॥గ॥లు లేదా 630.97 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 65.08 చ॥గ॥లు లేదా 54.04 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "హనీ గ్రూప్ - శ్రీనివాసం" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు (ఈస్ట్ ఫేసింగ్) నందు 1520 చ॥అ॥లు (ప్లింత్ ఏరియా 1216 చ॥అ॥లు + కామన్ ఏరియా 304 చ॥అ॥లు, మరియు కార్పెట్ ఏరియా 1064 చ॥అ॥లు) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.201. **మొత్తం స్థలమునకు హద్దులు: తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.116 & 119. **కొలతలు : తూర్పు నుండి పడమర (ఉత్తరం వైపు):** 120.00 అ॥లు లేదా 36.58 మీ॥లు, **తూర్పు నుండి పడమర (దక్షిణం వైపు):** 120.00 చ॥అ॥లు లేదా 36.58 మీ॥లు, **దక్షిణం నుండి ఉత్తరం (తూర్పు వైపు):** 56.6 అ॥లు లేదా 17.25 మీ॥లు, **దక్షిణం నుండి ఉత్తరం (పడమర వైపు):** 56.6 అ॥లు లేదా 17.25 మీ॥లు,, **మొదటి అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం.201కు హద్దులు: తూర్పు** : ఓపెన్ టు స్కై, మెట్లు మరియు కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

తేది : 06-05-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

## విశాఖ జిల్లా మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్‌గా తమ్మినేని పద్మజ

**మాధవధార, మే 20, ప్రభాతవార్త**



విశాఖ జిల్లా మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తమ్మినేని పద్మజ నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు. భారతీయ జనతా పార్టీలో సుదీర్ఘ కాలం పాటు ఆమె అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. డ్వాక్రా మహిళలకు అండగా ఉంటూ మహిళలకు రుణాలు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా 51వ వార్డు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పనిచేశారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. తమకు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గా నియమించిన ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజుకు, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిప్యూటీ మేయర్‌కు గంటా అభినందనలు

**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త**



డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన దల్లి గోవిందరెడ్డిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. జనసేన తరపున 62 వ వార్డు నుంచి గెలుపొందిన గోవిందరెడ్డి మంగళవారం కౌన్సిల్ హాల్లో జరిగిన ఓటింగ్ లో విజయం సాధించిన విషయం విదితమే. ఎన్నిక ప్రక్రియ పూర్తయిన తర్వాత తన వద్దకు వచ్చి కృతజ్ఞతలు చెప్పిన గోవిందరెడ్డికి ఈ సందర్భంగా గంటా శుభాభినందనలు తెలుపుతూ.. జీవీఎంసీ అభివృద్ధికి కృషి చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

## మాజీ సిఎం జగన్మోహనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గుడివాడ అనూష లతీష్ కుటుంబం

**గాజువాక, మే 20, ప్రభాతవార్త**



తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమావేశం సందర్భంగా మంగళవారం జీవీఎంసీ 68వ వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ కుటుంబం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు సమస్యలు జగన్ దృష్టి కి తీసుకెళ్లినట్లు లతీష్ తెలిపారు.

## ముంచంగిపుట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరి మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు - ప్రాణాలతో బయటపడ్డ ఐదేళ్ల చిన్నారి**

**ముంచంగిపుట్టు, మే 20, ప్రభాతవార్త**







అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్టు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో మంగళవారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఐదేళ్ల చిన్నారి ప్రాణాలతో బయటపడింది. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయితీ పరిధిలో గల అల్లంగిపడ గ్రామానికి చెందిన కుయిలంగి నీలంబరం, అతని భార్య అనురాధ, కుమార్తె ఐదేళ్ల చిన్నారి అమృతలు కలిసి ద్విచక్ర వాహనంపై మంగళవారం ఉదయం మండల కేంద్రంలో సర్టిఫికెట్ ల పనుల నిమిత్తం వచ్చి పనులు ముగించుకుని తిరిగి సాయంత్రం 4:30 గంటల సమయంలో గ్రామానికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఇదిలా ఉండగా... పెదబయలు మండలం బొండపల్లి పంచాయితీ గ్రామానికి చెందిన పలాసి పూర్ణ, బాణాల వెంకటేశ్వరరావులు మాకవరం నుండి ద్విచక్ర వాహనంపై ముంచంగిపుట్టు వస్తున్న సమయంలో మార్గమధ్యలో కించాయిపుట్టు గ్రామ సమీపంలోని మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొట్టడంతో అల్లంగిపడ గ్రామానికి చెందిన కుయిలంగి నీలంబరం సంఘటన స్థలంలోనే మృతి చెందగా అతని భార్య అయిన అనూరాధకు తీవ్ర గాయాలయ్యాయి. అయితే ఈ ఘటనలో నీలంబరం కుమారై అయిన ఐదేళ్ల చిన్నారి అమృతకు మాత్రం ఎటువంటి గాయాలు కాకుండా ప్రాణాలతో బయటపడింది. మరో ద్విచక్ర వాహనాన్నీ నడుపుతున్న పెదబయలు మండలం బొండపల్లి గ్రామానికి చెందిన పలాసి పూర్ణకు తీవ్ర గాయాలు కాగా, ద్విచక్ర వాహనం వెనుక వైపు ఉన్న వెంకటేశ్వరరావుకు ఎడమ తొడ భాగం విరిగిపోయి తీవ్ర గాయాలు పాలయ్యాడు. స్థానికులు మృతుని బంధువులు క్షతగాత్రులను హుటాహుటిన అంబులెన్స్ లో మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యాధికారిణి ధరణి, వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం బాధితులను పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ద్విచక్ర వాహనాల ఘటనలో మృతి చెందిన నీలంబరం మృతదేహాన్ని మార్చురులో భద్రపరిచారు.

## అంతర్జాతీయ యోగా డే ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, మే 20, ప్రభాతవార్త**



జూన్ 21న అంతర్జాతీయ యోగ డే పురష్కరించుకుని యోగాంధ్ర 2025లో భాగంగా ఈ నెల 21 నుండి వచ్చే నెల 21 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగ ప్రాక్టీసు చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. వివిధ కేటగిరీల ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఎస్ హెచ్ జి లు, తదితరులతో యోగ చేయి0చాలన్నారు. రేపు బుధవారం కర్టెన్ రైజర్ గా జిల్లా ప్రధాన కేంద్రంలో యోగ నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ప్రముఖ పర్యాటక కేంద్రాలు, ఇతర ముఖ్య కేంద్రాలలో యోగ జరగాలని సూచించారు. ఈ నెల 21 న యోగ శిక్షణ మాస్టర్ ట్రైనీలను గుర్తించి శిక్షకులకు శిక్షణ ఇవ్వాలని, వారి ద్వారా అందరికీ శిక్షన అందించాలని ఆదేశించారు. అందుకు సంబంది0చి ఏర్పాటు చేసిన పోర్టల్ లో అందులో వివరాలు అప్ లోడ్ చేయాలన్నారు. ఈ నెల 21 నుండి 27వరకు శిక్షణలు పూర్తి చేయాలని, 28 నుండి జూన్ 03 వరకు, మండల స్థాయిలో, జూన్ 04 నుండి 10 వరకు గ్రామ స్థాయిలో శిక్షణలు పూర్తి చేయాలని, యోగాకు సంబంధించి వివిధ అంశాలలో పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో వర్చువల్ విధానంలో జేసి, ఐటిడిఎ పిఒ డా. ఎంజే అభిషేక్ గౌడ, కె. సింహాచలం, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఎంపిడిఓలు పాల్గొనంగా కలెక్టరేట్ నుండి సిపిఒ ఎస్ఎస్ఆర్ పట్నాయక్, ఎపి ఎస్ డి పి ఎస్ కన్సల్టెంట్ డి సాయి బొంది, జిల్లా వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులు ఎస్ఎస్ బి నంద్, ఎం. నరశింహులు, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, గిరిజన సంక్షేమ డిడి ఎల్. రజని, డివిజినల్ పంచాయతి అధికారి పి.ఎస్ కుమార్, డిఆర్డిఎ పిడి వి. మురళి, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజినీరింగ్ అధికారి కె. జవహర్ కుమార్ తదితరులు ప్పల్గొన్నారు.

## అభివృద్ధి కూటమి వంతు.. అరాచకాలు వైసిపి తంతు..!

***- రూ.10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభంలో జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్***

**కొయ్యూరు, మే 20, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వం లక్ష్యయమైతే, అరాచకాలు చేయడం వైసీపీనేతల ధ్యేయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని రేవళ్లు పంచాయతీ, రేవళ్లు కొలనీ, శాంతి నగరం గ్రామాల్లో రూ. 10 లక్షల నిధులతో నిర్మించిన 300 మీటర్ల పొడవు గల సీసీ రోడ్లును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రన్న బాట పేరుతో గ్రామ గ్రామాన సిసి రోడ్లు నిర్మించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువతకు ఆయన చేతుల మీదుగా వాలీబాల్ కిట్లు అందించారు. అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడిపోయిన చిన్న, రేవళ్లు పంచాయతీ సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు, ఐటిడీపీ ఇంచార్జ్ కురుజు శ్రీను బాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, మేడిపోయిన సత్తిబాబు, మట్టపర్తి అప్పలరాజు, బేతాళ అప్పారావు, స్వామి, బాచి, వార్డు మెంబర్ పద్మ, పండు, కాంట్రాక్టర్ జలుమూరి చంద్ర, జలుమూరి త్రిమూర్తులు, వి ఆర్ పి బెన్నమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.



# సమ్మెకు దిగిన ఉక్కు కాంట్రాక్టు కార్మికులు

**- తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధులలోకి తీసుకోవాలి**

**గాజువాక,మే 20,ప్రభాతవార్త**



ఉక్కులో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధులలోకి తీసుకోవాలని, ఉక్కు ప్రైవేటికరణ ను ఆపాలంటూ విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం 6 గంటల షిఫ్టు కార్మికులు హాజరు కాలేదు. తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ హెచ్ఓడి డిపార్ట్మెంట్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో అఖిల పక్ష కార్మిక సంఘాల పిలుపుమేరకు జరిగిన సమ్మెలో సమ్మెతో చావో రేవో తేల్చు కోవాలని తెగబడిన కార్మిక సంఘాల నేతలను అదుపు చేసేందుకు పోలీసులు భారీగా మోహరించారు. ఉక్కులోకి అడ్డదారిలో హాజరవుతున్న కార్మికులను అడ్డు కుంటున్నారన్న సాకుతో నలుగురు కాంట్రాక్టర్ కార్మిక సంఘాల నేతలను స్టీల్ ప్లాంట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జోరు వానలో సైతం కార్మికులు లెక్క చేయకుండా సమ్మెలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ ముఖద్వారం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 1559వ రోజుకు చేరాయి. సమ్మె కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గాజు వాక సౌత్ సబ్ డివిజన్ పోలీ సులు భారీగా మోహరించారు. స్టీల్ ప్లాంట్ బి.సి గేటు, మెయిన్ గేటుల వద్ద భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ యాజమాన్య నిరంకుశ వైఖరిపై మండి పడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం, షాకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా దుయ్యపట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీ కరణ నుంచి కాపాడుకోవడం కార్మికుల జీవన్మరణ సమస్యగా మారిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ దేశానికి ఆదాయాన్నిస్తూ లాభాలు అందిస్తుందని అందుకే ఈ ప్లాంట్ ను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని కేంద్రం చూస్తుందని మండిపడ్డారు. దేశంలోని అన్నికార్మికసంఘాల ఐక్యతతో ఉద్యమాన్నిఉదృతం చేస్తామని, పాలకుల నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మిక పోరాటం సాగుతుందన్నారు. జీవనోపాధిని మింగేస్తూ ఆర్థిక ఇబ్బందులను సృష్టించి కార్మికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే చర్యలకు ప్రభుత్వ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపులు ఆపాలని, కార్మికుల, నాయకుల సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు, వార్నింగ్ లెటర్లు రద్దు చేయాలని, స్టీల్ కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ ధోరణి విడనాడాలని లేనియెడల చావోరేవో తేల్చుకుంటామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు కార్మికుల సంఘాల నాయకులు మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ, నీరుకొండ, గంగారాం, కార్మికులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫర్మేటివ్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్ ఆవశ్యకతపై నగర మేయర్ సమీక్ష

**విశాఖపట్నం, మే 20, ప్రభాతవార్త**



నగరంలో విపత్తులు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్ట నివారణకు ఎలా చర్యలు చేపట్టాలనే అంశంపై యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ (యు ఎన్ యు), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ ( ఎన్ ఐ యు ఏ) , ది ఎనర్జీ అండ్ రిసోర్స్ ఇనిస్టూట్ (టి ఈ ఆర్ ఐ) ప్రతినిధులు నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు వివరించారు. మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో యు ఎన్ యు, ఎన్ ఐ యు ఏ, టి ఈ ఆర్ ఐ ప్రతినిధులు మేయర్ ను కలసి ట్రాన్స్ఫర్మేటివ్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్ (టి సి ఏ పి) ఆవశ్యకతపై విషయాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్మేటివ్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్ వలన విశాఖ నగరానికి ప్రజలకు కలిగే ప్రయోజనం పై బృందం సభ్యులతో చర్చించామని, ఈ ప్రాజెక్టు ద్వారా అర్బన్ లివింగ్ ల్యాబ్ ఫ్లాట్ ఫార్మ్ ను ఆవిష్కరించి తద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను అలాగే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం వాతావరణంలో వచ్చిన మార్పులు వలన కలిగిన విపత్తులు, వడగాలులు, వరదలు మొదలైనవి సంభవించినప్పుడు ప్రజల సహకారంతో నష్ట నివారణ ఎలా తగ్గించుకోవచ్చును అనే అంశంపై వివరంగా బృందం సభ్యులు వివరించారని తెలిపారు. దీనిపై పూర్తిగా చర్చించి ఏ విధంగా తదుపరి ప్రణాళికలు చేపట్టాలో మేయర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో క్లైమేట్ సెల్ ఎస్ అర్ యు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టివలస రైతుబజార్ ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా

**భీమిలి, మే 20, ప్రభాతవార్త**



చిట్టివలసలో రూ. 78లక్షలతో నిర్మించిన రైతు బజార్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. 32 రైతు స్టాల్స్.. 5 కమర్షియల్ షాపులు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ తాజా కూరగాయలు రైతుబజార్‌లో అందుబాటులో ఉంచాలని రైతులకు, అధికారులకు సూచించారు. రైతుబజార్‌లో పార్కింగ్, టాయ్ లెట్ల సౌకర్యాలను పరిశీలించారు. ఎప్పటి నుంచో కోరుకుంటున్న రైతుబజార్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, పిట్టా సురేష్, తమ్మిన సూరిబాబు, పరిమి భువనేశ్వరి, గరే సదానంద, మార్కెటింగ్ శాఖ ఏడీ యాసిన్, ఎమ్మార్వో కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు ప్రాంతల్లో ఎక్సైజ్ దాడులు

**- 4500 లీటర్ల ఊట ధ్వంసం**

**చింతూరు, మే 20, ప్రభాతవార్త**




చింతూరు ఎక్సజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు రాష్ట్రాల సరి హద్దు ప్రాంతాల్లో ఎక్సజ్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించి 4500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. డిప్యూటీ కమిషనర్ విశాఖపట్నం శ్రీరామచంద్రమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ అనకాపల్లి వారి ఆదేశముల మేరకు రంపచోడవరం ఎఇఎస్ నాగ రాహుల్ ఆధ్వర్యంలో ఏఈఎస్టిఎఫ్ రంపచోడవరం బృందం, ఆంధ్ర మరియు తెలంగాణ పోలీస్, సిఆర్పిఎఫ్, ఎక్సైజ్ బృందాలు సరిహద్దు మండలం అయిన ఎటపాకలో దాడులు జరిపి 4500 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి 40 లీటర్ల నాటు సారాయిని, 20 కేజీల పటిక సీజ్ చేసి గుండు వారి గూడెం గ్రామంలో ఐదుగురు ముద్దాయిలపై కేసు నందు నమోదు చేశారు. 48 డ్రమ్ములను ధ్వంసం చేయడం జరిగిందని రంపచోడవరం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగ రాహుల్ తెలిపారు. ఈ దాడులలో రంప చోడవరం ఎఇఎస్ నాగ రాహుల్ కొత్తగూడెం తినిలీ కరంచంద్ ఎటపాక పోలీస్ సిఐ యం కన్నప్ప రాజు, రంపచోడవరం ఎఇఎస్టిఎఫ్ సిఐ ఇంద్రజిత్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ అప్పలనాయుడు చింతూరు ఎక్సైజ్ ఎస్సై స్వామి ఎన్ శ్రీనివాసరావు సిఐ అనకాపల్లి భద్రాచలం ఎస్ఐ ఏ సీతారామరాజు పాల్వంచ ఎస్ హెచ్ ఓ సరి తసిఆర్పిఎఫ్ ఎటపాక సిబ్బంది ఎటపాక పోలీసు సిబ్బంది సుమారు 64 మంది ఎక్సైజ్, ఇతర సిబ్బంది పాల్గొని తదుపరి నవోదయం కార్యక్రమంలో భాగంగా ఎటపాక మండలంలోని గుండు వారి గూడెం మరియు పిచ్చుకలపాడు గ్రామాలలో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించి నాటు సారాయి దుష్పరిణామాలు గురించి వివరించడం జరిగింది అని. ఎవరి వద్దనైనా నాటు సారాయి సంబంధిత సమాచారం ఉన్న యెడల 14405 కు సమాచారం ఇవ్వగలరని సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని ఎక్సైజ్ ఏఈఎస్ నాగ రాహుల్ తెలిపారు.

## సిబిఎస్ఇ గిరిజన విభాగంలో 3 ర్యాంకు సాధించిన తేజస్విని

**- ఉత్తమపతిభ కనపరిచిన విద్యార్థినికి సన్మానించిన వైయస్సార్సీపీ నాయకులు మోరు రవి**

**చింతపల్లి, మే 20, ప్రభాతవార్త**



చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీ. పనసలపాడు గ్రామనికి చెందిన. కొట్టికి రాధాకృష్ణ మూడవ కుమార్తె తేజస్విని విశాఖ మారికవలస ఏపీఆర్ రెసిడెన్షియల్ స్కూల్ లో 10 తరగతి సిబిఎస్ఈ రాష్ట్ర ఎస్టి విభాగంలో 3వ ర్యాంకు సాధించిన గిరిజన ముద్దుబిడ్డ గిరిజన ప్రాంతంలో కూడా చదువుకోడానికి పిల్లలకు ముందుండి నడిపించే తల్లిదండ్రులు ఉన్నారు. చదువుకోడానికి పిల్లలు కూడా శ్రద్ధ చూపిస్తారని నిదర్శనంగా నిలిచినటువంటి తేజస్విని భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని వైఎస్ఆర్సిపి నాయకుడు మొరి రవి కోరారు. కష్టనష్టాలకు ఓర్చి తన శాయశక్తుల ఉన్నంతవరకు మంచి చదువు చదవాలని ఉందని తేజస్వినితెలియపరచడం జరిగింది. గిరిజన ప్రాంత మహిళా తల్లులకు యువతకు ప్రోత్సాహం అందిస్తే గొప్ప ఐఎఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు అయ్యే అవకాశం ఉందని ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మోరి రవి, చిల్డ్రన్స్ అండ్ ఉమెన్ రైట్స్ అల్లూరి సీతారామరాజు జిల్లా కో కన్వీనర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## జైలు సందర్శించిన న్యాయ సేవాధికార కార్యదర్శి

**ఆరిలోవ, మే 20, ప్రభాతవార్త**



విశాఖ సెంటర్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కారాగారము నందు గల న్యాయ సహాయ కేంద్రాల్లో సందర్శించి ఖైదీలకు అందుతున్న ఉచిత న్యాయ సహాయం గురించి సమీక్షించారు. జైల్లో వివిధ బ్లాకులను సందర్శించి ఖైదీలతో మాట్లాడి వారి కేసులు గురించి వారికి అందుతున్న సౌక ర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. జైలు నందు గల పరిశుభ్రత పట్ల సంతృప్తి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జైల్ పర్యవేక్షణ అధికారి ఎం మహేష్ బాబు, ఉప పరివేక్షణ అధికారులు సిహెచ్ సూర్య కుమార్, జైలర్లు సహాయ లీగల్ కౌన్సిల్ రమేష్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా మినీ మహానాడు

**అరకులోయ, అరకు రూరల్, మే 20, ప్రభాతవార్త**





అరకలోయలో తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో మంగళవారం మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈనెల, 27,28,29 తేదీల్లో కడపలో జరగనున్న మహానాడు కు సన్నాహంగా అరకులోయ లో నియోజకవర్గం కు చెందిన టిడిపి శ్రేణులతో మినీ మహానాడు నిర్వహించారు. టిడిపి పార్లమెంటు పరిశీలకులు హర్షవర్ధన్, అరకు నియోజకవర్గం పరిశీలకలు సబ్బవరపు గణేష్, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌లు మినీ మహానాడులో ముఖ్య అతిథులుగా పాల్గొని టిడిపి శ్రేణులను ఉత్సాహపరిచారు. మినీ మహానాడు లో పాల్గొన్న సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే అరకు అన్నా..అరకు నియోజకవర్గ ప్రజలన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి యువనేత, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ఎనలేని ప్రేమని, ఈ ప్రాంత అభివృద్ధి గురించి వారు నిరంతరం తపిస్తూ ఉంటారని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. కడపలో మూడు రోజులు పాటు జరగనున్న మహానాడు కార్యక్రమం కు పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. పేదల పెన్నిధి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, పేదల సంక్షేమమే ధ్యేయం గా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని చెప్పారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు హర్షవర్ధన్, గణేష్, కిడారి శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఐక మత్యంతో పని చేయాలన్నారు. మినీ మహానాడు సందర్భంగా తెలుగుదేశం పార్టీ బలోపేతం, కార్యకర్తల ఐకమత్యం, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రణాళిక తదితర అంశాల గురించి చర్చించారు. కాగా మినీ మహానాడు కు అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, పెట్టెలి దాసుబాబు, శెట్టి బాబురావు, అమ్మన్న, లోకోయి మహాదేవ్, చందు పాడి, వెంకట్, బాలు, విజయ నిర్మల, భూర్జలక్ష్మి, బి బి లక్ష్మీ, గంగ, గౌరి, నియోజకవర్గంకు చెందిన 6 మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంచింగిపుట్టులో దేశభక్తి చాటేలా తీరంగా ర్యాలీ

**- సింధూరం తుడిస్తే ఎలా ఉంటుందో మన దేశం చూపించింది**

**- అల్లూరి జిల్లా బిజెపి అధ్యక్షురాలు మఠం శాంతకుమారి**

**ముంచంగిపుట్టు, మే 20, ప్రభాతవార్త**




పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకుని దేశానికి సేవలందిస్తున్న భారత సైనికుల శౌర్యాన్ని గౌరవిస్తూ, దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించే జవాన్లకు సంఘీభావంగా మండల కేంద్రంలో మంగళవారం కూటమి నాయకులు తీరంగా ర్యాలీ నిర్వహించారు. దుర్గాదేవి ఆలయం నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా పోలీస్ స్టేషన్ కూడలి వరకు తిరిగి నాలుగురోడ్ల కూడలి వరకు జాతీయ జెండాలను చేతబూని ఖిభారత్ మాతాకీ జైఖి, పాకిస్తాన్ ఉగ్రవాదులు ఖబర్దార్ అంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా బిజెపి అధ్యక్షురాలు మఠం శాంతకుమారి మాట్లాడుతూ ఉగ్రవాదులు భారతదేశంపై కన్నెత్తి చూడలేని విధంగా భారత సైనికులు బుద్ధి చెప్పారని, సింధూరం తుడిస్తే ఎలా ఉంటుందో ఈ దేశం చూపించిందని ఆమె అన్నారు. భారత్‌పై దాడి చేయాలనుకునే దుర్మార్గులకు ఇది గుణపాఠం కావాలి అని ఆమె వ్యాఖ్యానించారు. అనంతరం బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ భారత జవాన్లు కేవలం సరిహద్దుల వద్దే కాదు, దేశం గర్వించదగిన స్ఫూర్తిగా నిలుస్తున్నారని, వారి త్యాగాలను ఎప్పుడూ మరవకూడదన్నారు. అనంతరం విశాఖ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు ధోని నాగరాజు మాట్లాడుతూ తీవ్రవాదుల రూపంలో దేశంపైకి వస్తే మాత్రం వారికి అదే చివరి రోజు అవుతుందని, ఇకపై భారత్‌పై దాడులు చేస్తే ఊరుకోమని ..ఇదో కొత్త భారతం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.మత్యరాజు, బిజెపి, జనసేన మండల అధ్యక్షులు కె.సుబ్బరావు, రెయ్యల శ్రావణ్ కుమార్, బిజెపి రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యుడు ఎం.గోపాల పాత్రుడు, బిజెపి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు, మాజీ మండల అధ్యక్షుడు వి.లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షుడు ఎం.సాధురాం, మండల ప్రధాన కార్యదర్శిలు వి.భగత్రామ్, మండల కార్యదర్శి నాగేశ్వరరావు, గిరిజన మోర్చా అధ్యక్షుడు వి.కర్రిబాబు, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఏ. శ్రీను, జనసేన మండల ప్రధాన కార్యదర్శి గొల్లరి సతీష్ కుమార్, కార్యదర్శి బి. సీతారాం, కూటమి నాయకులు ఆర్. నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి పట్టివేత

**ఆరిలోవ మే 20 ప్రభాతవార్త**

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు ఆరిలోవ పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తవలస రాజీవ్ నగర్ కి చెందిన కాకర సుభాష్ చక్రవర్తి (21), అరుకు ప్రాంతానికి చెందిన మజ్జి అప్పన్న (55) అనే వ్యక్తులు విశాఖ వ్యాలీ వైపు వెళ్లే రోడ్లో సుమారు 2 కేజీల 310 గ్రాముల గంజాయి నీ తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని సి ఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేశారు.

## రోగులను ఈ హెచ్ ఆర్ ఆయుష్మాన్ భారత్ నెంబర్‌తో ఆన్‌లైన్ చేయాలి

### పిహెచ్‌సి వైద్యాధికారులకు డిఎం అండ్ హెచ్‌ఓ సూచన



గరివిడి మే 20 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులు చేరికకు సంభందించి ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ఆయుష్మాన్ భారత్ నెంబర్‌తో ఆన్ లైన్ చేయాలని జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి జీవన రాణి సూచించారు. మంగళవారం మండలంలోని బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. లాబ్ పరీక్షలను మరింత మెరుగు పరచాలని పేర్కొన్నారు. ప్రతీ ఓపికి అవసరమైన పరీక్షలు నిర్వహించాలన్నారు. చిన్న పిల్లల వార్డు పరిశీలించి న ఆమె పిల్లల వాక్సినేషన్ నిల్వలను పరిశీలించారు.లాబ్ రికార్డుల ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎం. అనీల్ కుమార్ఇతర వైద్య సిబ్బంది డి ఎం అండ్ హెచ్ ఓ వెంట ఉన్నారు.

## కరెంట్ బిల్లు కట్టేందుకు ఇక్కట్లు

### డిజిటల్ పేమెంట్లు చేసుకోండి అని సెలవిస్తున్న విద్యుత్ సిబ్బంది -లబో దిబో మంటున్న నిరక్షరాస్య సామాన్య రైతాంగం -ఇదేనా ప్రజా సేవ అని ప్రశ్నిస్తున్న సామాన్యుడు

మెరకముడిదాం,మే 20 ప్రభాతవార్త



మండలంలో విద్యుత్ బిల్లు చెల్లించాలంటే నరకయాతన పడాల్సిన దుస్థితి. గతంలో విద్యుత్ బిల్లులు కలెక్షన్ కి బిల్లు కలెక్టరు వచ్చేవారు. ప్రతి గ్రామం వెళ్లి రామ మందిరం దగ్గర కూర్చొని విద్యుత్ బిల్లులు వసూలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో మండలంలో చాలా గ్రామాల ప్రజలు చీపురుపల్లి వెళ్లి కట్టుకోవలసిన పరిస్థితి. పోనీ చీపురుపల్లి వెళ్తే అక్కడ క్యూ లైన్ బారులు తీరి ఉండడంతో ఆరోజు కట్టడం అవ్వకపోతే మరుచటి రోజు వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో బిల్లు మాట దేవుడెరుగు రెండు రోజులు కూలి పోయినట్లే. బిల్లు డబ్బులు కన్నా కూలి డబ్బులు ఎక్కువ పోవడంతో సామాన్య ప్రజానీకం లబోదిబోమంటున్నారు. ప్రజలను నానా ఇబ్బందులు పెడుతూ ఈ విధంగా కరెంట్ బిల్లులు వసూలు చేస్తుండడం దారుణమని చాలామంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరే ప్రతి గ్రామం వెళ్లి బిల్లులు కట్టించుకోవలసినదిగా ప్రజానీకం కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్ సిబ్బందిని బిల్లు కట్టే వారు అడిగితే డిజిటల్ పేమెంట్ చేసుకోండి అని సెలవిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ వాడకమే తెలియని నిరక్షరాస్య రైతాంగం డిజిటల్ పేమెంట్ ఏ విధంగా చేసుకుంటాము అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా విద్యుత్తు యంత్రాంగం తమ గోడు విని కరెంట్ బిల్లులు కలెక్షన్ కు బిల్లు కలెక్టరులను నియమించాల్సిందిగా కోరుతున్నారు.

## పేదవాని సంక్షేమమే టీడీపీ లక్ష్యం...విప్ జగదేశ్వరి

### పండుగ వాతావరణంలో మినీ మహానాడు



కురుపాం,మే 20 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రతి పేదవాని కుటుంబానికి సంక్షేమ పథకాల అమలు చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం నియోజక వర్గ మినీ మహానాడు గుమ్మలక్ష్మీపురంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో మినీ మహానాడు పండుగ వాతావరణంలో జరిగింది. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడు, గుడ్డ, నీడ అందించాలని ఆశయంతో ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారుని, పేద వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పరితపించే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని, కార్యకర్తల సంక్షేమ కోసం ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని మే 27 28 29 తేదీలలో రాష్ట్ర స్థాయి మహానాడు నిర్వహించడానికి ముందుగా, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో మినీ మహానాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. నేను టిడిపి కార్యకర్తను అని గర్వంగా చెప్పుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అటువంటి తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజలకు సేవ చేయడం మనందరి అదృష్టమని తెలిపారు. మినీ మహానాడులో నియోజకవర్గం పరిధిలోని 14 అంశాలను తీర్మానం చేశారు. కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ పరిశీలకులు ఆరేటి మహేష్, నియోజకవర్గంలో ఐదు మండలాల ముఖ్య నాయకులు పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అబ్బా ఎన్నాళ్ళుకు ఒకే వేదికపై కలిశారు నిలిచారు..

### అయినా ఎడ మొహం పెడ మొహం

శృంగవరపుకోట, మే 20 ప్రభాతవార్త



బ్బా ఎన్నాళ్ళుకు ముగ్గురు ఒకే వేదికపై కలిశారు నిలిచారు.అయినా ఎడ మొహం పెడ మొహమే మరి. ఎన్నికలు జరిగి ఏడాది కావస్తోంది.కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాదే అవుతుంది.గత ఏడాదిలో జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గంలోని కోళ్ల లలితకుమారి,గొంప క్రిష్ణ,ఇందుకూరి సుధారాణి కలిసి కట్టుగా ప్రచారం నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందే.అప్పటి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల గెలుపు కోసం గొంప, సుధారాణిలు ఒక్కొక్క సంధర్భంలో విడివిడిగా మరోక సంధర్భంలో కలిసికట్టుగా ప్రచారం చేపట్టారు.అదేవిధంగా చాలా సంధర్భాల్లో ఒకే వేదికపై కోళ్ల,గొంప,సుధారాణిలు నిలిచి ప్రచారం చేపట్టారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.ఎమ్మెల్యేగా కోళ్ల భారీ మెజారిటీతో గెలిచింది.అప్పటి వరకు అంతా బాగానే ఉంది.ఇక సరి ఆతరువాత ఎవరి దారి వాళ్ళదే.మళ్ళీ ఈముగ్గురు ఒకే చోట కలిసి సరిగ్గా ఏడాది అయినట్లు తెలుస్తుంది.అది కూడా ప్రస్తుతం రాష్ట్ర మంతా టీడీపీ మినీ మహానాడు కార్యక్రమాలు జరుగుతుండడం వలన కలవక తప్పలేదనేది స్పష్ట మవుతోంది. ఎన్నికల ప్రచారంలో ఎంతో కలిసి మెలిసిగా పాల్గొన్న ఈముగ్గురు ఏడాదిలో ఒక్క సారైనా కలవకపోవడం వెనుక ఏం జరిగిందో తెలియాల్సి ఉంది. ఎస్.కోట నియోజకవర్గ టీడీపీలో ఏడాదిలోనే నాయకులలో అంతర్గత విభేదాలు చోటుచేసుకున్నాయో, గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయో తెలియదు గానీ ప్రస్తుతం ఎమ్మెల్యే కోళ్ల,రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి గొంప,రాష్ట్ర టూరిజం డైరెక్టర్ సుధారాణిల చేస్తున్న టీడీపీ పార్టీలో ప్రయాణం అంతా నిశ్శబ్దం వాతావరణంతో ముందుకు నడుస్తున్నట్లు తెలుస్తోంది.తెర వెనుక ఏమి జరిగిందో ఏవిషయం బయటకు పొక్కడం లేదు. ఏది ఏమైనా ఏడాది తరువాత ఈముగ్గురు మినీ మహానాడుతో ఒకే వేదికపై కలిశారు నిలిచారు. మరి ముందు ముందు పరిస్థితులు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

## అవినీతికి కేరాఫ్ అలజంగి జోగారావు

పార్వతిపురం, మే20, ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అవినీతి అనకొండ అని అలాంటి అవినీతిపరుడు తనపై తప్పుడు ప్రచారాలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోగారావు కు దమ్ము ధైర్యం ఉంటే తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలని సవాల్ విసిరారు. బదిలీలకు డబ్బులు తీసుకున్నట్లు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ రికార్డులు టాంపరింగ్ చేయమన్నట్లు తహసీల్దారుపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు ఆరోపిస్తున్న ఆయనకు స్థానిక ప్రజలు రెవెన్యూ అధికారులపై చేస్తున్న ఫిర్యాదులు కనిపించడం లేదా అని అన్నారు. గతంలో రెవెన్యూ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి పట్టాలు దోచుకున్న ఘనత ఆయనకే ఉందని అన్నారు. బడి దేవరకొండ మైనింగ్ విషయంపైనా ఆరోపణలను రుజువు చేస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని సవాల్ విసిరారు. వరద బాధితుల సహాయ నిధిని ముఖ్యమంత్రికి అందించామని దీనికి సంబంధించిన రసీదులను మీడియా ఎదుట ప్రదర్శించారు. తాను రాజకీయాల్లో రాకముందు నుంచి తన భార్య పేరిట పలు వ్యాపారాలు ఉన్నాయని అన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాను అడ్డగోలుగా దోచుకున్న చిన్న శ్రీను, బొత్స కుటుంబం కాళ్లు పిసుకుతున్నారని ఆక్షేపించారు. ఇకపై జోగారావు కబ్జాకాండను మరింతగా వెలికి తీస్తానని విజయ చంద్ర తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

## 22న చింతువానిపేటలో హనుమాన్ జయంతి

జలుమూరు, మే 20 ప్రభాతవార్త:

అభయాంజనేయ స్వామి వారి హనుమాన్ జయంతి ఉత్సవంను గురువారము నిర్వహిస్తున్నట్లు టంకాల అప్పారావు, గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు విఘ్నేశ్వర పూజ, కలశ స్థాపన, స్వామివారికి పంచామృత అభిషేకములు, సింధూర తమలార్చనలతో, షోడశోపచార అష్టోత్తర సహస్రనామాలతో హనుమాన్ చాలీ సా పారాయణం, పూజా కార్యక్రమాలు జరిపిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్న ప్రసాద వితరణ జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఋత్వికులు బంకుపల్లి ప్రసాద్‌శర్మ, అదేవిధంగా ధర్మకర్త భాస్కర్ (గురు స్వామి), అదే రోజు రాత్రి అభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ వారు తెలిపారు. భక్తులు స్వామిని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు తీసుకోవాలని కోరారు.

## ఉపాధి హామీ ఉద్యోగులు అత్యంత పారదర్శకతతో పని చేయాలి

### చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు



చీపురుపల్లి, మే20, ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న ఉద్యోగులంతా పారదర్శకతతో పనిచేయాలని చీపురుపల్లి శాసన సభ్యుడు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు డాక్టర్ కిమిడి కళా వెంకట్రావు అన్నారు. మంగళవారం ఆయన తన నివాస కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గ జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఉద్యోగులంతా ఆయా గ్రామాలలో పారదర్శకతతో పనిచేస్తూ వేతనదారులకు పూర్తిస్థాయి పని దినాలు కల్పించాలని ఆయన ఆదేశించారు... చీపురుపల్లి నియోజకవర్గం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో జిల్లాలోని మొదటి స్థానంలో ఉండేలాగా ఉద్యోగులంతా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా డ్వామా పిడి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం, చీపురుపల్లి నాలుగు మండలాల ఏపీవో లు. తెలుగుదేశం పార్టీ యువనాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మిస్తున్న బీటి రోడ్డును పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పాచిపెంట, మే20, ప్రభాతవార్త:



మండలంలో మారుమూల గిరిజన పంచాయతి అయిన కే రంగి గిరిజన సౌలభ్యం కొరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డును పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ రహదారి నిర్మాణం పూడి జంక్షన్ నుండి కేరింగ్ వరకు సుమారు 8 కిలోమీటర్లు రోడ్డును ఐదు కోట్ల 75 లక్షలతో గిరిజన శాఖ ఇంజనీరింగ్ వారి పరివేక్షణలో నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణం చేపట్టడం వల్ల గిరిజన గ్రామాలకు రాకపోకలకు సౌలభ్యం ఉందనీ అన్నారు. సర్పంచ్ సోమలే లచ్చయ్య పంచాయతీలో పలు సమస్యలు కలెక్టర్ వారి వద్ద విన్నవించారు. అలాగే మండలంలో కోటికిపెంట రెవిన్యూ పరిధిలో గల40 ఎకరాలు ప్రభుత్వ భూమిని మినీ పరిశ్రమ కొరకు కేటాయించిన స్థలం పరిశీలించారు. అదేవిధంగా మండల స్థాయిలో అగ్రికల్చర్ ఫామ్ లో అవార్డులు పొందిన రైతును కలిశారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులతో బండ్ల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఐటీడీఏ పీవోఅశుతోష్ శ్రీ వాత్సవ మరియు మండల తహసిల్దార్ రవి ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు



పార్వతీపురం, మే20, ప్రభాతవార్త:

జూనియర్ ఎన్టీఆర్నం పుట్టినరోజు సందర్భంగా దమూరి సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ మురళీధర్ కేక్ కట్ చేశారు. వేఱు వేడుకలు అనంతరం అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘ అధ్యక్షుడు ఎడ్ల శ్రీను, కార్యదర్శి నారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బాణాల సీతారాం, ఎన్టీఆర్ సీనియర్ అభిమానులు పాకల సన్యాసిరావు, చెవిటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో డాక్టర్ జగన్మోహన్

పార్వతీపురం, మే20, ప్రభాతవార్త



ఆపదలో ఉన్న వారికి చేసే ఏ చిన్న సాయమైనా మనసుకు తృప్తినిస్తుందని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. తమ తండ్రి తెర్లి గౌరినాయుడు (డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్) 19వ వర్ధంతి సందర్భంగా ఉల్లిభద్ర గ్రామంలో రెండు ఇళ్ళు, అలాగే చినగుడబ గ్రామంలో మూడు ఇళ్ళు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు దుప్పట్లు, తువాళ్ళు, చీరలతో పాటు 5.కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తమ తండ్రి వృత్తిరీత్యా కుష్టు రోగులకు 25 సంవత్సరాలు సేవలందించారని, వృత్తిలో సేవా భావంలో ఆయన మాకెంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం అక్కడి గ్రామాల్లో ఆరోగ్య సర్వే వివరాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన పలువురిని పరిశీలించి సూచనలు చేశారు.

## భళారే భళీ ... శ్రీ శ్యామలాంబ సిరిమాను సంబరం

### అమ్మవారి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు



సాలూరు, మే20, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో వెలసిన శ్రీ శ్యామలాంబ అమ్మవారికి ఘనమైన చరిత్ర ఉంది. పూర్వం సుమారు 5 వందల ఏళ్ళు క్రితం అల్లువారి కుటుంబం ఆడపిల్లగా వారి ఇంట్లో మిద్దిపై కొలువైన తల్లిగా పూజలు అందుకుంది. అంతేకాకుండా స్వయంగా అమ్మవారే తనకు పడమర దిశగా గుడి నిర్మించాలని అలాగే పండగ చేయాలని అల్లువారి కుటుంబానికి, గ్రామ పెద్దలకు చెప్పడంతో అమ్మ ఆలయం నిర్మించారు. అప్పటినుండి పట్టణంలో 9 ఏళ్లకు ఒకసారి సాంప్రదాయ బద్ధంగా ఎంతో వైభవంగా పండగ జరపడం ఆనవాయితీగా వస్తుంది.ఇంకో విశేషం ఏమంటే గ్రామ సంరక్షణలో భాగంగా శ్యామలాంబ అమ్మవారికి ఆరుగురు అక్కాచెల్లెలు తోడ్పాటునందిస్తా రని ప్రజలు వారికి కూడా మొక్కులు చెల్లిస్తారు. ఈ ఏడాది పండుగలో భాగంగా మంగళవారం తెల్లవారు జాము నుండి శ్రీ శ్యామలాంబ తల్లికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మకు మొక్కులు చెల్లించుకుని దర్శనం కోసం ఆలయానికి పెద్ద సంఖ్య లో తరలివచ్చారు. దేవాదయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

### ఎంతో వైభవం సిరిమాను సంబరం

శ్రీ శ్యామలాంబ పండగ ఉత్సవాలు చూడడానికి రాష్ట్ర నలుమూలలు నుండే కాకుండా పక్క రాష్ట్రాల ప్రజలు లక్షల మంది రావడం జరిగింది. అమ్మవారి జాతరలో భాగంగా ప్రధాన ఘట్టమైన సిరిమాను సంబరం సాయంత్రం 5 గంటలకు నాయుడు వీధి రామమందిరం వద్ద నుండి అల్లు కుటుంబీకులు సాంప్రదాయ బద్ధంగా సిరిమానుకు పూజలు చేసారు. నాయుడువీధి రామమందిరం దగ్గర ఉన్న అమ్మవారి గద్దె దగ్గర సాంప్రదాయ పూజల అనంతరం సిరిమాను మీద పూజారి జన్ని ఆదినారాయణ కూర్చొబెట్టి పుర వీదులలో సిరిమాను తిరువీధి నిర్వహించారు . ఈ ఊరేగింపు తిలకించడానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. పోలీస్ శాఖ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా సినిమాలు సంబరం అంగరంగ వైభవంగా జరిగింది.

## సంక్షేమ పాలన అందించే పార్టీ టిడిపి

### ఎపి మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు -పూసపాటిరేగలో ఘనంగా టిడిపి మినీ మహానాడు

నెల్లిమర్ల, మే 20, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించే పార్టీ తెలుగు దేశం పార్టీ అని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పూసపాటిరేగలో మంగళవారం టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. తొలుత మాజీ మంత్రి పతివాడనారాయణస్వామి నాయుడుతో కలిసి బంగార్రాజు టిడిపి వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు మైనపు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను మొట్టమొదట ప్రవేశ పెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టిటి రామారావుదేనని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి గడచిన సంవత్సర కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని అన్నారు. కడప జిల్లాలో ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు జరుగునున్న మహానాడు వేడుకలకు నియోజక వర్గంలోని నెల్లిమర్ల డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ మండలాల నుంచి కార్యకర్తలు, నాయకులు అధిక-సంఖ్యలో హాజరు కావాలని బంగార్రాజు పిలుపునిచ్చారు. మినీ మహానాడులో చేసిన తీర్మానాలను జిల్లా, రాష్ట్ర కమిటీలకు నివేదించడం జరుగుతుందని అన్నారు. సభకు ముందు ఇటీవల పాక్ సైనికుల కాల్పుల్లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామి నాయుడు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మి నాయుడు. డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్పిటీని. పతివాడ అప్పల నారాయణ, పూసపాటిరేగ మండల కమిటీ అధ్యక్షుడు మహంతి శంకరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ కర్రోతు సత్య నారాయణ, డెంకాడ మండల కమిటి అధ్యక్షుడు పల్లి భాస్కరరావు.పార్టీ నాయకులు విక్రమ్ జగన్నాథం. పసుపులేటి గోపి, మైలపల్లి సింహచలం, పాణిరాజు, దంతులూరి సూర్యనారాయణరాజు: చీకటి సుహాసిని, చిల్ల పద్మావతి, మంగమ్మ పాల్గొన్నారు. ఈ మహానాడు వేడుకలకు టిడిపి నెల్లిమర్ల మండల నాయకులు దూరంగా ఉన్నారు. పార్టీ నాయకులుగాని, కార్యకర్తలుగాని ఈ వేడుకలకు హాజరు కాకపోవడం గమనార్హం.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ఘనంగా మినీ మహానాడు

విజయనగరం, మే 20, ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం నియోజకవర్గ మహానాడు మంగళవారం సాయంత్రం నగరంలోని మెసానిక్ టెంపుల్‌లో ఘనంగా జరిగింది. శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు హాజరయ్యారు. ఈ సభలో ముందుగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ ల చిత్రపటాలకు నాయకులు అందరు నివాళులు అర్పించి, అనంతరం సభా వేదిక వద్దకు వచ్చారు. తదుపరి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం మా తెలుగుతల్లికి గీతాలాపన చేసి, ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన సైనికులకు, గత రెండేళ్లలో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. తరువాత విజయనగరం నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, సదరు అంశాలను సమావేశంలో చర్చించి, తీర్మానాలు చేసి రాష్ట్ర పార్టీకి పంపించారు. పార్టీ నాయకులు ఐ వి పి రాజు, ప్రసాదుల కనక మహా లక్ష్మి, కర్రోతు నరసింగ రావు, కర్రోతు రాధా మణి, బొద్దల నరసింగ రావు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్ తో పాటు నియోజకవర్గం పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగుదేశంతోనే రాష్ట్రానికి స్వర్ణయుగం

### మినీ మహానాడులో చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు

గరివిడి మే,20 ప్రభాతవార్త



టీడీపీ ఆవిర్భావం తోనే రాష్ట్రంలో స్వర్ణయుగం ప్రారంభమైందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు అన్నారు. మంగళ వారం సాయంత్రం గరివిడి లో టీడీపీ మినీ మహానాడు అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు తిండి, గూడు లేని నిరాశ్రయులకు గూడు కల్పించి న పార్టీ టీడీపీ అన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్ నాయకత్వం లో అన్నివర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ అని ఆయన స్పష్టం చేశారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి దేశం నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ మహానాడు 27,28,29 తేదీల్లో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మినీ మహానాడు నియోజకవర్గ, మండల స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు.పేదలకు కూడు,గూడు,నీడ కల్పించే ఉద్దేశ్యంతో ఏర్పడిన టీడీపీ సంక్షేమ పథకాలు అమలులో అగ్రగామిగా టీడీపీ నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు,మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూ రావు, సీనియర్ టీడీపీ నా6 కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు, మాజీ ఎంపిపి పైల బలరాం, టీడీపీ నాయకులు సారేపాక సురేష్, సన్యాసి నాయుడు, మహంతి రమణ మూర్తి,వెంపడా పు రమణ మూర్తి,మీసాల ప్రసాద రావు,మీసాల చిన్నం నాయుడు, గొట్టిముక్కల సత్తిరాజు, సీరపు శ్రీను,పి.వర్మరాజు,తాడ్డే సన్యాసి నాయుడు,తిరుమల రాజు కిరణ్ కుమార్,తూట శ్రీను, నియోజకవర్గ దేశం నాయకులు పాల్గొన్నారు.

## ఎండియు వ్యవస్థ రద్దుపై హర్షం

### డీలర్ల పోరాటాలకు ప్రభుత్వం మద్దతు -డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు రామారావు



రామభద్రపురం, మే,20 ప్రభాతవార్త

ఎండియు వ్యవస్థను రద్దు చేస్తూ పాత పద్ధతిలోనే రేషన్ దుకాణాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమని జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షులు చిక్కాపు రామారావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక అయ్యప్ప ఆలయం వద్ద ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచకాల్లో డీలర్ల వ్యవస్థను నిర్వీర్యం చేసి ఎండిఎం వ్యవస్థను ప్రవేశపెట్టి కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇంటింటికి రేషన్ సరుకులు అందజేస్తారని ప్రవేశపెట్టిన ఈ పథకం ఆదిలోనే అబాసుపాలయ్యిందని ఎద్దేవా చేశారు. దీనివల్ల ఏ ఒక్కరికీ ప్రయోజనం కలగలేదని తీరా ఆ వాహనం కోసం ఎదురుతెన్నులు చూసే పరిస్థితి దాపురించిందని అన్నారు. పౌరసరఫరాల శాఖా మంత్రికి తాము ఇచ్చిన వినతి పత్రం సత్ఫలితాలు ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యలకు సానుకూలంగా స్పందించి న్యాయం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,సంబధిత శాఖ మంత్రి మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగుదేశంతోనే రాష్ట్రానికి స్వర్ణయుగం

### మినీ మహానాడులో చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు



గరివిడి మే,20 ప్రభాతవార్త

టీడీపీ ఆవిర్భావం తోనే రాష్ట్రంలో స్వర్ణయుగం ప్రారంభమైందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు అన్నారు. మంగళవారం సాయంత్రం గరివిడి లో టీడీపీ మినీ మహానాడు అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు తిండి, గూడు లేని నిరాశ్రయులకు గూడు కల్పించి న పార్టీ టీడీపీ అన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్ నాయకత్వం లో అన్నివర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ అని ఆయన స్పష్టం చేశారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి దేశం నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ మహానాడు 27,28,29 తేదీల్లో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మినీ మహానాడు నియోజకవర్గ, మండల స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు.పేదలకు కూడు,గూడు,నీడ కల్పించే ఉద్దేశ్యంతో ఏర్పడిన టీడీపీ సంక్షేమ పథకాలు అమలులో అగ్రగామిగా టీడీపీ నిలుస్తోందన్నారు. డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు,మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూ రావు,సీనియర్ టీడీపీ నా6 కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు, మాజీ ఎంపిపి పైల బలరాం, టీడీపీ నాయకులు సారేపాక సురేష్, సన్యాసి నాయుడు, మహంతి రమణ మూర్తి,వెంపడా పు రమణ మూర్తి,మీసాల ప్రసాద రావు,మీసాల చిన్నం నాయుడు, గొట్టిముక్కల సత్తిరాజు, సీరపు శ్రీను,పి.వర్మరాజు,తాడ్డే సన్యాసి నాయుడు,తిరుమల రాజు కిరణ్ కుమార్,తూట శ్రీను, నియోజకవర్గ దేశం నాయకులు పాల్గొన్నారు.



## వడ దెబ్బ తగిలి వ్యక్తి మృతి

మక్కువ మే 20 ప్రభాతవార్త

మండలంలోని కోన గ్రామానికి చెందిన యాసయ్య పోలయ్య (42) మంగళవారం మృతి చెందాడు. దబ్బ గడ్డ గ్రామ సమీపంలో మేకల మందు వద్దకు వెళ్లి వస్తుండగా వడదెబ్బకు గురై మృతి చెంద నట్లు స్థానిక కుటుంబీకులు భావిస్తున్నారు. పో లయ్య మృతితో కుటుంబీకులు బోరును వినిపిస్తున్నారు. పోలయ్యకు భార్య పార్వతి ఇద్దరు పిల్లలు ఉన్నారు కుటుంబ పెద్దది ఎక్కువ కోల్పోవడంతో కన్నీరు మున్నేరుగా రోదిస్తున్నారు. స్థానిక వీఆర్వో తెలిపిన వివరాలు ప్రకారం జిల్లా కలెక్టర్ కు సమాచారం చేరవేసినట్లు తాసిల్దార్ షేక్ ఇబ్రహీం తెలియజేశారు ఇదిలా ఉండగా వైద్య సిబ్బంది మృతుడు ఇంటి వద్ద కు వెళ్లి వివరాలు సేకరించగా చాతి నొప్పితో మృతి చెందినట్లు తనకు సమాచారం ఇచ్చారని మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ హరికృష్ణ తెలిపారు.

## బురద గుంటగా మారిన శివరాంపురంవీధి రోడ్డు



సంతబొమ్మాళి, మే 20 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని శివరాంపురం గ్రామం వీధి రోడ్డు బురదగుంటగా మారింది. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి నీరు రోడ్డుపై నిలిచిపోయి బురదమయమైంది. ఈ గ్రామంలో ప్రధాన రహదారులు సిమెంట్ రోడ్లు వేసినప్పటికి గండు రామారావు ఇంటి నుంచి చివరి వీధి వరకు సిమెంట్ రోడ్డు వేయక పోవడంతో చినుకు పడితే చాలు చిత్తడి, చిత్తడిగా తయారవుతుంది. గత ప్రభుత్వ హయాం నుంచి ఈ వీధికి సిమెంట్ రోడ్డు వేయాలని అనుకున్నా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక మండల కేంద్రంలో అన్ని వీధులకు సిమెంట్ రోడ్లు వేసినప్పటికి పంచాయతీలో హేమ్లెట్ గ్రామం అయిన శివరాంపురంలో ఈ ఒక్క వీధికి సిమెంట్ రోడ్డు వేయకపోవడంతో వీధి వాసులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి ఈ వీధి రోడ్డు పక్కా రహదారిగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో?



సంతబొమ్మాళి, మే 20 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి గ్రామం నుంచి పాలేశ్వర స్వామి ఆలయం కూడలి వరకు రోడ్డు అత్యంత దుర్బరంగా తయారైంది. సుమారు అర కిలోమీటరు దూరం ఉండే ఈ రోడ్డు గోతులు, గుంటలతో నిండి పాదచారులకు సైతం దడ పుట్టిస్తుంది. రహదారి పొడవునా అడుగుకో గొయ్యి దర్శనం ఇస్తుంది. చినుకు పడితే చాలు బురద గుంటను తలపిస్తోంది. గత ఐదేళ్ల నుంచి ఈ రహదారిపై కనీస మరమ్మతు పనులు లేక పోర్టు కోసం మెటీరియల్ తరలించే భారీ వాహనాలు తిరగడంతో పూర్తిగా ఛిద్రమైంది. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి వరకు పక్కా రహదారి నిర్మాణం కోసం 2.50కోట్లు మంజూరు చేయించి ఇటీవల భూమి పూజ కూడా చేశారు. అయితే మొదట విడతలో విడుదలైన నిధులు సంతబొమ్మాళి వరకు చాలవని రెండో విడతలో మళ్ళీ నిధులు వస్తాయని కొంతమంది అంటున్నారు. ఈ రహదారికి నిధులు వచ్చే వరకు కనీస మరమ్మతులైన జరిపి గోతులు కప్పాలని స్థానికులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా కోటబొమ్మాళి నుంచి ప్రారంభం అయిన ఈ రోడ్డు పనులు మందకొడిగా సాగుతున్నాయనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డు దుస్థితిపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## జనసేన సభ్యత్వాలను సద్వినియోగం చేసుకోండి



వీరఘట్టం, మే 20 ప్రభాతవార్త:

జనసేన పార్టీ సభ్యత్వాలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం జనసేన పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు సరిపల్లి అచ్యుతరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తోందని ఇందుకు అనుగుణంగా కార్యకర్తలు స్పీడ్ పెంచాలని ఆయన అన్నారు. పట్టణ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు సరిపల్లి అచ్యుతరావు, సొండి సుమన్, పుప్పాల పురుష్, బండి చిన్న, గౌరీ, కార్తీక్ జనా శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు పంపిణీ



కవిటి, మే 20 ప్రభాతవార్త:

కవిటి మండలం బెజ్జిపుట్టుగలో రైతు సేవా కేంద్రం వద్ద మంగళవారం కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, మాజీ జడ్పిటిసి పి.కృష్ణారావు, సర్పంచ్ ఎస్‌పి నారాయణ స్వామి చేతుల మీదుగా రైతులకు కట్టెజనుము, పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు.

## కంచమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు



కంచిలి, మే 20 ప్రభాతవార్త:

కంచిలి ప్రాంత ప్రజల ఇష్ట దైవం శ్రీకంచమ్మతల్లి దేవాలయంలో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సంబరాల నిమిత్తం ప్రత్యేక పూజలు జరిపారు. జూన్ 1 నుండి 9వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగబోవు కంచమ్మ తల్లి సంబర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమ్మవారి నిజస్వరూపానికి మహిళలు పసుపు నీళ్లతో అభిషేకించి సంబరాలకు ఎటువంటి ఆటంకం లేకుండా సాఫీగా జరగాలని కోరుకున్నారు. వందలాది మంది భక్తులకు కంచిలి గ్రామస్తులు, కమిటీ సభ్యులు అల్పాహారం మజ్జిగ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## అర్జునాపురంలో చింతామణి అమ్మవారి సంబరం



కంచిలి, మే 20 ప్రభాతవార్త:

కంచిలి మండలం అర్జునాపురం గ్రామంలో శ్రీచింతామణి అమ్మవారు దేవాలయం నందు జరిగిన సంబరం కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌బాబు, ఎమ్మెల్యే సతీమణి నీలోత్పల, జనసేన ఇన్‌ఛార్జ్ దాసరి రాజు, మాజీ శిశి ఇప్పిలి కృష్ణారావు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు భక్తులు యువత పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వే



కంచిలి, మే 20 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష శ్రీకాకుళం-సహిత విద్య విభాగంలో 2025-26 ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించుటకు సహిత ఉపాధ్యాయులు (ఐఈఆర్‌పి) ఎంఈఓల ఆధ్వర్యంలో మే 13 నుంచి జూన్ 9వ తేదీ వరకు సర్వే నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా క్లస్టర్‌లో గల అన్ని అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు, పిహెచ్‌సీ సెంటర్‌లను సందర్శించి ఈ పిల్లలను గుర్తించాల్సి ఉంటుంది. సచివాలయంలో 0-18 సంవత్సరాల వయసున్న వారిలో పెన్షన్ ఈసుకున్న వారు పాఠశాలలో నమోదు కాబడినారా లేదా చూసుకుని స్కూల్‌లో లేనిచో పాఠశాలలో వారిని చేర్చుకోవల్సి ఉంటుంది. ఐఈఆర్‌పి సర్వే నందు గుర్తించిన పిల్లల వివరాలను యుడైస్ ప్లస్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఐఈఆర్‌పిలు ప్రతిరోజు సర్వేలో పాల్గొని గుర్తించిన విద్యార్థుల వివరాలు రోజువారి నివేదిక అందించాల్సి ఉంది. బడి బయట గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు, మండలంలో ఇంకా ఎవరూ లేరని నిర్ధారణ సర్టిఫికేట్ ఎంఈఓ సంతకంతో జిల్లా కార్యాలయంనకు పంపించాలి. ఎంఈఓలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, ఐఈఆర్‌పిలు టి.చంద్రశేఖర్, పి.నిర్మల పాల్గొన్నారు.

## లక్ష్యాలను చేరుకోకపోతే చర్యలు తప్పవు : ఉపాధిహామీ పీడీ సుధాకర్



కోటబొమ్మాళి, మే 20 ప్రభాతవార్త:

మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వి.సుధకర్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలో గల కిష్టుపురం పంచాయతీలో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, పశువుల షెడ్లు, తోటలో ఫారం పాడ్స్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వేతన కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించాలని, ఉపాధిహామీ నిధులలో నిర్మాణం జరుగుతున్న సీసీరోడ్లు, డ్రైనేజీలకు సంబందించిన వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆయన సిబ్బందిని సూచించారు. సిబ్బంది అంతా ఐక్యమత్యంతో పని చేసి మండలంకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. విధులలో అలసత్వం వహించిన క్షేత్రసహాయకులు, సాంకేతిక సహాయకులపై చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో జి.హరిప్రసాద్, ఈసీ టి.రాంబాబు, టీఏ, కుమారిస్వామి,పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, మే 20 ప్రభాతవార్త:

మండలం హరిశ్చంద్రపురం రోడ్డులో ఈ నెల 10వ తేదీన ద్విచక్ర వాహనం అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్ళిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన మండలం యలమంచిలి గ్రామానికి చెందిన కవిటి ఆనందరావు (54) సోమవారం రాత్రి విశాఖపట్నంలోని కెజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ వి.సత్యనారాయణ మంగళవారం తెలిపారు. మృతుడు భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నేడు టీడీపీ మినీ మహానాడుకు కార్యకర్తలు తరలిరండి

### ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆముదాలవలస, మే 20 ప్రభాతవార్త:

ఆముదాలవలస నియోజవర్గం పరిధిలో బుధవారం మినీ మహానాడు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. మంగళవారం రవికుమార్ మాట్లాడుతూ కొర్లకోట రోడ్డులో ఉన్న శ్రీనివాస కళ్యాణ మండపంలో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు మినీ మహానాడు నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజవర్గంలో మినీ మహానాడు నిర్వహణ క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమన్వయం పార్టీ సంస్థాగత బలోపేతం వంటి అంశాలపై సమావేశం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, వివిధ పదవులు చేపట్టిన నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు హాజరు కావాలని సూచించారు. ఇటీవల జరిగిన టెలి కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి ఒక్కరికి నా వ్యక్తిగత సందేశం ద్వారా ప్రతి కార్యకర్తకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. నియోజవర్గంలో చేపడుతున్న ఈ మినీ మహానాడును విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## తెలుగు రాష్ట్రంలో తెలుగు మీడియం లేకుంటే ఎలా?



ఆముదాలవలస, మే 20 (ప్రభాతవార్త)

జాతీయ విద్యా విధానం 2020లో దేశం అంతటా మాతృభాషలకు అధిక ప్రాధాన్యత పెంచుతుంటే తెలుగు రాష్ట్రంలో మాత్రం మాతృభాషకి మంగళం పాడేటట్లు ఇక్కడ పాలకుల ఆలోచన చేస్తున్నారని ఎస్.టి.యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎస్.వి రమణమూర్తి, జి.రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఏ భాషలో చదువుకోవాలన్నది విద్యార్థి ఇష్టమని ఐత్యకమని అలా తెలుగు రాష్ట్రంలో తెలుగు భాషలో చదువుకోవడానికి అవకాశం లేకపోవడం విడ్డూరంగా ఉందని మాతృభాషలోనే చదివితే పిల్లలు సృజనాత్మకత పెరుగుతుందని, మనోవికాసం అభివృద్ధి చెందుతుందని ఎన్నో పరిశోధనలు నిరూపిస్తున్నప్పటికీ తెలుగు రాష్ట్రంలో మాత్రం తెలుగు మీడియం లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తుందని అన్నారు. ఇంగ్లీష్‌తో పాటు తెలుగు మీడియం కూడా సమాంతరంగా ఉండటం వల్ల ఎక్కువ టీచర్ పోస్టులు నియమించాల్సి వస్తుందని తద్వారా ఆర్థిక భారం పెరగనుందని పాలకవర్గం ఒక్క ఇంగ్లీష్ మీడియం మాత్రమే కొనసాగిస్తూ తెలుగు మీడియంను అటకెక్కించే కార్యాచరణ చేస్తుందని ఇది ఎంత మాత్రం తగదని తెలుగు మీడియం కూడా ఖచ్చితంగా ఉండాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీచింతామణి అమ్మవారి ఉత్సవం



కవిటి, మే 20 ప్రభాతవార్త:

మండలం ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన ప్రజల సహకారంతో శ్రీచింతామణి అమ్మవారి ఉత్సవం ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం సాయంత్రం శ్రీచింతామణి అమ్మవారి ప్రతిరూపాన్ని బాజా భజంత్రీలతో, బాణా సంచాలతో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రగాడపుట్టుగ, కవిటి పురవీధుల్లో ఘనంగా తిరువీధులు నిర్వహించి కవిటిలో వెలసి ఉన్న శ్రీచింతామణి అమ్మవారి దేవస్థానంకు చేర్చారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు శ్రీచింతామణి దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆడలి ఘాట్ రోడ్డులో అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా

### మృతి చెందిన యువకుడు కళ్ళు దానం



సీతంపేట, మే 20 ప్రభాతవార్త:

సీతంపేట మండలం ఆడలి వ్యూ పాయింట్ నుంచి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా వెలమగూడ మలుపు వద్ద అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా పడిన సంఘటనలో గిరిజాల వేణుమాధవ (23) మృతి చెందగా మనోజ్‌కుమార్, హర్షిత్‌కు గాయాలు తగిలినట్లు సీతంపేట ఎస్సై అమ్మన్నారావు తెలిపారు. మంగళవారం సీతంపేట నుంచి ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై ఆడలి వ్యూ పాయింట్ చూడడానికి వెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో వేణుమాధవ్‌కు తీవ్ర గాయాలు తగలడంతో శ్రీకాకుళం కిమ్స్‌లో చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు కళ్లను కుటుంబ సభ్యులు అంగీకారం మేరకు దానం చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు తండ్రి ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అంది వచ్చిన కుమారుడు ఈ విధంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం



ఇచ్ఛాపురం, మే 20 ప్రభాతవార్త:

కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మినీ మహానాడు నిర్వహించారు. పరిశీలకులు మొదలవలస రమేష్ పర్యవేక్షణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వ్యవసాయశాఖపై వంశధార సాగునీటి జలాలు అందించాలని సదానంద రౌళో ప్రతిపాదించగా తీర్మానాన్ని సీపాన వెంకటరమణ బలపరిచారు. వంశధార, బాహుదా నదుల అనుసంధానంతో మున్సిపాలిటీలో తాగు మరియు సాగునీరు కోసం దక్కత జయదేవ్ తీర్మానాన్ని ప్రతిపాదించగా కొండ శంకర్‌రెడ్డి బలపరిచారు. మత్స్యకారుల సమస్యలపై సూరాడ చంద్రమోహన్ ప్రతిపాదించారు. ఉద్యాన వన పంటలపై మాదిన రామారావు ప్రతిపాదన చేశారు. బెంతు ఒరియాల సమస్యలపై అభిమన్యు సాహు ప్రతిపాదన చేయగా మేరుగు సూర్యనారాయణ రెడ్డి బలపరిచారు. హౌసింగ్ సమస్యపై దక్కత ఏకాంబరిదేవి కొన్ని సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ వంటి పథకాల పేర్లను ప్రజల్లోకి ప్రచారం చేయలేకపోతున్నారని, పార్టీ కార్యకర్తలంతా ప్రచార కార్యకర్తలుగా మారాలని చెప్పారు. నియోజకవర్గంలో అసంతృప్తి వున్న మాట వాస్తవమని అన్నారు. జగన్ హయాంలో ప్రతిపక్షం నిర్వీర్యం అయిపోయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, కాళ్ల ధర్మారావు, సాడి సహదేవరెడ్డి, సంతోష్‌కుమార్ పట్నాయక్, పత్రి తవిటయ్య, నందికి జానకిరావు, ఎం.పూర్ణచంద్రుడు, చిత్రాడ శ్రీనివాసరావు, పి.చినబాబు, కాళ్ల దిలీప్‌కుమార్, కొర్రాయి వాసుదేవరావు, బెందాళం తిరుమలకుమార్, బెందాళం రమేష్, దక్కత ఢిల్లీరావు, పొందల కృష్ణారావు, ఆశి లీలారాణి, బల్లెడ కృష్ణారావు, పుల్లట రమేష్, గేదెల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒరిస్సా మద్యంతో ఇద్దరు అరెస్ట్



ఇచ్ఛాపురం, మే 20 ప్రభాతవార్త:

ఒరిస్సా నుంచి ద్విచక్ర వాహనంపై 48 టిన్‌బీర్లు, 5 మద్యం సీసాలు రవాణా చేస్తుండగా ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ దుర్గాప్రసాద్ చెప్పారు. నందికొత్తూరుకు చెందిన కర్రి షన్ముఖరావు, కొసారిపేటకు చెందిన నర్తు మోహనరావులను అరెస్ట్ చేసి మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మహాత్మ... మోడీ బుద్ధి మార్చు.. గాంధీ విగ్రహానికి వినతి పత్రం..




గజపతినగరం, మే 20, ప్రభాతవార్త

నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే విధంగా ప్రధాని నరేంద్ర మోడీకి బుద్ధి మార్చాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యం లో ఉద్యోగ సంఘాలు, కార్మికులు మంగళవారం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ కు నిరసన కార్యక్రమం మంగళవారం చేపట్టాయి. అందులో భాగంగా గజపతినగరం కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర కార్యదర్శి బి కాంతారావు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 42 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టాలు అమలు చేయడం కోసం ఫిబ్రవరి 5వ తేదీన పార్లమెంట్లో ఆమోదానికి పెట్టాలని ప్రయత్నం చేయగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలన్నీ తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందన్నారు. నాలుగు లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. సంఘాలు పెట్టుకొనే హక్కు, సమ్మె చేసే హక్కు లతోపాటు పోరాడి సాధించుకున్న హక్కులన్నీ పోతాయి అన్నారు. కార్మికులు కట్టు బానిసలుగా మిగిలే పరిస్థితి ఏర్పడుతుందన్నారు, కార్మికుల హక్కులను తూట్లపొడిసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాస్, పంచాయతీ కార్మికుల నాయకులు బి.కనకరాజు, ఎస్ కృష్ణ, గోవిందా, కోటి, మహంకాళి శ్రీనులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## సంతబొమ్మాళిలో మందుబాబులకు అడ్డాగా వెల్నెస్ సెంటర్


### కొరవడుతున్న పోలీసులు నిఘా



సంతబొమ్మాళి, మే 20 ప్రభాతవార్త:

మండల కేంద్రం సంతబొమ్మాళిలో ఉన్న వెల్నెస్ సెంటర్2 మందుబాబులకు అడ్డాగా మారిందని చెప్పాలి. స్థానిక కొండ దిగువన ఈ కేంద్రంలో రాత్రి వేళలో ఆకతాయి కుర్రాళ్ళు అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడుతున్నారు. జన సంచారం తక్కువగా ఉన్న చోట ఈ భవనతో పాటు మరికొన్ని ప్రభుత్వ భవనాలు, చేనేత సొసైటీ భవనం ఉన్నాయి. సెలవు దినం అయితే చాలు పలువురు ఆకతాయి కుర్రాళ్ళు పగలు కూడా ఈ భవనాలను మద్యం సేవించడం, గ్లాంబింగ్‌కు ఎక్కువగా పాల్పడుతున్నారని అక్కడ పని చేస్తున్న సిబ్బంది అంటున్నారు. మద్యం సేవించాక ఆ సీసాలను పగలు గొట్టి అక్కడే పడేస్తున్నారని దీంతో తమ విధులకు ఇబ్బందిగా తయారవుతుందని అంటున్నారు. తాజాగా గత ఆదివారం రాత్రి పలువురు ఆకతాయిలు మెడికల్ వెల్నెస్ సెంటర్ కిటికీ అద్దాలు పగలు గొట్టారని ఈ విషయం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు ఏఎన్ఎం తిరుపతమ్మ తెలిపారు. గతంలో కూడా ఇక్కడ జరుగుతున్న ఆగడాలపై పోలీసులకు పిర్యాదు చేశామని అయితే కొన్నాళ్ళు ఆగాయని ఇప్పుడు మళ్ళీ మొదలయ్యాయన్నారు. ఈ విషయంపై స్థానిక పెద్దలు కూడా చెప్పినా ఆగడాలు ఆగలేదని ఏఎన్ఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు కన్నేసి ఆకతాయిల చర్యలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఆంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవం



ఆముదాలవలస, మే 20 (ప్రభాతవార్త):

ఈ నెల 22 గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా వంజంగిపేట గ్రామంలో వెలసినటువంటి అభయాంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మకర్త బెండి చిరంజీవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22 గురువారం ఉదయం విఘ్నేశ్వర పూజతో కార్యక్రమం ప్రారంభమై, పుణ్యాహవచనం నవగ్రహ ఆరాధన, అష్టదిక్పాల, సర్వదేవత అవవాహనం, మండపారాధన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అలాగే స్వామివారికి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర కార్యక్రమం, నవగ్రహ హోమం, పూర్ణాహుతి కార్యక్రమం, మంత్రపుష్పం, ఆశీర్వచన కార్యక్రమం, ఆలయ అర్చకులు లఖీనేని రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. గురువారం మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ధర్మకర్త చిరంజీవి తెలిపారు. పై పూజా కార్యక్రమాల్లోనూ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలోనూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిఐటియు నిరసన




పాచిపెంట మే 20, ప్రభాతవార్త

పాచిపెంట మండల కేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వర రావు ఆటో కార్మిక సంఘం నాయకులు ఆధ్వర్యంలో నిరసన జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు వసంతరావు మజ్జి అప్పారావు గిరిజన సంఘం నాయకులు జర్నీ రామయ్య హమాలీ కార్మిక సంఘం నాయకులు ఎల్ నారాయణరావు మాట్లాడుతూ లేబర్ కోట్స్ రద్దు కోర్కెల పరిష్కారం కోసం దేశ వ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని మనదేశంలోని పెట్టుబడుదారులు ప్రయోజనాల కోసం కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చి వీటిని రద్దు చేయాలని చూస్తోందని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి పోరాడి సాధించు కున్నటువంటి చట్టాలను కూడా కాలరాస్తూ అంబానీ అదానికి సేవలు చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం కార్మిక వర్గానికి రైతాంగానికి తీవ్రమైన నష్టం చేకూరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్కీం వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటూ వారికి ప్రభుత్వ పథకాలు కూడా అందించకుండా కనీస వేతనం ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వెట్టిచాకిరి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు అన్న మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలుగా 22 కోట్లు ఉద్యోగాలు ఇవ్వాలని కానీ మోసపూరిత మాటలతోనే అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం యువతకు మోసం చేసిందని అటువంటి కేంద్ర ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ జిల్లాలో ఉన్న మూసి ఉన్న పరిశ్రమలు ఒక్కటి కూడా తెరిపించకుండా జాతీయ ఉద్యమ స్ఫూర్తితో పోరాట సాధించుకున్న హక్కుల్ని కేంద్రంతోపాటు హరింపు చేసే విధానం మానుకోవాలని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో యేళ్ల తరబడి పోరాటం చేస్తున్నటువంటి కార్మికులకు అండగా నిలబడాలని విశాఖ ఉక్కు ను ప్రైవేటు కర్ణ ఆపాలని అక్కడ కాంట్రాక్ట్ కార్మికులను వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల కాపాడాలని పరిషత్ పోరాటాలకు ప్రజల సిద్ధం కావాలని అన్నారు. జూలై 9న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం తీయాలని డిమాండ్ చేశారు.

## పిహెచ్‌సిలో సుఖ ప్రసవం : డాక్టర్ ప్రజ్ఞ



కురుపాం,మే20, ప్రభాతవార్త

కురుపా మండలం మొండెంకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 3.7 కేజీల బరువుతో సాధారణ ప్రసవం జరిగింది. మంగళవారం తొస్టాంగి గ్రామానికి చెందిన తోయక గాయత్రి (20), పురిటి నొప్పులు తో మొండెం ఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తీసుకువచ్చారు. ఆమెను తనిఖీ చేసి సాధారణ ప్రసవం జరిగే విదంగా డాక్టర్ ప్రజ్ఞ కృషి చేసారు.శిశువు బరువు- 3.7 కేజీ ఉన్నరు.ఇంత ఎక్కువ బరువు ఉన్న శిశువు సాధారణ ప్రసవం జరగడం కష్టం. ఎటువంటి సదుపాయాలు లేని మారుమూల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సాదారణ ప్రసవం చేయటంతో పలువురు అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

### జిల్లాలో మైనింగ్ పై ఎప్పటికప్పుడు తనిఖీలు జరపాలి -జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ సమగ్ర సమీక్ష

శ్రీకాకుళం, మే 20, ప్రభాతవార్త

"ఐవిఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం నుంచి ప్రజలకు నేరుగా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ప్రభుత్వ సేవలపై ప్రజలు ఇచ్చే సమాధానం ప్రాతినిధ్యం కలిగి ఉంటుంది. అందుకే ప్రతి శాఖ బాధ్యతతో స్పందించాలి," అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అభివృద్ధిపై ఆయన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి విస్తృత సమీక్ష జరిపారు.పీజీఆర్ఎస్, ఎమ్జీఎన్ఆర్ఈజీఎస్, రెవెన్యూ, ఆరోగ్య శాఖలతోపాటు మైనింగ్, పీఎం సూర్య ఘర్, ప్రధానంగా రీ సర్వే, కోర్టు కేసులు, అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై చర్చించారు. మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా 61,048 ప్రజా ఫిర్యాదులు నమోదుకాగా, వాటిలో 343 ఫిర్యాదులు గడువు మించాయని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల్లో పెండింగ్ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మండలాలవారీగా పనుల పురోగతిలో తేడాలు కనిపిస్తున్నాయని, కొన్ని మండలాల్లో 90 శాతం పనులు పూర్తవుతుండగా మరికొన్నింటిలో 50 శాతం కూడా చేరలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రానున్నది వర్షాకాలం కాబట్టి వెంటనే నీటిపారుదల శాఖకు సంబంధించిన పనులను డ్వామా అధికారులు సమన్వయం తో పూర్తి చేయాలని సూచించారు. 22(ఎ) రికార్డుల స్వచ్ఛీకరణ, వివిధ శాఖలతో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల స్థితిగతులు, ముఖ్యంగా వంశధార నదిపై హై లెవల్ బ్రిడ్జి నువ్వలరేవు-మచిలీలపేట రహదారి నిర్మాణాలకు సంబంధించిన అడ్డంకు లపై చర్చించారు. నువ్వలరేవు ప్రజలు ఎక్కువ పరిహారం కోరుతుండటంతో, పలాస ఆర్డీఓ, వజ్రపుకొత్తూరు తహసీల్దార్, శ్రీకాకుళం ఎస్.ఇ (ఆర్ అండ్ బి) సంయుక్త సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అంతే కాకుండా, లావేరు, ఎచ్చెర్ల మండలాల్లో యూనివర్సిటీ స్థాపనకు 30-40 ఎకరాలు, హైడ్రో కార్బన్ కంపెనీ స్థాపనకు 2000 ఎకరాల భూమిని గుర్తించాలని, అలాగే ఏపీఐఐసీ భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, నియంత్రణలేని గ్రానైట్ తవ్వకాలపై కలెక్టర్ స్పందించారు. జిల్లా మైనింగ్ శాఖ కలిసివచ్చి అక్రమ మైనింగ్‌ను గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డివిజనల్ మైనింగ్ కార్యాలయం, జిల్లా మైనింగ్ కార్యాలయం మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లాలోని అన్ని గ్రానైట్ క్వారీల తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య, శానిటేషన్, పథకాలు కాలానుగుణ వ్యాధుల నివారణ, నీటి నమూనాల పరిశీలనపై వైద్య శాఖను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకంలో బ్యాంకులు, కాంట్రాక్టర్ల వద్ద ఉన్న పెండింగ్‌లను తొలగించాలన్నారు. ఐసిడిఎస్ పథకంలో నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేయాలి అన్నారు. జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఆయుష్ శాఖ, అరసవల్లి ఎండోమెంట్ అధికారి సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో ఉప కలెక్టర్ పద్మావతి, డీఆర్వో వెంకటేశ్వరరావు, డీపీఓ భారతి సౌజన్య, సీపీవో ప్రసన్న లక్ష్మి, ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

21 -5pg 9.qxd:21 -5pg 9.qxd 1/1/02 5:58 AM Page 1



# పిల్లలు ఇద్దరూ సమానమే !

ఇంట్లో ఒకరికి మించి పిల్లలు ఉంటే చాలు.. తరచూ తగాదాలే. 'అన్ననే నువ్వు బాగా చూస్తావ్'. చెల్లికే నువ్వు అన్నీ కొనిస్తావ్ అంటూ అలకబూనుతుంటారు. ఇది కొంతవరకూ పరవాలేదు కానీ తోబుట్టువులపై ద్వేషం పెంచుకునే వరకూ వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. ఇందుకోసం నిపుణులు ఏం సలహా ఇస్తున్నారంటే..



- తల్లిదండ్రులుగా ఇద్దరు పిల్లల్ని వేర్వేరుగా చూడాలన్న పక్షపాతం మీకు లేకపోయి ఉండొచ్చు. కానీ తరచూ ఒకరితో ఒకరు గొడవ పడటం, చిన్నబుచ్చుకోవడం చేస్తుంటే.. వారికి కాస్త మీ ప్రేమ అవసరం అని తెలుసుకోండి. ఇద్దరూ సమానమే అని చెప్పే ప్రయత్నం చేయండి. తనతో మీరు చిన్నప్పుడు ఎంత చనువుగా ఉండేవారో చెబుతూ ఉండండి ఇది తనలోని అభద్రతా భావాన్ని దూరం చేస్తుంది. ఆ జ్ఞాపకాలన్నీ క్రమంగా తన అపోహల్ని దూరం చేయొచ్చు.
- అమ్మానాన్నలు వయసులో చిన్నది కదా అని ఆఖరిదానికి అడిగినవన్నీ తెచ్చివ్వడంలో తప్పులేదు. కానీ, అదే సమయంలో పెద్దవాడి ఇష్టాలకూ ప్రాధాన్యం ఇవ్వండి. లేదంటే, మీకూ, తనకీ, మధ్య చెల్లి వచ్చిందనే అభద్రత బాధ తోబుట్టువుతో గొడవలకు దారితీస్తాయి.
- పిల్లల్లో అల్లరి, గిల్లికజ్జాలు మామూలే తప్పొప్పులు ఇద్దరివైపూ ఉంటాయి. అలా కాకుండా పెద్దాడే చేసుంటాడు. లేదా చిన్నదే చేస్తుందిలా అనే నిర్ధారణకు వచ్చేయకండి. సమస్య ఏంటో తెలుసుకుని సరిదిద్దినప్పుడు గొడవలు రావు. ఇంకోసారి ఒకరి మీద మరొకరు ఫిర్యాదు చేసుకునే పరిస్థితి ఉండదు. □

# సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి !



**కష్టంలో ఉన్నవాళ్లకు అండగా నిలవడం, యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం, మూగజీవాల దాహార్తిని తీర్చడం... ఇలాంటి సేవా కార్యక్రమాలెన్నో చేస్తారు. అందులోనే సంతృప్తి అంటారు. విశాఖకు చెందిన ఎస్.గీతా నారాయణ్, అందుకే తన ముందు ఎన్నో దారులు కనిపించినా... సేవా మార్గాన్నే ఎంచుకున్నారామె.**

డబ్బు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. అధికారి భార్య కాబట్టి ఇదంతా చేస్తున్నారు. రాజకీయాల్లోకి రావాలని సేవ చేస్తున్నారు... ఇలా ఎన్నో రకాలుగా నా గురించి అనుకోవడం విన్నాను. అయినా వాటిని పట్టించుకోలేదు. ఎందుకంటే నేను సేవచేయడానికి కారణాలు వారనుకున్నవి కాదు. మా అబ్బాయి పట్లే కాదు... సమాజంపైనా నాకు అంతే బాధ్యత ఉందనుకుంటాను. సంపాదనలో కొంత అందుకు ఖర్చు చేయాలని నిర్ణయించుకున్నా. దీనికి



కారణం నా నేపథ్యమే. పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మా సొంతూరు. నాన్న తల్లాడి సత్యనారాయణ గ్రామ సర్పంచ్‌గా చేశారు. అమ్మ వరలక్ష్మి ౹, వాళ్ల మూడో సంతానం నేను, ఎన్ని ఇబ్బందులున్నా. అడిగినవారికి కాదనకుండా నాన్న సాయం చేయడాన్ని దగ్గరగా చూశారు. ఉమ్మడి కుటుంబంలోని సభ్యుల మధ్య ప్రేమ, సాయం, జాలిని చూశాను. ఇవే నన్ను సేవవైపు నడిచేలా చేశాయి. మావారు శంకర్ నారాయణ్ ఐఆర్ఎస్, ఎపి ప్రభుత్వంలో డ్రగ్స్ కంట్రోల్ కాపీరైట్లను పనిచేసి వీఆర్ఎస్ తీసుకున్నారు. సేవా కార్యక్రమాల్లో నాకు అండగా ఉంటున్నారు.

**పక్షుల కోసం చలివేంద్రాలు ...**

మావారి ఉద్యోగ రీత్యా 2012లో విశాఖ వచ్చాం. ఇక్కడ సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధమైనప్పుడు సంతోష్ పుల్లెటికుర్తి స్థాపించిన 'కెన్ ఫౌండేషన్' మంచి వేదికగా అనిపించింది. అప్పట్నుంచి నేనూ అందులో భాగమై వివిధ కార్యక్రమాలు చేస్తున్నా. వాటిలో 'గ్రీన్' ప్రాజెక్టు ఒకటి. వేసవి రాగానే ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాం. అదే ఎన్ని తరహా పక్షులకూ ఎందుకు ఉండకూదని పించి 'వాటర్ బౌల్స్' ప్రాజెక్టుని ప్రారంభించాం. ఈ ప్రాజెక్టుకు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. గత 13 ఏళ్లుగా ఉమ్మడి విశాఖ పరిధిలో వేల సంఖ్యలో పక్షుల కోసం నీటి తొట్టెలను పెట్టించాం. జంతువులు, వీధి శునకాలకు సైతం పెద్ద సిమెంటు తొట్టెలను ఏర్పాటు చేస్తున్నాం.

**గిరిజనులకు వింటర్ స్టైల్...**

పాడేరు చుట్టుపక్కల గిరిజన గ్రామాల్లో 'వింటర్ స్టైల్ పేరుతో ఓ ప్రాజెక్టు చేపడుతున్నాం. పోలీసుల సాయంతో రెండు నెలలపాటు స్థానిక పేద కుటుంబాలకు దుస్తులు, 2 నిత్యావసర సరకులు అందిస్తాం. నాన్న గుండెపోటుతో చనిపోయినప్పుడు అంబులెన్స్ సమస్య వచ్చింది. అది చూశాక, అన్ని రకాల సౌకర్యాలుండే అంబులెన్స్‌ను రూ.20లక్షలతో కొనుగోలు చేసి జంగారెడ్డిగూడెంలో ఒక ఎన్‌జీవోకు అప్పగించారు.

అక్కడ ప్రభుత్వ స్కూల్లో నీటికి అవస్థలు పడుతుంటే రూ.3లక్షలతో బోర్ వేయించాం. విశాఖ పరిధిలో 13వేల మంది అనాథ చిన్నారులు, బాలికలు, వృద్ధులకు ఇప్పటివరకు అండగా నిలిచాం. నాలుగేళ్ల క్రితం పాడేరులో పదో తరగతి అర్హత ఉన్నవారిని గుర్తించి రెండు నెలలపాటు ప్రత్యేక శిక్షణ ఇప్పించాం. 550 మంది హాజరైతే అందులో 180 మంది పోలీస్ శిక్షణకు ఎంపికయ్యారు.

నిరాదరణకు గురైన మహిలలకు 60కు పైగా కుట్టు మెషీన్లు పంపిణీ చేయడంతోపాటు, ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించాం. హుద్‌హుద్ సమయంలో విశాఖలో వెల్లగలిగిన ప్రతి ప్రాంతంలో మా సేవలందాయి. సేవలో దొరికే సంతృప్తి మరెక్కడా ఉండదు.అందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నా. అందుకే మా మార్గాన్ని ఎంచుకున్నా. □

# కీళ్ల నొప్పులకు రోజ్‌హిప్ టీ



అందం, ఆరోగ్యం కోసం.. సంప్రదాయ టీ స్థానంలోకి హెర్బల్ టీలు వచ్చాయి. వాటిల్లోనూ యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే రోజ్‌హిప్ టీ తీసుకోవడం వల్ల అధిక ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు.

- సాధారణ హెర్బల్ టీలతో పోలిస్తే ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- రక్తంలోని ట్రైగ్లిజరాయిడ్లని అదుపుచేసి.. గుండెజబ్బులు రాకుండా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది.
- తుంటి, కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అంతర్గత వాపుల రాకుండా చూస్తుంది. ఈ టీని నిత్యం తాగేవారికి విటమిన్ సి, విటమిన్ ఇలు పుష్కలంగా అందుతాయి. ఈ విటమిన్లు.. చర్మంలో సాగే గుణాన్ని పెంపొందించి వయసు ఛాయలని వెనక్కి నెడతాయి. □

## చెలి చిట్కా

ముఖాన్ని ఎంతగట్టిగా రద్దితే అంత మెరుగువస్తుందని కొందరి భ్రమ. ముఖాన్ని గట్టిగా చేతులతో అదిమి రుద్దుకోనడం వల్ల అందం పెరగకపోగా చక్కటి చర్మం పాడవు తుంది. □

# సంగీతంతో మనసు ఉల్లాసం



కొన్ని పాటలు శరీరంలో పులకలు తెప్పిస్తాయి. మరికొన్ని చల్లటిగాలేదో చుట్టుముట్టిన భావనని కలిగిస్తాయి. కొన్ని వ్యక్తం చేయలేని శోకాన్నేదో కలిగిస్తే.. మరికొన్ని తెలియని ఆనందాన్ని పుట్టిస్తాయి. ఎందుకు జరుగుతోందిలా? అన్న ప్రశ్నకి సంగీతం మనసులో తెచ్చే స్పందనలే ఇందుకు కారణమని చెబుతూ వచ్చారు ఇంతకాలం. కానీ ఒక్క మనసే కాదు శరీరమూ సంగీతానికి రకరకాలుగా స్పందిస్తోందని తాజాగా తేల్చారు శాస్త్రవేత్తలు. ఇందుకోసం 528 మందితో ఓ అధ్యయనం నిర్వహించారు. వాళ్లకి వినిపించడానికి కొన్ని వాయిద్య సంగీత భాగాల్ని ఎంచుకున్నారు. వాళ్ల ముందు మానవ శరీరభాగాలతో ఉన్న టచ్‌స్క్రీన్ బొమ్మని ఉంచారు. ప్రతిసారీ సంగీతాన్నీ విన్న పది సెకన్ల తర్వాత వాళ్ల శరీరంలో ఏ భాగం స్పందిస్తోందో దాన్ని టచ్‌స్క్రీన్‌లోని బొమ్మని తాకి చెప్పమన్నారు. దాదాపు అందరూ కొన్ని పాటలతో తమ హృదయ స్పందన పెరుగుతోందనీ, మరికొన్నింటితో ఉదరభాగంలో ఏదో కదులుతున్నట్టు భావించామనీ చెప్పారట! దీన్నిబట్టి సంగీతం అన్నది మనసుపైనే కాదు శరీరంమీదా ప్రభవాన్ని చూపుతోందని తేల్చారు శాస్త్రవేత్తలు. ముఖ్యంగా పాట మొదలైనప్పటి నుంచీ చివరిదాకా సాఫీగా సాగే మెలడీ ఉదర(గట్) భాగాల్లో అవ్యక్తానుభూతికి కారణమైతే.. అక్కడక్కడా మలుపులున్న సంగీతం హృదయ స్పందనల్నీ పెంచుతోందని విశ్లేంచారు. □

# కారం గవ్వలు

**ఆకుకూరలు ఆరోగ్యానికెంతో మంచిది. మరి వాటిని పిల్లలతో తినపించాలంటే కూరగా కంటే చిరుతిండి రూపంల ఇస్తే సరి. మెంతికూరతో ఇల స్నాక్స్ చేశారనుకోండి. ఇంటిల్లిపాదికీ నచ్చేస్తాయి.**

**కావలసినవి..** మెంతికూర 2 కట్టలు, నెయ్యి 2 చెంచాలు, మైదా, గోధుమపిండి పావు కిలో చొప్పున, శనగపిండి 2 టేబుల్‌స్పూన్లు, నెయ్యి 3 చెంచాలు, వాము అర చెంచా, నువ్వులు 2 చెంచాలు, నూనె వేయించేందుకు సరిపడా, ఉప్పు రుచికి తగినంత, ఆమ్‌చూర్ పౌడర్ పావు చెంచా, అల్లం ముద్ద ముప్పావు చెంచా, పచ్చిమిర్చి తరుగు, మిరియాలపొడి అర చెంచా, చొప్పున తీసుకోవాలి.



**తయారీ :** మెంతికూరను శుభ్రంగా కడిగి నీళ్లు లేకుండా వడకట్టాలి. వెడల్పాటి పాత్రలో మైదా, గోధుమపిండి, శనగపిండి, నెయ్యి, వాము నువ్వులు, ఉప్పు, ఆమ్‌చూర్ పౌడర్, అలనం ముద్ద, పచ్చిమిర్చి తరుగు, మిరియాలపొడి వేసి కలపాలి. కడాయిలో మిగలిన నెయ్యి వేడిచేసి మెంతికూరను వేయించాలి. చల్లారాక.. దీన్ని కూడా జోడించి కొన్ని నీళ్లతో పిండి కలిపి.. గవ్వలు చేయొచ్చు. అది కష్టమనుంటే.. కొంచెం మందమైన చపాతీలు చేసి, చతురస్రం, త్రిభుజం.. =ఇలా ఇష్టమైన ఆకృతిలో ముక్కలుగా కట్ చేయొచ్చు. లేదా సన్నగా చీలికలుగా చేసి ఒక్కోదాన్నీ కింది నుంచి పైకి రోల్ చేసినా చూడసొంపుగా ఉంటాయి. ఇలా నచ్చినట్టు చేశాక.. కాగుతున్న నూనెలో వేయించుకుంటే.. నోరూరించే కారం గవ్వలు సిద్ధమైపోతాయి. □

# మెరిసే అందం కోసం..

అందానికీ, ఎంటర్‌టైన్మెంట్‌కీ హద్దులుండవు కదూ! అలా మనం అనుసరించే వారిలో కొరియన్లూ ఒకరు. ఆ చిత్రాలకే కాదు.. వారి చర్మతత్వానికీ మన అమ్మాయిలు ఫిదా అవుతుంటారు. అంతటి నున్నటి, మెరిసే **చర్మం కావాలా..** వారి స్కిన్ కేర్ రొటీన్‌ను మీరూ అనుసరించేయండి.



డబుల్ క్లెన్సింగ్... మేకప్‌తో సంబంధం లేకుండా డబుల్ క్లెన్సింగ్‌కి ప్రాధాన్యమివ్వాలి. ముందు మిసెల్లర్ వాటర్ లేదా ఆయిల్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. **లేదంటారా..** కొబ్బరి, ఆలివ్, బాదం నూనెల్లో నచ్చినదాన్ని తీసుకొని ముఖానికి పట్టించండి. మృదువుగా వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. చర్మరంధ్రాల్లోని మురికి బయటికి రావడమే కాదు. మర్దనా జరిగి రక్తప్రసరణా మెరుగవుతుంది. తర్వాత నచ్చిన లిక్విడ్ సోప్‌తో ముఖాన్ని శుభ్రం చేస్తే సరి.

టోనింగ్ తప్పని సరి.. ముఖం కడిగేటప్పుడు చర్మ రంధ్రాలు తెరుచు కుంటాయి. వాటిని తిరిగి మూయడంలో దీనిదే ప్రధాన పాత్ర. చర్మానికి తాజాదనంతో పాటు తేమనీ అందిస్తుంది. మీ అవసరాలకు తగ్గట్టు విటమిన్ సి, నియాసినమైడ్, గ్రీన్ టీ.. నచ్చిన రకాలను ఎంచుకోవచ్చు. గ్లాసీ లుక్ కావాలి అనుకుంటే సెరమైడ్స్ ఉన్నవి ఎంచుకోండి. 30 దాటితే కొల్లాజెన్‌ను పెంచేవి వాడితే మంచిది. □

# పిల్లలు సెలవుల్లో సరదాగా..



ముందు ఖాళీ బాటిళ్లను తీసుకోవాలి. క్రాఫ్ట్ స్టోర్‌లో దొరికే కలర్ ఇసుకను తీసుకొచ్చి వాటిల్లో వేయాలి. ఆ తర్వాత ఓ కర్రకు చెక్క లేదా గట్టిగా ఉండే ప్లాస్టిక్ రింగునొకదాన్ని కట్టి వేలాడదీయాలి. మరో పెద్ద రింగు మధ్యలో బాటిల్‌ను అడ్డంగా ఉంచండి. ఇప్పుడు ఆ కర్ర సాయంతో ముందుగా ఎవరైతే బాటిల్‌ను నిలువుగా నిలబెడతారో వాళ్లు గెలిచినట్టు! ఈ ఆట పిల్లల్లో ఏకాగ్రత, మెంటల్ బ్యాలెన్స్‌ను పెంచుతుంది. □

# నలుగురిలో ప్రత్యేకంగా..

**ఆరునెలల్లో మనమేంటో తెలిసిపోతుంది. వ్యక్తిగత లేదా వృత్తి జీవితాల్లో నలుగురిలో ప్రత్యేకంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉంటుందా! ఈ గుర్తింపు రావాలంటే ఈ సూత్రాలు పాటించాల్సిందే..**

**ఆహార్యంతో: ..** పుట్టుకతో వచ్చిన ఛాయ, రూపం.. వంటి వాటిని మార్చలేం. కానీ ఉన్నదాంట్లోనే ఉత్తమంగా కనిపించే అవకాశం మన చేతుల్లోనే ఉంది. అలాగని ఖరీదైన బ్రాండెడ్ దుస్తులు, వస్తువులు వేసుకోవాలనే కాదు. మనం ఏది ధరించినా అందులో మన వ్యక్తిత్వం ప్రస్ఫుటించాలి. హుందాతనాన్ని మరింత పెంచేలా ఉండాలి. ఎవరు ఎంత చెప్పినా సరే.. ఒక మనిషిని చూడగానే ఎదుటివారు మొదట గమనించేది మన **ఆహార్యాన్నే..** కాబట్టి దానిమీద శ్రద్ధపెట్టడం చాలా ముఖ్యం. నువ్వు నీలా ఉంటేనే.. కొందరు నలుగురు



మెప్పు పొందాలని.. లేని అలవాట్లు, పద్ధతులను అనుసరిస్తుంటారను. ఈ ధోరణి సరికాదు. ఎందుకంటే మనం ఎంత దాచిపెట్టినా మన వ్యక్తిత్వం ఎదుటి వారికి 6 నెలల్లోపే తెలిసి పోతుందట. దాన్ని ఎక్కువ రోజులు ఎవరి దగ్గరా దాచలేమనేది అందరికీ తెలిసిన సత్యమే. ముందు మనం మనలా, నిజాయితీగా ఉండాలి. మన నమ్మకాలను, విలువలను, వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ఉండాలి. అప్పుడే మనకు స్నేహితులు, బంధువులు ఎవరి వద్దయినా గౌరవం ఉంటుంది.

**వినటం నేర్చుకుంటే..** ఒక్కోసారి మన ఎదుటివారు చెప్పే విషయాలను శ్రద్ధపెట్టి వినం. అలాంటప్పుడు మనం తిరిగి సమాధానం చెప్పాల్సివస్తే ఏం చెప్పాం? అందుకే ఇతరులు చెప్పే విషయాల్ని శ్రద్ధగా విని, ఆలోచించి స్పందిస్తే వారిని మనం గౌరవించినట్లే. అప్పుడు వాళ్లూ మనల్ని తిరిగి గౌరవిస్తారు. అదే విధంగా మనం రకరకాల వ్యక్తులతో కలిసి పనిచేస్తుంటాం. ఒక్కొక్కరి ఆలోచన, అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. తొందరపడి వాళ్లపైన మీరు ఇది అనే ముద్ర వేయకుండా చెప్పింది వినాలి. అది మన అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచటమే కాకుండా, వారితో మన అనుబంధాన్నీ బలపరుస్తుంది. దాంతో పాటు గౌరవాన్నీ ఇస్తుంది. □

# స్నేహ

ఆధ్యాత్మికం



మనిషి జీవితంలో అతిమధురమైనది స్నేహం. జీవితాంతం చెరిగిపోనిది స్నేహ బంధం. తల్లిదండ్రులతో, తోబుట్టువులతో, సంతానంతో, కట్టుకొన్న భార్యతో కూడా చెప్పుకోలేని కొన్ని విషయాలను ప్రాణ సమానులైన స్నేహితులతో పంచుకోడానికి సామాన్యంగా ఎవరూ వెనుకాడరు. అయితే విశ్వాస పాత్రుడూ, శ్రేయోభిలాషీ అయిన సుగుణవంతునితోనే చెలిమి చేయాలంటారు పెద్దలు. శ్రీరాముని బాధలలో పాలుపంచుకొని, సాయంచేసి, తరించారు ఆయన స్నేహితులైన గుహుడు, ఆంజనేయుడు, సుగ్రీవుడు. ప్రాణ స్నేహితునిగా, జీవిత సారథిగా, చెలికానిగా, గురువుగా అర్జునునికి తోడై నిలిచి శ్రీకృష్ణుడు అతనికి విజయాన్ని, శాశ్వత కీర్తిని కల్గించాడు. వారిది నర (అర్జునుడు) నారాయణ (శ్రీకృష్ణుడు) బంధం.

కర్ణ దుర్యోధనుల స్నేహం కూడా గాఢమైనదే. కానీ దుర్గుణ సంపన్నుడైన సుయోధనునితో స్నేహం చేసి, అధర్మం వైపున నిలిచినందు వలన కర్ణుని కీర్తి మసకబారింది. మైత్రీబంధ వినిష్ఠితులైన మహనీయులు మనకు చాలా మంది పురాణేతిహాసాలలో కన్పిస్తారు.

శ్రీకృష్ణ కుచేలుల మైత్రి జగతికే ఆదర్శమైంది.

"మిత్రే నివేదితే దుఃఖే/ దుఃఖినో జా యతే లఘుః / భారం భార వహస్యేన/ స్కంధయోః పరివర్తితే ". బరువులను మోసేటప్పుడు ఒకే భుజంపైననే కాక, మధ్య మధ్యలో ఆ బరువును రెండో భుజంపైకి మార్చుకొంటూ ఉంటే భారమనిపించనట్లు, మిత్రునికి బాధ చెప్పుకొంటే దుఃఖ భారం ఉపశమిస్తుందని పై సుభాషితం చెబుతుంది.

అంతేకాదు. " కరాని వ శరీరస్య , నేత్రయోరి వపక్ష్మణీ / అవిచార్య ప్రియం కుర్యాత్ తన్మిత్రం మిత్ర ఉచ్యతే " శరీరానికి చేతులలాగా, కళ్ళకు రెప్పల లాగా, స్వచ్ఛందంగా, వేరే ఆలోచనే లేకుండా సహాయపడే వాడు, మేలు చేసే వాడే స్నేహితుడనబడతాడు. అలాంటి సన్మిత్రుడు లభించినవాడు చాలా అదృష్టవంతుడు అదే స్నేహభాగ్యము.

– డా. గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి

# మహిళలకు శక్తి నిచ్చే బాదం !

**ఇంటి బాధ్యతలన్నీ నెత్తి వేసుకుని అందరి గురించీ ఆలోచించే మహిళల్లో ఎక్కువమంది పోషకాహార లోపంతో** బాధపడుతు న్నారని చెబుతున్నారు పలు అధ్యయనాలు. అందుకే, రోజూ గుప్పెడు బాదం గింజల్ని తినమని సూచిస్తున్నారు. మరి దీని ప్రయోజనా లేంటో తెలుసుకుందామా !

- బాదం గింజల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రొటీన్, రైబోఫ్లేవిన్, జింక్ వంటి 15 రకాల పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యం ఉంచేందుకు దోహదపడతాయి. పోషకాల లేమిని తగ్గిస్తాయి. ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు యాంటీ ఏజింగ్ గుణాలూ బాదంలో ఎక్కువ. వీటిని తీసుకోవడం వల్ల చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.
- ఇందులో ఎక్కువ దొరికే ప్రొటీన్ శక్తి నివ్వడంతో పాటు కండరాల సాంద్రతను పెంచుతుంది. అలానే ఇందులోని విటమిన్ బి2, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫాస్ఫరస్‌లు నరాల పనితీరుని పెంపొందిస్తాయి. అంతేకాకుండా బాదం తినడం వల్ల త్వరగా కడుపునిండినచ భావన కలిగి అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.
- బాదం తినడం వల్ల రక్తంలో చక్కెరలు సమన్వయం అవుతాయి. ఇన్సులిన్ ఉత్పత్తి బాగుంటుంది. అలానే, ఇందులో అధిక మోతాదులో లభించే కాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కండరాల పనితీరుని మెరుగుపరుస్తుంది. శరీరంలో ఎర్రరక్త కణాల శాతాన్ని పెంచి రక్తహీనతను నివారించడంలో ఐరన్ పాత్ర ఎక్కువే. ఫలితంగా మహిళల్లో రక్తహీనత అదుపులోకి వస్తుంది. ఇది బాదం గింజల్లో పుష్కలంగా లభిస్తుంది. శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సరఫరా సక్రమంగా ఉండేలా చూస్తుంది. మెటబాలిజాన్నీ, వ్యాధినిరోధక శక్తినీ పెంచుతుంది. □

తెర

# 'భైరవం' నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది..మంచు మనోజ్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెల్తు తోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. ఈ సినిమా మే 30న వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్‌కి సిద్ధమవు తోంది. ఈ నేపథ్యంలో మనోజ్ మంచు విలేకరుల సమా వేశంలో సినిమావిశేషాలు పంచుకున్నారు.

**భైరవం జర్నీ ఎలా స్టార్ట్ అయింది?** ఒక సినిమా ఈవెంట్‌కి వెళ్ళినప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కలిశారు. డైరెక్టర్ విజయ్ నన్ను కలవా లని అనుకుంటున్నారని చెప్పారు. అలా ఫోన్ నెంబర్ ఇవ్వడం జరిగింది. విజయ్ ఈ కథగురించి చెప్పారు. నాకు చాలా నచ్చింది. ఇమ్మీడియట్‌గా ఒకేచేశాను.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** గజపతి వర్మ లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేను చేయలేదు. చాలా ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ క్యారెక్టర్. భైరవం తప్పకుండా నా కెరియర్‌లో చాలా ప్రత్యేకంగా నిలుస్తుంది. సాయి నాకు తమ్ముడు లానే వాడు. రోహిత్ నాకు మంచి ఫ్రెండ్. ఈ సినిమా వలన మీ ముగ్గురు ఎక్కువ టైం స్పెండ్ చేసాము.



**నాన్న నుంచి మీరు ఏం నేర్చుకున్నారు?** నమ్మినోళ్ళి బాగా చూసుకోవడం, పదిమందికి హెల్ప్ చేయడం. ఆయన కష్టపడుతూ పైకి వచ్చారు. ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. నిజాయితీగా ఉండడం ఆయన దగ్గరే చూసి నేర్చుకున్నాను. నాకు మా ఫాదరే హీరో.

**మీరు మంచిగా బిర్యాని వండు తారని అతిధి శంకర గారు చెప్పారు?** హాస్టల్లో ఉండే వాళ్ళం కాబట్టి వంట చేయడం అలవాటు. అలా సెట్స్‌లో ఉండే టప్పుడు కూడా కొంచెం సమయం దొరికితే వంట చేయ డం మొదలు పెట్టే వాళ్ళం. అలాగే రోహిత్ కూడా చాలా మంచి వంట చేస్తారు.

**మీరు సోలోగా ఎప్పుడు వస్తున్నారు?** అహం బ్రహ్మాస్మి సోలోగా వద్దామని చేసుకున్న కథ. అయితే అది కొన్ని కారణాల వల్ల కుదరలేదు.

**డైరెక్టర్ విజయ్‌కనకమెడల గురించి?** విజయ్ తెలుగు ఆడియన్స్ పల్స్ మీద చాలా మంచి గ్రిప్ ఉంది. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాని ప్రజెంట్ చేశారు. గరుడన్ సినిమా చూసిన వాళ్లు కూడా ఈ సినిమా చూస్తే చాలా సర్ప్రైజ్ అవుతారు. తన మీద చాలా గౌరవం పెరిగింది. ఆయన లాంటి డైరెక్టర్స్ మరింత మంది రావాలి.

# 'హరిహర వీరమల్లు' కి కీరవాణి సంగీతం భేష్

మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని ప్రతి ఒక్కరినీ తట్టిలేపే సలసల మరిగే నీలోని రక్తమే...అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు శ్రీ కీరవాణి గారు. హరిహర వీరమల్లులో ఈ గీతం వినిపిస్తుంది. నేటి పరిస్థితులలో మనందరిలో వీరత్వం చేవజారిపోకూడదని చర్నాకోలతో చెప్పినట్లు అనిపించింది. ఈ పాటను 21వ తేదీన అందరికీ విన్పించబోతు న్నారు. హరిహర వీరమల్లు చిత్రానికి కీరవాణి అందించిన సంగీతం, నేపథ్య సంగీతం ఆ చిత్ర కథలోని భావోద్వేగాలను శిఖర స్థాయికి తీసుకువెళ్తాయి. ఈ సినిమా కోసం ఎంత తపన చెంది స్వరాలు అందించారో స్వయంగా చూశాను. వీరమల్లుకి ప్రాణం పోశారు అంటే అతిశయోక్తి కాదు. మొదటిసారి మీతో చేస్తున్నాను అంటే... అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకు తగ్గట్టు ఉండాలి కద్మా అనడం కీరవాణిలో అంకిత భావాన్ని తెలియచేస్తోంది. ఆస్కార్ గ్రహీత కీరవాణిని కలిసి సాగించిన సంభాషణ ఎంతో సంతోషాన్ని కలిగించింది. సంగీత దర్శకులు చక్రవర్తి దగ్గర శిష్యరికం నుంచి సరస్వతి పుత్రులైన శ్రీ వేటూరి సుందర రామమూర్తి, శ్రీ సిరివెన్నెల సీతా రామశాస్త్రి వరకూ తనకున్న అనుబంధాన్ని, సంగీత సాహిత్యాల గురించి చెబుతుంటే సమయం తెలియలేదు. కీరవాణి దగ్గర ఉన్న వయొలిన్లు చూసి వాటి గురించి మాట్లాడుకొంటున్నప్పుడు – నేను వయొలిన్ నేర్చుకోవడం, జంట స్వరాల వరకూ నేర్చుకొని వదిలేయడం గుర్తు చేసుకున్నాను. చిదంబరనాథన్ ఇచ్చిన వయొలిన్ ను ఎంత భద్రంగా దాచుకున్నారో చూపించారు కీరవాణి. తెలుగు కథలను ప్రేమించే కీరవాణి తనకు అమితంగా నచ్చిన 32 కథలను ఒక సంకలనంలా చేసుకొన్నారు. వాటిని నాకు బహూకరించడం ఎంతో ఆనందాన్నిచ్చింది. అందులో కీరవాణి రాసిన రెండు కథలు కూడా ఉన్నాయి.



# మళ్లీ తెరపైకి 'మాయాబజార్'

మాయాబజార్ సినిమా విడుదలై నేటికీ 68 సంవత్సరాలు. ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్.వి.రంగారావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, ముక్కామల, మిక్కిలినేని, అల్లు రామలింగయ్య, ఆర్.నాగేశ్వర రావు, సూర్యకాంతం, రమణా రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన గొప్ప పౌరాణిక చిత్రం. విజయా ప్రొడక్షన్స్ పతాకంపై నాగిరెడ్డి, చక్రపాణి మాయాబజార్ చిత్రాన్ని చిరస్మరణీయంగా రూపొందించారు. దర్శకుడు కె.వి.రెడ్డి మాయా



బజార్ చిత్రాన్ని అపూర్వంగా, అనూహ్యంగా, అనితర సాధ్యంగా తెలుగు తెరపై ఓ సెల్యులాయిడ్ కావ్యంగా మలిచారు. మాయాబజార్ చిత్రాన్ని ఈనెల 28న మహానటుడు ఎన్. టి. రామారావు 102వ జయంతి సందర్భంగా బలుసు రామారావు విడుదల చేస్తున్నారు. మాయా బజార్ సినిమాకు పింగళి నాగేంద్ర రావు అద్భుతమైన మాటలను అందించారు. ఛాయాగ్రాహకుడు మార్కస్ బార్ట్ లే ఈ సినిమాను నవరస భరితంగా తెరమీద చూపించారు. ఘంటసాల సంగీత దర్శకత్వంలో ఈ చిత్రాల్లోని పాట్లను ఈ తరం ప్రేక్షకులను కూడా ఆకట్టుకుంటున్నాయి. శ్రీకృష్ణుడుగా ఎన్.టి.రామారావు, ఘటోత్కచుడుగా ఎస్.వి.రంగారావు, శశి రేఖగా సావిత్రి, అభిమన్యుడిగా అక్కినేని నాగేశ్వర రావు ఆయా పాత్రలను సజీవంగా మన ముందు నిలబెట్టారు. 27 మార్చి 1957లో ఆంధ్ర దేశంలో విడుదలై సంచలన విజయం సాధించింది. ఈ సినిమాను కలర్‌లో మళ్ళీ తెలుగు ప్రేక్షకుల కోసం రామారావు బలుసు ఈనెల 28న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాయాబజార్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టిడి జనార్దన్, రమేష్ ప్రసాద్, ఎస్వి కృష్ణారెడ్డి అచ్చి రెడ్డి, దర్శకుడు వీర శంకర్, భగీరథ, వైజె రాంబాబు, త్రిపురనేని చిట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చెర్మన్ శ్రీ టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ, మాయాబజార్ సినిమా అప్పటి ఇప్పటి తరానికి ఒక మైలు రాయి లాంటిది. ఇప్పటితరంలో ఎన్నో గ్రాఫిక్స్ వచ్చినా ఆనాడే గ్రాఫిక్స్ లేని సమయంలో ఎంతో అద్భుతంగా మాయాబజార్‌ను మలిచి తిరుగులేని విజయాన్ని అందుకున్నారు. మళ్లీ ఇప్పుడు మాయాబజార్‌ని బలుసు రామారావు విడుదల చెయ్యడం అభినందించదగ్గ విషయం. సినీరంగంలో రారాజుగా నిలిచిన ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఓ ధృవతారగా అభివర్ణించారు. ఎన్టీఆర్ ముందు, తర్వాతగా తెలుగునాట రాజకీయాల్ని చెప్పుకోవాలని, రాజకీయాల్లో నైతిక విలువల్ని, ప్రజాస్వామ్య విధానాల్ని, సంక్షేమ శకాన్ని ప్రారంభించిన మహాపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. 2023లో ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీని ఏర్పాటు చేశాము, ఎన్టీఆర్ నమ్మి ఆచరించిన మహోన్నత ఆశయాలు, సిద్ధాంతాలు, విధానాల్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో తాము ఎన్టీఆర్‌కు సంబంధించిన అపురూప గ్రంధాలను వెలువరిచాము.

# 'వార్ 2' టీమ్ టీజర్ విడుదల

ఎన్టీఆర్ – హృతిక్ రోషన్ కలయికలో రాబోతున్న మోస్ట్‌వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్ వార్ 2. ఈ సినిమా ఆగస్టు 14, 2025న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఐతే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా వార్ 2 టీమ్ టీజర్‌ను విడుదల చేసింది. ఇందులో ఎన్టీఆర్ పవర్ ఫుల్‌గా కనిపించారు. నా గురించి తెలియదేమో.. ఇప్పుడు తెలుసుకుంటావ్.. గెట్ రెడీ ఫర్ ద వార్ అంటూ ఎన్టీఆర్ డైలాగ్, యాక్షన్ సన్నివేశాలతో ఉన్న ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. ఇక రెండో పాటను హృతిక్ ఎన్టీఆర్‌పై షూట్ చేయనున్నారు. వచ్చే నెల హృతిక్‌తారక్‌పై ఈ సాంగ్‌ను 7 రోజుల పాటు షూట్ చేస్తారట, ఈ సాంగ్‌లో తారక్ స్టెప్స్ అదిరిపోతాయని తెలుస్తోంది. కాగా, మోస్ట్ వాంటెడ్ పాన్



ఇండియా మల్టీస్టారర్స్‌లో వార్ 2 ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది. పైగా ఎన్టీఆర్ – హృతిక్ రోషన్ కలయిక అనగానే ఆడియన్స్‌లో కూడా భారీగా అంచనాలు పెరిగిపోయాయి. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్రపై ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తోంది.




# 'ఎం4ఎం' స్క్రీనింగ్, రెడ్ కార్పెట్‌పై దక్కిన గౌరవం

2025 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఓ తెలుగు సినిమా మన ఘనతను ప్రపంచానికి చాటిచెప్పింది. మోహన్ వడ్లపట్ల, జో శర్మ మూవీ ఎం4ఎం. కేన్స్‌లోని ప్రెస్టీజియస్ థియేటర్‌లో ఎం4ఎం మూవీ రెడ్ కార్పెట్ స్క్రీనింగ్ జరిగింది. ఈ వేడుకకు అంతర్జాతీయ ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తెలుగు చిత్రసీమ తరపున దర్శకుడు మోహన్ వడ్లపట్ల తో పాటు అమెరికాకు చెందిన నటి జో శర్మ గౌరవంగా రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ప్రదర్శన అనంతరం ప్రేక్షకులు హర్ష ధ్వానాలు చేయడంతో పాటు, విమర్శకులు, సినీ అభిమానుల నుంచి ప్రశంసలు లభించాయి. ఇది తెలుగు సినిమాకు కేన్స్‌లో దక్కిన అరుదైన ఘనత. ఇటీవల అంతర్జాతీయంగా మంచి గుర్తింపు పొందుతున్న జో శర్మ, ఈ ఈవెంట్‌లో దుబాయ్, ఢిల్లీలోని ప్రముఖ డిజైనర్లు రూపొందించిన దుస్తులు ధరించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె ఫ్యాషన్ సెన్స్, నటనా ప్రతిభకు అక్కడి మీడియా ప్రశంసలు కురిపించింది. మోహన్ మీడియా క్రియేషన్స్, మ్యాక్‌విన్ గ్రూప్ గేళితి సంయుక్తంగా నిర్మించిన ఎం4ఎం, కేన్స్ 2025లో ప్రదర్శించిన ఏకైక తెలుగు చిత్రం. ఈ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కథ అంతర్జా తీయ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కథన బలంతో పాటు సినిమాటిక్ ప్రెజెంటేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రీమియర్‌కు హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ సహా ప్రపంచ సినీ పరిశ్రమ నుండి పలువురు ప్రముఖులు హాజరై చిత్రానికి అభినందనలు తెలిపారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాకు కేన్స్‌లో ఊరిస్తున్న ఈ అరుదైన గౌరవం, ఎం4ఎం మూవీకి దక్కడంతో ఈ ప్రీమియర్ తెలుగు చలనచిత్ర చరిత్రలో గొప్ప ఘట్టంగా నిలిచింది. టాలీవుడ్ నిర్మాతగా మంచి గుర్తింపు ఉన్న మోహన్ వడ్లపట్ల, ఈ చిత్రంతో దర్శకుడిగా ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపు పొందారు. జో శర్మ అభినయం ప్రపంచ స్థాయిలో ప్రశంసలందుకుంది. త్వరలో ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. భారతీయ ప్రాంతీయ సినిమాకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన సినిమాగా ఎం4ఎం విడుదలకు ముందే అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు అందుకుంటోంది.



# సోషల్ మీడియాలో రాశీ ఖన్నా గాయపడిన ఫోటో..

స్టార్ హీరోయిన్ రాశీఖన్నా తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆమెనే సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ ఫొటోల్లో రాశీఖన్నా తన ముక్కు నుంచి రక్తం కారుతుంది. అలాగే, రాశీఖన్నా కాళ్లకు, చేతులకు కూడా దెబ్బలు తగిలి రక్తం కారుతూ ఉంది. ఓ సినిమా షూటింగ్‌లో రిస్కీ యాక్షన్ సీన్స్‌లో రాశీఖన్నా పాల్గొంది. అందువల్లే ఆమెకు ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో ఫర్జీ2 అనే వెబ్ సిరీస్‌లో యాక్ట్ చేస్తోంది. అన్నట్టు రీసెంట్‌గా హీరోయిన్ రాశీఖన్నా తన పెళ్లి గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశీ ఖన్నా తన మ్యారేజ్ ప్లాన్స్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేస్తూ.. నా పెళ్లిపై కొన్ని రూమర్స్ వినిపిస్తు న్నాయి. అవి నిజం కాదు. ఐతే, నాకు పెళ్లి చేసుకుని పిల్లల్ని కనాలని ఉంది. కానీ నా పెళ్లికి ఇంకా సమయం ఉంది. అయినా, నా పెళ్లి అనేది నా పర్సనల్ మ్యాటర్. కాబట్టి ఇక్కడ దాని గురించి డిస్కస్ చేయాలను కోవడం నాకు ఇష్టం లేద్దు అంటూ రాశీఖన్నా తెలిపింది.





# విశాల్ పెళ్లిపై సాయి ధన్సిక క్లారిటీ

తమిళ హీరో విశాల్ తెలుగు ఆడియెన్స్‌లోనూ మంచి క్రేజ్‌ను దక్కించుకున్నాడు. ఆయన నటించే తమిళ చిత్రాలను



తెలుగులోనూ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తారు. ఇక గతకొద్ది రోజులుగా విశాల్ పెళ్లిపై పలు వార్తలు వినిపిస్తూ ఉన్నాయి. అయితే, తాజాగా విశాల్‌తో పెళ్లిపై హీరోయిన్ సాయి ధన్సిక క్లారిటీ ఇచ్చేసింది. ఓ ఈవెంట్‌లో మాట్లాడిన సాయి ధన్సిక త్వరలోనే తాను పెళ్లి చేసుకోబోతున్నానని.. హీరో విశాల్‌తో తన పెళ్లి ఆగస్టు 29న జరగనుందని తెలిపింది. అదే ఈవెంట్‌లో విశాల్ కూడా ఉండటంతో వారు అధికారికంగా తమ పెళ్లి డేట్‌ను ప్రకటించారు. ఇక ఈ వార్తతో వారి అభిమానులు శుభాకాంక్షలు తెలుపు తున్నారు. విశాల్‌సాయి ధన్సిక వివాహం కోసం సినీ పరిశ్రమ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# ఈ తరం హీరోయిన్స్‌కు అన్షు అంబానీ పోటీ

టి అన్షు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ముద్దుగుమ్మ మన్మథుడు సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది. అక్కినేని నాగార్జున సరసన నటించిన ఈ తెలుగు రొమాంటిక్ కామెడీ సినిమాతో ఆమె గుర్తింపు పొందింది. ఈ చిత్రంలోని గుండెల్లో ఏముందో పాటలో ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత ఆమె ప్రభాస్ సరసన రాఘవేంద్ర సినిమాలో నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఆ తర్వాత ఓ తమిళ్ సినిమాలోనూ నటించింది ఈ చిన్నది. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఈ చిన్నది ఇటీవలే తిరిగి రీ ఎంట్రీ ఇచ్చింది. 21 సంవత్సరాల విరామం తర్వాత, ఆమె సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్‌లతో కలిసి మజాకా చిత్రంతో తెలుగు సినిమాల్లోకి తిరిగి అడుగుపెట్టింది. ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2025న విడుదలైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. మజాకా సినిమా సూపర్ హిట్ కావడమే కాదు.. మరోసారి తన నటనకు మరోసారి ప్రశంసలు అందుకుంది. దీంతో ఇప్పుడు తెలుగులో మరిన్ని ఆఫర్స్ వస్తే చేసేందుకు రెడీగా ఉంది అన్షు. ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో అన్షు చాలా యాక్టివ్. నిత్యం తన ఫ్యామిలీతోపాటు తన క్రేజీ ఫోటోస్ షేర్ చేస్తూ



ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు మోడ్రన్ డ్రస్‌లో మరింత అందంగా కనిపిస్తుంది. వయ్యారాల సింగారంతో ఫాలోవర్లను కట్టిపడేస్తుంది ఈ చిన్నది.

## మహిళల టి20 వరల్డ్ కప్..
# క్వాలిఫయర్స్‌కు నేపాల్, థాయ్ అర్హత
### చివరి లీగ్ మ్యాచ్‌ల్లో ఎమిరేట్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల టీ20 వరల్డ్ కప్-2026 గ్లోబల్ క్వాలిఫయర్స్‌కు నేపాల్, థాయ్‌లాండ్ జట్లు ఆఖరి నిముషంలో అర్హత సాధించాయి. ఆసియా క్వాలిఫయర్స్‌లో అద్భుత ప్రదర్శన కనపర్చిన ఈ రెండు జట్లు వరల్డ్ కప్ బెర్త్ కోసం పోటీ పడేందుకు అర్హత సాధించాయి. తమ చివరి లీల్ మ్యాచ్‌ల్లో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌పై విజయాలు సాధించిన నేపాల్, థాయ్‌లాండ్ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధించాయి. గ్లోబల్ క్వాలిఫయర్స్‌కు ఇప్పటికే స్కాంట్లాండ్, బంగ్లాదేశ్ జట్లు అర్హత సాధించాయి. ఇక యూరప్, ఆఫ్రికా క్వాలిఫయర్స్ నుండి అర్హత సాధించే జట్లేవో తెలియాల్సి ఉంది. ఈరెండు టోర్నీల నుండి రెండు జట్లు వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధిస్తాయి. అనంతరం గ్లోబల్‌క్వాలిఫయర్స్‌లో ఆరు జట్లు పోటీ పడగా, అందులో నాలుగు జట్లు వరల్డ్ కప్‌కు అర్హత సాధిస్తాయి. కాగా2026 మహిళల టీ20 వరల్డ్ కప్ ఇంగ్లండ్ వేదికగా జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం 12జట్లు రెండు గ్రూప్‌లుగా విడిపోయి పోటీ పడతాయి. ఆతిథ్య దేశ హోదాలో ఇంగ్లండ్‌తొలుత ఈ వరల్డ్‌కప్‌కు అర్హత సాధిం చగా, ఐసీసీ ర్యాంకింగ్స్ ఆధారంగా భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక దేశాల జట్లు ఈ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించాయి. మిగిలిన నాలుగు బెర్తులు గ్లోబల్ క్వాలిఫయర్స్ ద్వారా నిర్ణయం అవుతాయి. ఈ టోర్నీలో న్యూజిలాండ్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగనుంది.

# లాటిన్ అమెరికాతో ఛెత్రి శాశ్వత అగ్రిమెంట్
### తొలి భారత్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రికార్డు



**న్యూఢిల్లీ:** లాటిన్ అమెరికన్ జట్టుతో భారత్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు బిజయ్ ఛెత్రి శాశ్వత ఒప్పందం చేసుకున్నాడు. ఉరుగ్వే క్లబ్ కోలన్ ఎఫ్‌సితో పూర్తి సమయం ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా బిజయ్ ఛెత్రి దక్షి ణ అమెరికా జట్టులో శాశ్వతంగా చేరిన మొదటి భారతీయ ఆటగాడిగా నిలిచాడు. మణిపూర్‌కు చెందిన ఛెత్రి, 2016లో షిల్లాంగ్ లాజోంగ్‌తో తన ఫుట్‌బాల్ కెరీర్‌ను ప్రారంభించాడు. 2018లో ఇండియన్ ఆరోస్‌తో సీనియర్‌గా అరంగేట్రం చేశాడు. అప్పటి నుండి అతను తనతొలి ఐఎస్‌ఎల్‌క్లబ్ అయిన చెన్నైయిన్ ఫుట్‌బాల్ క్లబ్‌లో చేరడానికి ముందు చెన్నై సిటీ, రియల్ కాశ్మీర్ మరియు శ్రీనిధి డెక్కన్ వంటి క్లబ్‌లకు ఆడాడు. అయితే, కోలన్‌లో ఛెత్రి గత సీజన్‌లో కేవలం 25 నిమిషాలు మాత్రమే ఆడాడు. ఉరుగ్వేలోని సెగుండా డివిజన్ ప్రొఫెషనల్ (రెండవ డివిజన్)లో పోటీ పడుతున్నాడు. 23 ఏళ్ల సెంటర్‌బ్యాక్ గతసీజన్‌లో చెన్నైయిన్ ఫుట్‌బాల్‌క్లబ్ తరపున పాల్గొంటున్నాడు. ఈసారి దాన్ని మరింతగా మెరుగుపరచుకోవాలనే ప్రయత్నంలో ఉన్నాడు.




### ఉమెన్ టెన్నిస్ అసోసియేషన్ ర్యాంకింగ్స్‌లో..
# అగ్రస్థానంలో సబలెంకా
### 2 నుండి 5వ ర్యాంక్‌కు పడిపోయిన స్వియాటెక్
### శ్రీవల్లికి 287, సహజకు 316 ర్యాంక్

**న్యూఢిల్లీ:** ఉమెన్ టెన్నిస్ అసోసియేషన్ (డబ్ల్యూటిఎ) ర్యాంకింగ్స్‌లో అరినా సబలెంకా అగ్రస్థానాన్ని ఆక్రమించింది. రోమ్‌లో రన్నరప్‌గా నిలిచిన తర్వాత అమెరికాకు చెందిన కోకో గాఫ్ తన కెరీర్‌లో 2వ ర్యాంకుకు తిరిగి చేరుకుంది. డబ్ల్యూటిఎ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను నిలబెట్టుకునే ముందు ఇగా స్వియాటెక్ 5వ స్థానానికి పడిపోయింది. 23 ఏళ్ల స్వియాటెక్ ఈ నెల 25 నుండి జూన్ 8 వరకూ పారిస్‌లో జరగనునన రోలాండ్ గారోస్‌లో వరుసగా ఐదవ టైటిల్‌ను గెలుచుకోవాలని పట్టుదలతో ఉంది. అయితే మాజీ ప్రపంచ నంబర్ వన్ అయిన పోలిష్ క్రీడాకారిణి, 2024 ఎడిషన్ క్లే మేజర్‌లో విజయం సాధించినప్పటి నుండి స్వియాటెక్ ఇబ్బంది పడుతోంది. ఇటీవల ఆమె ఇటాలియన్ ఓపెన్‌లో 32వ రౌండ్‌లో అమెరికన్ డేనియల్ కాలిన్స్ చేతిలో ఓడిపోయింది. దీని ఫలితంగానే స్వియాటెక్ ర్యాంకింగ్స్‌లో 2 నుండి 5వ స్థానానికి పడిపోయింది. ఇక ఇటాలియన్ ఓపెన్‌ను సొంతం చేసుకున్న జాస్మిన్ పావోలిని 5వ స్థానం నుండి నాల్గవ స్థానానికి చేరుకోగా, గాఫ్ స్వదేశీయురాలుజెస్సికా పెగులా 4వ స్థానం నుండి 3వ స్థానానికి చేరుకుంది. అలాగే రోమ్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో గాఫ్ చేతిలో ఓడిపోయిన రష్యన్ టీనేజర్ మిర్రా ఆండ్రీవా, ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ మాడిసన్ కీస్‌ను అధిగమించి ఆరో స్థానంలో నిలిచింది. ఇక భారత్ ప్లేయర్లకు సంబంధించి టాప్ 100లో ఎవరికీ స్థానం దొరకలేదు. ప్రార్థన తోంబరే నాలుగు స్థానాలు ఎగబాకి 148వ ర్యాంక్‌కు, అంకితా రైనా ఒక స్థానం ఎగబాకి 208వ ర్యాంక్, రుతుజా భోసలే 20 పాయింట్లు పడిపోయి 242వ స్థానానికి, ఆరు స్థానాలు పైకి ఎగబాకిన రియా భాటియా 258వ ర్యాంక్, భమిడిపాటి శ్రీవల్లి 282వ ర్యాంకుకు, ఏడు స్థానాలు ఎగబాకి 316వ ర్యాంక్‌తో యమలపల్లి సహజ, ఆరు స్థానాలు ఎగబాకిన వైదేహీ 355వ ర్యాంక్ లభించింది.

# హైదరాబాద్ విక్టరీతో ప్లే ఆఫ్స్ నుండి లక్నో ఔట్
### గుజరాత్,బెంగళూరు, పంజాబ్ కన్ఫర్మ్.. నాలుగో ప్లేస్‌కు ముంబయి, ఢిల్లీ మధ్య నేడు కీలక పోరు





**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, సీజన్ 18 ప్లేఆఫ్‌లకు సంబంధించిన లెక్కలు ముగింపు దశకు వస్తున్నాయి. ప్రస్తుతానికి గుజరాత్, బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇక నాలుగో జట్టు గురించి మాత్రం మరో రోజు ఆగాల్సిందే. ఇందు కోసం రెండు జట్లు పోటీపడనున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోవడం ద్వారా, లక్నో సూపర్ జెయింట్స్ ప్లేఆఫ్స్ రేస్‌కు చేరుకునే ఆశలకు కూడా తెరపడింది. ఇక ఇప్పుడు ప్లేఆఫ్స్‌లో మిగిలిన స్థానం కోసం రెండు జట్లు ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ రేసులో మిగిలి ఉన్నాయి. ముంబై, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్ సమీకరణాన్ని చూస్తే పాయింట్ల పట్టికలో రెండు జట్ల స్థానాలు కీలకం కానున్నాయి. ముంబై ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. 12 మ్యాచ్‌ల తర్వాత ముంబై ఖాతాలో 14 పాయింట్లు ఉన్నాయి. ఢిల్లీ 12 మ్యాచ్‌లలో 13 పాయింట్లు సాధించి పట్టికలో 5వ స్థానంలో ఉంది. అంటే, గ్రూప్ దశలో రెండు జట్లకు చెరొక మ్యాచ్ మిగిలి ఉంది. దీంతో ఈ ఇరుజట్లలో ఒకరు ప్లేఆఫ్స్‌కు చేరుకోనున్నారు. ఇందుకు ఈ నెల 21 కీలకమైంది. ఈ రోజున ముంబై వర్సెస్ ఢిల్లీ ముఖాముఖిగా తలపడ్డాయి. అంటే, ఒకరి జట్టు గెలిస్తే, వారిలో ఒకరి ఓటమి ఖాయం. రెండు జట్లకు ఓడిపోవడం అంటే, ప్లే ఆఫ్స్ నుంచి బయటపడడమే అని తెలుసు. ఈసారి రెండు జట్లు వాంఖడేలో ఒకదానికొకటి తలపడుతున్నాయి. కాబట్టి, ఇది ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రతీకార మ్యాచ్ అవుతుంది. ఎందుకంటే గత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ తమ సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. ఢిల్లీ ప్రతీకారం తీర్చుకుంటే, ముంబై ఇండియన్స్ పురోగతి కథ ఇక్కడ ఆగిపోతుంది. ప్లేఆఫ్ సమీకరణం ప్రకారం ఢిల్లీ అయినా ముంబై అయినా, రెండూ తమ మిగిలిన రెండు మ్యాచ్‌లను గెలవాలి. ఇటువంటి పరిస్థితిలో, ఈ నె 21న ఈ ఇద్దరి మధ్య ఘర్షణ మరింత ముఖ్యమైనది అవుతుంది. ఒకరితో ఒకరు తలపడిన తర్వాత, రెండు జట్లు చివరి గ్రూప్ దశ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడవలసి ఉంటుంది. ఈ సీజన్‌లో ముంబై, ఢిల్లీ జట్లు తొలిసారి పంజాబ్ కింగ్స్ సవాలును ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ముంబై, ఢిల్లీ రెండూ జైపూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడవలసి ఉంది. జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియం రికార్డు ఢిల్లీకి అనుకూలంగా ఉంది. ముంబై కంటే ఇక్కడ ఎక్కువ మ్యాచ్‌లు ఆడడమే కాకుండా, ఎక్కువ విజయాలు కూడా సాధించింది. మునుపటి గణాంకాల ప్రకారం ప్రతిదీ అలాగే ఉంటే, ప్లేఆఫ్ రేసులో ముంబై ఇండియన్స్ ఢిల్లీ క్యాపిటల్స్ కంటే ముందుండటం కష్టమే అనిపిస్తుంది.

# టి 20లో యుఎఇ రికార్డు విజయం
### 2 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి



**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో పసికూన అయిన యూఏఈ రికార్డు విజయం సాధించింది. తమ చరిత్రలో తొలిసారి బంగ్లాదేశ్‌పై విజయం నమోదు చేసింది. టీ20 మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన రెండో మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం బరిలోకి దిగిన యూఏఈ మరో బంతి మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ టాపార్డర్ బ్యాటర్లు తంజిద్ హసన్ (59), లిటన్ దాస్ (40), నజ్ముల్ హసన్ షాంటో (27), తౌహిద్ హృదోయ్ (45), జాకిర్ అలీ (6 బంతుల్లో 18) రాణించడంతో భారీ స్కోర్ చేసింది. యూఏఈ బౌలర్లలో జవాదుల్లా 3 వికెట్లు, సాఘిర్ ఖాన్ 2 వికెట్లు తీశారు. తదుపరి భారీ లక్ష్య ఛేదనకు దిగిన యూఏఈని కెప్టెన్ మహమ్మద్ వసీం (42 బంతుల్లో 82) అద్భుత ఇన్నింగ్స్ ఆడి గెలిపించాడు. వసీం ఔటయ్యే సరికి యూఏఈ లక్ష్యానికి ఇంకా దూరంలో ఉన్నా, వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లు తలో సిక్సరో, బౌండరీనో బాది జట్టు గెలుపునకు దోహదపడ్డారు. చివర్లో ధృవ్ పరాషార్ (11), హైదర్ అలీ (15 నాటౌట్) జాగ్రత్తగా ఆడి యూఏఈకి రికార్డు విజయాన్ని అందించారు. యూఏఈ 18.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. బంగ్లా బౌలర్లలో షోరీఫుల్, నహీద్ రాణా, రిషద్ హొసేన్ తలో రెండు వికెట్లు తీయగా, తన్వీర్ ఇస్లాం, తంజిమ్ హసన్ చెరో వికెట్ పడగొట్టారు. కాగా ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో యూఏఈ 1-1తో సమంగా నిలిచింది. ఈ సిరీస్ కోసం యూఏఈలో (షార్జా) పర్యటిస్తున్న బంగ్లాదేశ్ తొలి మ్యాచ్‌లో 27 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నిర్ణయాత్మక మైన మూడో టీ20 ఈ నెల 21న షార్జాలో జరుగనుంది.

# వాణిజ్యం

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు.. తర్వాత భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 800పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 24,700 దిగువకు చేరింది. నిఫ్టీ ఆటో సూచీ 2 శాతానికి పైగా నష్టపోగా, నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్‌ఎంసీజీ షేర్లు 1 శాతానికి పైగా నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 100 సూచీ 1.62 శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.94 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.50 లక్షలు క్షీణించి రూ.440.23 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,116.17 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,153.70 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 872.98 పాయింట్ల నష్టంతో 81,186.44 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 261.55 పాయింట్ల నష్టంతో 24,683.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.63గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఐటీసీ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. ఎటర్నల్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అమెరికా ప్రభుత్వ అప్పులపై ఆందోళన నేపథ్యంలో యూఎస్ క్రెడిట్ రేటింగ్‌ను మూడీస్ డౌన్‌గ్రేడ్ చేసింది. దీంతో అక్కడి 30 ఏళ్ల బాండ్ రాబడులు 2023 నవంబర్ తర్వాత గరిష్ఠ స్థాయి అయిన 5.03 శాతానికి చేరాయి. బాండ్ రాబడులు పెరగడంతో భారత్ వంటి వర్ధమాన దేశాల మార్కెట్లకు లిక్విడిటీ తగ్గొచ్చన్న భయాల తో మన మార్కెట్లు పడ్డాయి. గత కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థా గత ఇన్వెస్టర్లు మే 19న అమ్మకాలకు దిగారు. రూ.526 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత సైతం రూ.238 కోట్లు విలు వైన షేర్లను విక్రయించారు. భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో 4 శాతం మేర లాభపడ్డాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ వంటి లార్జ్‌క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. మళ్లీ కొవిడ్ కేసులు పెరుగుతుండడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది.



# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముమ్మరం



**న్యూఢిల్లీ, మే 20:** భారత్, అమెరికా ల మధ్య ద్వైపాక్షి క వాణిజ్య ఒప్పందం (బిటిఎ) మొదటి దశను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు దేశాలు చర్చలను ముమ్మరంచేశాయి. ఈ మేరకు కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. మొదటి దశ ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేసే దిశగా తమ మధ్య ఫలప్రదమైన చర్చలు జరిగాయని ఎక్స్ వేదికగా తెలిపారు. మంత్రుల స్థాయి సమావేశాల అనంతరం రెండు దేశాల ప్రధాన సంధానకర్తల మధ్య చర్చలు ఈనెల 22 వరకు నిర్వహించను న్నారు. ఈ ఏడాది సెప్టెంబరు అక్టోబరు నాటికి తొలిదశ ఒప్పం దాన్ని ఖరారు చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఈచర్చల్లో ప్రధానంగా పరస్పర మార్కెట్ల వినియోగం.. స్థానికనిబంధనల అమలు, టారిఫ్ మినహాయింపులకు పరిమితులపై ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఈ ఒప్పం దంలో భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు,రొయ్యలు, నూనె గింజలు, రసాయనాలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రోకెమికల్ ఉత్పత్తు లు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. ఈఒప్పందం కోసం రెండు దేశాలు నిబం ధనల్ని ఖరారుచేశాయి. ఇందులో సుంకాలు, వస్తువు లు, సేవలు, సుంకేతర అడ్డంకులు,కస్టమ్స్ వంటి అంశాలు ఉన్నాయి. అమెరికా, భారత్‌పై విధించిన అదనపు 26 శాతం సుంకాలను జులై 9 వరకు తాత్కాలికంగా నిలిపివేసిన నేపథ్యంలో ఈ 90 రోజుల వ్యవధిని ఉపయోగించుకొని చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఇక 10 శాతం బేస్‌లైన్ సుంకం యథాతథంగా కొనసాగుతుంది. విస్తృతమైన వాణిజ్య లోటును తగ్గించేందుకు టారిఫ్ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ఏప్రిల్ 2న ప్రకటించిన విషయం తెలిసిందే.

# మహాదేవ్ బెట్టింగ్‌యాప్ కుంభకోణంపై 'ఇడి' దర్యాప్తు




**ముంబై, మే 20:** మహదేశ్ బెట్టింగ్‌యాప్ కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సిఇఒ నిశాంత్ పిట్టిని విచారిస్తున్నట్లు తెలిపింది. అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల్లో పిట్టి ప్రమేయం ఉందని ఇడి అనుమానిస్తోంది. ఈ వ్యవహారంతో స్టాక్ మానిప్యులేషన్, మనీలాండరింగ్‌పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అసోసియేట్ ల్యాప్‌టాప్ నుంచి స్వాధీనం చేసుకున్న డిజిటల్ ఆధారాలు ద్వారా పిట్టిని అక్రమ బెట్టింగ్ ప్లాట్ ఫామ్ అయిన స్కై ఎక్చేంజ్‌కు ఏజెంట్‌గా గుర్తించినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా మహదేవ్ బెట్టింగ్‌యాప్ ఆపరేటర్లతో సంబంధం ఉన్న డొల్ల కంపెనీలకు ఈజ్ మై ట్రిప్ చెల్లింపులు చేసిందని దర్యాప్తు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ యేడాది ఏప్రిల్‌లో ఇడి పిట్టి నివాసంలో సోదాలు నిర్వహించి రూ.7 లక్షలు స్వాధీనం చేసుకుంది. స్టాక్ ధరలను తారు మారు చేయడం, చట్టవిరుద్ధమైన ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడం లక్ష్యంగా ఉన్న బిగ్ నెట్‌వర్క్‌లో భాగంగా ఈ లావాదేవీలు జరిగాయని అధికారులు భావిస్తున్నారు. నిషాంత్ పిట్టి ఈ ఆరోపణలను ఖండిస్తూ ఇడి సూచించిన వ్యక్తులు, కంపెనీల గురించి తనకు తెలియదని స్పష్టం చేశారు. 2017 నుంచి ఈజ్ మై ట్రిప్ ఏ సంస్థలకు చెల్లింపులు చేయలేదని, పారదర్శకత, చట్టబద్ధమైన కార్యకలాపాలకు తమ సంస్థ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నానని, అన్ని ఆర్థిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలిపారు.

# నిస్సాన్ ప్లాంట్ల మూసివేత వార్తలపై కంపెనీ క్లారిటీ!




**న్యూఢిల్లీ, మే 20:** దేశంలోని కొన్ని తయారీ ప్లాంట్లను మూసివేస్తారని వస్తున్న వార్తలను నిస్సాన్ మోటార్ ఇండియా అధికారికంగా తోసిపుచ్చింది. తమ కార్యకలాపాలు, డీలర్లు, భాగస్వాములు, వినియోగదారులకు సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొంది. ఇండియాలో తమ సర్వీసులపట్ల ఉన్నట్లు కంపెనీ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపింది. నిస్సాన్ కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా మెక్సికోలో ఫ్రాంటియర్, నవరా పికప్స్ ఉత్పత్తి ఏకీకృతం చేస్తున్నట్లు ప్రకటించడంతో ఈ పుకార్లు వెలువడ్డాయి. అయితే ఈ మార్పుల వల్ల భారత తయారీ ప్లాంట్లు ప్రభావితం కావని నిస్సాన్ స్పష్టం చేసింది. భారత దేశంలో తమ వ్యాపార వ్యూహం బలంగాఉందని, ఏ కర్మాగారంలో కార్యకలాపాలను నిలిపి వేసే అధికారిక ప్రణాళికలు లేవని వాటాదారులకు హామీ ఇచ్చింది. మార్చి 2025లో రెనాల్ట్ గ్రూప్ రెనాల్ట్ నిస్సాన్ ఆటోమోటివ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో 51శాతం వాటాను కొనుగోలు చేస్తుందని నిస్సాన్ ప్రకటించింది. ఈ చర్య రెనాల్ట్-నిస్సాన్ ప్రపంచ భాగస్వామ్యాన్ని కీలకం కానుందని కంపెనీ తెలిపింది. ఇది చెన్నై ఆధారిత ఉత్పత్తి రెనాల్ట్ పూర్తి నియంత్రణను తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇదిలా ఉండగా, నిస్సాన్ భారతదేశ వ్యాపారం పూర్తిగా పనిచేస్తుందని, కస్టమర్ నిమగ్నత, డీలర్‌షిప్ విస్తరణపై నిరంతరం దృష్టిపెడతామని కంపెనీ స్పష్టం చేసింది.

# బంగ్లాదేశ్‌లో స్టార్‌లింక్ పాగా

**వాషింగ్టన్, మే 20:** ఎలాన్‌మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ యాజమాన్యంలోని శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్ స్టార్ లింక్ బంగ్లాదేశ్‌లో అధికారికంగా సేవలు ప్రారంభించిట్లు ప్రకటించింది. ఇది దేశ డిజిటల్ కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గణనీయమైన పురోగతిని సూచిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్, నెట్‌వర్క్ సమస్యలతో పోరాడుతున్న మారుమూల, వెనుకబడిన ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్టార్ లింక్ విభిన్న యూజర్ అవసరాలను తీర్చడానికి బంగ్లాదేశ్‌లో వివిధ సబ్‌స్క్రిప్షన్ ప్యాకేజీలను ప్రవేశ పెట్టింది. స్టార్ లింక్ రెసిడెన్స్ ప్లాన్‌లో భాగంగా నెలకు 6వేల టాకా ధర రూ.4,200తో ప్రామానిక గృహ వినియోగానికి ఇంటర్నెట్ అందిస్తున్నారు. రెసిడెన్సీ లైట్ ప్లాన్‌లో భాగం గా నెలకు 4,200 టాకా రూ.2,900 ధరతో నెట్ సేవలు అందిస్తున్నారు. వన్ టైమ్ సెటప్ ఫీజు కింద 47వేల టాకాలు రూ.32వేలు చెల్లించాల్సి ఉంటుంది. స్టార్ లింక్ డిష్, రౌటర్‌తో సహా పరికరాల ఖర్చులు ఇందులో కవర్ అవుతాయి.



# ప్రొటీన్ ఈగవ్ షేర్లు భారీ పతనం

**ముంబై, మే 20:** ఇ-గవర్నెన్స్ సేవలు అందించే ప్రొటీన్ ఈగవ్ టెక్నాలజీ షేర్లు భారీ గా పతనం అయ్యాయి. రెండు ట్రేడింగ్ సెషన్లలో ఈ స్టాక్ విలువ దాదాపు 30 శాతం మేర క్షీణించింది. సోమవారం ట్రేడింగ్ 20 శాతం మేర పతనం కాగా, మంగళవారంట్రేడింగ్ ఆరంభంలో 13 శాతం మేర నష్టాన్ని చవిచూసి తర్వాత కోలుకుంది. మధ్యాహ్నం 1.15 గంటల సమయానికి 8.76 శాతం నష్టంతో 1,043.00 వద్ద కొనసాగింది. కీలకమైన పాన్ 2.0 ప్రాజెక్టుకు ప్రొటీన్‌ఈగవ్ అర్హత సాధించక పోవడమే షేర్ల పతనానికి కారణం. పాన్‌కు కొనసా గింపుగా కేంద్ర ప్రభుత్వం పాన్ 2.0 ప్రాజెక్టును చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్, డెవలప్‌మెంట్, ఆపరేషన్స్, మెయింటెయినెన్స్ కోసం ఆదా యపు పన్ను శాఖ బిడ్డింగ్‌లు ఆహ్వానిం చగా, ప్రాజెక్టును చేజిక్కించుకోవడంలో ప్రొటీన్ ఈగవ్ విఫలమైంది. మేనేజ్డ్ సర్వీస్ ప్రొవైడర్‌గా వ్యవహరించేం దుకు బిడ్డింగ్‌లో పాల్గొనగా తదుపరి రౌండ్‌కు అర్హత సాధిం చలేదంటూ ఐటీవిభాగం నుంచి తమకు కమ్యూనికేషన్ అంది నట్లు ఎక్స్చేంజీ ఫైలింగ్‌లో ప్రొటీన్‌ఈగవ్ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న పాన్ ప్రక్రియపై పెద్దగా ప్రభావం ఉండబోదంటూ ఇన్వె స్టర్లకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేసింది. ఈ వ్యాఖ్యలేవీ మార్కెట్‌ను మెప్పించకపోవడం తో షేర్లు పతనం అవుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.